ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 58, పేజీలు : 12 వెల : 6.50



లక్షద్వీప్ ఎంపి హాఫీజ్‌పై అనర్హత ఎత్తివేత 2లో

బాంబే హైకోర్టులో మమతకు చుక్కెదురు 5లో


# వచ్చే 15 నుంచి ధాన్యం సేకరణ

● రబీ సీజన్‌పై అధికారులకు సిఎం జగన్ ఆదేశం ● చిరు ధాన్యాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం ● ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ.మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో మన వ్యవసాయ రంగ సంస్కరణలకు మంచి గుర్తింపు లభించిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రపంచ బ్యాంకు సైతం వ్యవసాయరంగంలో మనం అనుసరిస్తున్న విధానాలను అభినందించిందన్నారు. వ్యవసాయ.ఉద్యానశాఖలపై తన వ్యక్తి_గత కార్యాలయంలో సిఎం జగన్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 15 నుంచి రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యంసేకరణ చేయడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు సంబంధించి 100శాతం ఈ క్రాపింగ్ పూర్తయినట్లు అధికార వర్గాల సమాచారాన్ని అనుసరించి వెల్లడించారు.చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.ఇందు కోసం 19 జిల్లాల్లో 100 హెకార్టుల్లో మిల్లెట్ (చిరుధాన్యాల) క్లస్టర్లు,మూడు ఆర్గానిక్ క్లస్టర్‌ను పెట్టినట్లు తెలిపారు. ఎగుమతి అవకాశం ఉన్న వరి వంగడాల సాగును ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు.2022 ఖరీఫ్‌లో 2.74లక్షల హెక్టారుల్లో ఈ వరివంగడాల సాగుతో 6.29లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యిందన్నారు.రబీలో 3.79లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి ఉందని అధికారుల నివేదికల ద్వారా తెలుసుకున్న వివరాలను సిఎం జగన్ వెల్లడించారు.ఆర్బీకెల్లో కియోస్కుల సేవలు పూర్తి స్థాయిలో రైతులకు అందాలని దీనిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలన్నారు.ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అనుసరించి వచ్చే నివేదికల ఆధారంగా జూన్‌లో ఖరీఫ్ సాగు విధానాలుండాలన్నారు. ప్రతి ఏటా మార్చి,ఏప్రిల్,మే నెలల్లో భూసారం,.ఇతర పరీక్షలు చేయాలన్నారు.రైతులకు ఈ విషయంలో అవగాహన కల్పించాలన్నారు.ఆర్‌బికెల ద్వారానే నాణ్యమైన ఎరువులు పంపిణీ చేస్తున్నామన్నాని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.

ఈ ఏడాది ఆర్బీకెల ద్వారా 2023-24లో 10.5లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు ఇవ్వాలని పెట్టుకున్నట్లు తెలిపారు.పొలంబడి కార్యక్రమాల ద్వారా వరి,వేరుశనగలో 15శాతం,పత్తిలో 12 శాతం, మొక్కజొన్నలో5శాతం పెట్టుబడి ఖర్చులు తగ్గాయని అధికారులు సమావేశంలో వివరించారు.26 రైతు ఉత్పదాక సంస్థలకు, గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్‌కు సర్టిఫికేట్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు.పత్తిలో 16శాతం,మొక్కజొన్నలో 15శాతం,వేరుశనగలో 12శాతం,, వరితో 9శాతం దిగుబడులు పెరిగామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి (కోల్డుస్టోరేజీ) నిర్మించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నది. రైతుల తమ వ్యవసాయ ≫7

# వివేకా హత్యకేసు: కొత్త సిట్ ఏర్పాటు

## సిబిఐ దర్యాప్తు అధికారి రామ్‌సింగ్‌ను తప్పించిన సుప్రీం కోర్టు

**విజయవాడ,మార్చి29, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ వ్యవసాయశాఖ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసులో ప్రధాన దర్యాప్తు అధికారి రామ్‌సింగ్‌ను సిబిఐ తప్పించింది.ఈ మేరకు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేస్తూ సిబిఐ ఇచ్చిన ప్రతిపాదనకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 30లోపు వివేకా కేసు విచారణ దర్యాప్తు ముగించాలని ఆదేశించింది.ఇదే సందర్భంలో పిటిషనర్,ఈ కేసులో 05 నిందితుడు తులసమ్మ తన భర్తకు బెయిల్ మంజూరు చేయాలని చేసిన అభ్యర్థనను సుప్రీం కోర్టు త్రోసిపుచ్చింది.ఈ కేసులో ఆరు నెలలలోపు ట్రయల్ మొదలు కాకపోతే సాధారణ బెయిల్ పిటిషన్ వేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. మెరిట్స్ ఆధారంగానే బెయిల్ నిర్ణయం ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.సుప్రీం కోర్టు ప్రభావం ఈ బెయిల్‌పై ఉండదని తెలిపింది. వివేకా హత్యకు సంబంధించి తులసమ్మ వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ ఉదయం విచారణ చేపట్టిన సందర్భంలో సిబిఐ తరపున న్యాయవాదులు కేసు విచారణకు సంబంధించి దర్యాప్తు అధికారి మార్పుపై సుప్రీం కోర్టు ధర్మాసనంకు కేసులో ప్రస్తుత దర్యాప్తు అధికారితో పాటు మరో అధికారిని ఏర్పాటు చేస్తామని వివరించారు. దాంతో ధర్మాసనం తీవ్ర వ్యాఖలు చేసింది. రాంసింగ్‌నే ఎందుకు కొనసాగించాలనుకుంటున్నారని ప్రశ్నించింది. ఆయనను తప్పించాలని ఆదేశించింది. ఈ సందర్భంలో ≫2



# మే10న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు

## షెడ్యూలు ప్రకటించిన ఇసి

**న్యూఢిల్లీ, మార్చి 29:** దక్షిణాది రాష్ట్రం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారైంది. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ రాష్ట్రానికి శాసన సభ ఎన్నికల తేదీలను ప్రకటించింది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు ఒకేదశలో ఎన్నికలు నిర్వహించను ≫2

# 80 దాటితే.. ఇంటినుంచే ఓటు : ఇసి

**న్యూఢిల్లీ, మార్చి 29:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలనుంచే మొట్టమొదటిసారి భారత ఎన్నికల సంఘం కొత్తప్రయోగం చేయబోతోంది. 80 ఏళ్లకుపైబడిన వారు, దివ్యాంగులు తమ ఇంటినుంచే ఓటు హక్కు వినియోగించుకునే సౌలభ్యాన్ని అమలుచేస్తోంది. రాష్ట్రంలో వంద ఏళ్లకుపైబడిన ఓటర్లు 16,976 మంది వరకు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనం రాజీవ్‌కుమార్ ≫2



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం జగన్

# అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

## విభజన హామీలు నెరవేర్చాలని వినతి

### ఎపి, తెలంగాణ మధ్యగల సమస్యలు పరిష్కరించాలని కోరిన సిఎం

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రహోం మంత్రి అమితషాను బుధవారం రాత్రి 9.30-10గంటల ప్రాంతంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఢిలీలోని ఆయన నివాసగృహంలో కలుసుకున్నారు.ఈ రోజు మధ్యాహ్నం రెండు గంటల తరువాత విజయవాడ నుంచి విమానంలో బయలు దేరి 5గంటల తరువాత ఢిల్లీ విమానశ్రయానికి సిఎం జగన్ చేరుకున్నారు.వైకాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అక్కడ నుంచి సిఎం జగన్ తన జనపథ్ తన నివాసగృహానికి చేరుకున్నారు.

అక్కడ పార్లమెంటు సభ్యులతో కొన్ని వ్యూహాత్మక అంశాలపై చర్చించారు.అక్కడ నుంచి తన ముందుగా ఉన్న అపాయింట్ మెంట్‌ను అనుసరించి అమిత్‌షా నివాసగృహానికి సిఎం జగన్ చేరుకున్నారు. ఆయనను ప్రభుత్వం తరపున ఉచితరీతిన సత్కరించారు.అనంతరం ఆయనతో అర్ధ గంటపాటు సిఎం జగన్ భేటీ అయ్యారు. ≫2






బుధవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద నిరసనదీక్షలో పాల్గొన్న బిసి సంఘ నేతలు

# బిసి కులగణన చేయకుంటే బిజెపికి ఇవే చివరి ఎన్నికలు

## జంతర్ మంతర్ వద్ద కదంతొక్కిన బిసిలు

### ఢిల్లీలో 'బిసి జనగణన దీక్ష'లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మేం ప్రధానిగా బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినే నియమించాలని బిసిలంతా తమ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని గ్లోబల్ ప్రచారం చేస్తున్న భాజపా ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తొమిదేళ్లు కావస్తున్నా బిసిలకు చేసిన ఒక్క మంచి పనిలేదని, పైగా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడు తోందని బిసి సంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిల ఓట్లతో గెలిచి బిసి కులగణన చేయని భాజపాకు బిసిలు ఎందుకు ఓట్లు వేయాలని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.. బుధవారం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ జనగణనలో బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎపి, తెలంగాణ రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో 'బిసి జనగణన దీక్ష'ను పెద్దఎత్తున నిర్వహించారు.. ఉదయం 10 గంటలకు తెదేపా పార్లమెంట్ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్, బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యుడు బిబి పాటిల్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎపి, తెలంగాణ అధ్యక్షులు కేసన శంకరరావు, కుల్కచర్ల శ్రీనివాసులకు పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు.

తొలుత జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. పార్లమెంట్ ప్రాతినిధ్యం ఉన్న ఇరవై రాజకీయ పార్టీలు ఉంటే కాంగ్రెస్, బిఆర్ఎస్, వైఎస్సార్సీ, టిడిపి పార్టీలు సహా 25 పార్టీలు బిసి కులగణనకు ఇప్పటికే మద్దతు తెలిపాయన్నారు. ఒక్క భాజపా మాత్రమే బిసికులగణనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు మద్దతు ప్రకటించి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చటం బిజెపికే చెల్లించదన్నారు.

ప్రధాని మోడీ ఇప్పటికైనా బిసి కులగణన చేపట్టాలని, చేస్తే బిసిలకు ప్రధాని మరో మహాత్మా పూలే అవుతారని, చేయకుంటే 2024లో ఎన్నికలే బిజెపికి దేశంలో చివరి ఎన్నికలు కానున్నాయని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

బిసిల పక్షాన పోరాటం: టిడిపి ఎంపి 'కనకమేడల' బిసికులగణనపై కేంద్ర ప్రభుత్వానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు లేఖ రాశారని, పార్లమెంట్ లోపల, పార్లమెంట్ వెలుపల టిడిని పోరాడు తుందని టిడినిఎంపి కనకమేడల రవీంద్రకుమార్ అన్నారు. బిసి కులగణన ఉంటేనే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. బిసిల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

**బిసి కులగణనను కేంద్రం చేసి తీరాల్సిందే: బిఆర్ఎస్ ఎంపి బీబీ పాటిల్**

బిసి కులాలను దేశవ్యాప్తంగా చేపట్టాలంటూ మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తమ ప్రభుత్వం తీర్మానం చేసిందన్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా బిసిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బిఆర్ఎస్ ఎంపి, జహీరాబాద్ పార్లమెంట్‌సభ్యుడు బీబీ పాటిల్ అన్నారు. బిసిలకు మేలు చేయని ప్రధాని ఉన్న ఒక్కటే లేకున్నా ఒక్కటే అన్నారు.

**బిజెపి బిసి వ్యతిరేక పార్టీగా నిరూపించుకుంది: 'కేసన'**

బిసి డిమాండ్లను నెరవేర్చకుండా 60శాతం జనాభాను బిజెపి ప్రభుత్వం అణచివేస్తోందని, మండల్ ఉద్యమం నుంచి మొదలుకుంటే నేటి వరకు కూడ బిజెపి బిసి వ్యతిరేక వైఖరి మార్చుకోవటం లేదని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు విమర్శించారు..బిజెపి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బిజెపికి బిసిల సత్తా ఏంటో 2024 ఎన్నికల్లో చూపిస్తామని హెచ్చరించారు. కాగా బుధవారం నాడు జరిగిన దీక్షలో తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, డాక్టర్ శేషయ్య గుర్రం, ద్వారకా శ్రీను, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యాంకుర్మా, బి.మని మంజరి, నరేష్ ప్రజాపతి, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం రాష్ట్రపతి భవన్ సందర్శనకు వచ్చిన దివ్యాంగ విద్యార్థులతో సంభాషిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

≫ రాష్ట్రాభ్యున్నతికి రాష్ట్రానికి సహకరించాలని సిఎం జగన్ అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర విభజనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. తెలంగాణా, ఎపి నడుమ ద్వైపాక్షికంశాల పరిష్కారం చేయాలన్నారు. తమకు గత ప్రభుత్వం తప్పిదం వలన తగ్గించిన రుణపరిమితిని పెంచాలని సిఎం జగన్ అమిత్‌షాను కోరారు. తమ రాష్ట్ర జీవనాడి పోలవరం విషయంలో సహకరించాలని కోరారు. సిఎం జగన్‌తో అర్ధగంటకుపై చర్చించిన అమిత్‌షా ముఖ్యమంత్రి జగన్ ప్రస్తావించిన అంశాలను పరిష్కరిస్తామన్నారు. ఎపిలో పరిపాలనంశాలపై అమిత్‌షా జగన్‌ను అభినందించారు. జాతీయ విద్యావిధానం ముసాయిదా ఎపిలో అమలు కావడం పట్ల అమిత్‌షా సిఎం జగన్ ప్రశంసించారు. కేంద్రం ఎపి పట్ల పూర్తి సానుకూల దృక్పథంతో ఆలోచిస్తుందని తెలిపారు. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిఎం జగన్ అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు సిఎం జగన్, పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి,. మిథున్‌రెడ్డి, లావు కృష్ణదేవరాయలుతో కలిసి నరేంద్రమోడీని కలిసారు.

# కొత్త సిట్ ఏర్పాటు

≫పిటిషనర్ తులసమ్మతరుపు న్యాయవాదికేసులో ఏ5 నిందితునిగా వున్న ఆమె న్యాయవాది శివశంకర్ రెడ్డికి బెయిల్ మంజూరు అంశాన్ని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. వాదనలు విన్న తరువాత ఈ కేసు విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. తిరిగి విచారణను ప్రారంభించిన సుప్రీం కోర్టు శివశంకర్ రెడ్డికి బెయిల్ నిరాకరించింది. సిబిఐ కొత్తసిట్‌ను ఏర్పాటు చేస్తామని సుప్రీం కోర్టుకు తెలియజేసింది. అత్యున్నత న్యాయస్థానం నూతనంగా ఏర్పాటయ్యే దర్యాప్తుసంఘానికి ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌కు సిబిఐ డిఐజి కెఆర్ చౌరాసియా నేతృత్వం వహించనున్నారు. సిట్ బృందంలో ఎస్పీ వికాస్‌సింగ్, అడిషనల్ ఎస్పీ ముఖేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు ఎస్.శ్రీమతి, నవీన్‌పునియా, ఎస్ఐ అంకిత్‌యాదవ్‌లు ఉన్నారు.

# పోలవరానికి రూ. 826.18 కోట్లు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పనులకు చేసిన ఖర్చులో మరో రూ.826.18 కోట్లను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది. కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.2,581,88 కోట్లును నిధులు ప్రభుత్వం వ్యయం చేసింది. ఈ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. సీఎం జగన్ ఈ నెల 15వ తేదిన ప్రధాని నరేంద్రఎమోడీని కలిసిన సందర్భంలో పోలవరం ప్రాజెక్ట్ సత్వరం పూర్తి చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. అంతేకాకుండా ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయడానికి రూ.10వేలకుపైగా అడ్‌హాక్ నిధులు కేటాయించాలని ప్రధానిని సీఎం జగన్ కోరారు. ప్రాజెక్టు కోసం రాష్ట్రం ఖర్చుచేసిన మొత్తం రూ.2,581.88 కోట్లను రీఎంబర్స్ చేయాలని ప్రధాని నరేంద్రమోడీతో సమావేశమైన ప్రతి సందర్భంలో సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.

# గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో హార్యానా గవర్నర్ దత్తాత్రేయ భేటీ

**విజయవాడ,మార్చి 29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ,హార్యానా గవర్నర్లు జస్టిస్ అబ్దుల్ నజీర్, బండారు దత్తాత్రేయ బుధవారం మర్యాద పూర్వకంగా బేటీ అయ్యారు. హార్యానా గవర్నరు బండారు దత్తాత్రేయ విజయవాడ రాజ్‌భవన్‌కు చేరుకోగానే ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ పుష్పగుచ్ఛమందించి స్వాగతించారు. అనంతరం ఇరు రాష్ట్ర గవర్నర్‌లు తమ, తమ రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. తమ రాష్ట్రంలో ఆయా వర్గాలకు అందుతున్న సంక్షేమం, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి గవర్నర్ అబ్దుల్ నజీర్ హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు వివరించారు.

సమకాలీన అంశాల ప్రస్తావన ఇరువురి మధ్య బేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

అత్యున్నత న్యాయవ్యవస్థ నుంచి బాధ్యతాయుతమైన గవర్నర్ పదవిని అలంకరించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఘనంగా సత్కరించారు. ఆయనకు ప్రత్యేక జ్ఞాపికను అందించారు.

ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల గవర్నర్లు జస్టిస్ అబ్దుల్ నజీర్, బండారు దత్తాత్రేయులు తెలుగు రాష్ట్రాల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. పరిపాలన పరంగాను,నైతిక విలువల పరిరక్షణలో ఆదర్శనీయుడైన శ్రీరాముడు అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. శ్రీసీతారాములను భారత ప్రజలు ఆదర్శ దంపతులుగా అభిమానించి, ఆరాధిస్తారని వారు వ్యాఖ్యానించారు.

## గవర్నర్, ముఖ్యమంత్రి శ్రీరామనవమి శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి 29,ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీరామనవమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో శుభాకాంక్షలు తెలిపారు. ధర్మం,దైవిక సూత్రాలకు అనుగుణంగా మానవులు తమ జీవితాన్ని ఏలా సార్ధకం చేసుకోవాలన్న విషయాన్ని శ్రీరాముడు తన జీవనం ద్వారా మనకు తెలిపారని రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు..రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి సంద్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మం,ప్రేమ,సత్యంతో కూడిన జీవితాన్ని గడపటానికి శ్రీరాముడు మనకు మార్గదర్శకుడయ్యారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ట్వీటరు ద్వారా రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఒక ఆదర్శనీయమైన వ్యక్తిత్వంతో శ్రీరాముడు సుపరిపాలనను ప్రజలకు అందించారన్నారు. అందుకే ఆయన ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచారన్నారు.

ప్రజలు సంతోషంతో శ్రీరామనవమిని జరుపుకోవాలన్నారు. ఈ వేడుకలు ప్రజల మధ్య మానవీయ సంబంధాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తాయన్నారు. ప్రజలంతా సిరిసంపదలతో, సుఖసంతోషాలతోఉంటే అది రామరాజ్యమని విశ్వసిస్తామన్నారు. మహాత్మాగాంధీకూడా స్వాతంత్ర్యానంతరం భారతదేశం రామరాజ్యంగా విలసిల్లాలని భావించారన్నారు. శ్రీరాముడు, కరుణ, సౌమ్యత, దయ, చిత్తశుద్ధిల స్వరూపంగా నిలుస్తారన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 764191
2nd Prize Rs.7000/- 83795
3rd Prize Rs.3500/-
17516 19161 36823 41205 46211
51240 59063 65604 89735 93392
4th Prize Rs.200/-
0377 1720 2159 4638 5060 5475 6664
7133 8571 9363
5th Prize Rs.100/-
2139 4112 4620 5603 5932 6539 8304
9139 9144 9946
6th Prize Rs.50/-
0039 1962 3534 4605 6281 7914 9043
0125 1985 3578 4703 6360 8020 9050
0275 1999 3680 4721 6412 8038 9142
0292 2059 3742 5038 6766 8147 9286
0306 2148 3805 5077 6852 8291 9534
0320 2185 3814 5162 6855 8301 9552
0351 2387 3894 5166 6892 8318 9577
0699 2622 4030 5201 6908 8338 9862
0930 2850 4078 5627 6974 8475 9929
0944 2871 4139 5710 7095 8490 9978
0999 2909 4182 5713 7190 8559
1104 3051 4319 5806 7288 8599
1430 3166 4326 5872 7561 8612
1571 3278 4382 6162 7813 8646
1584 3281 4400 6202 7866 8767

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 125468
2nd Prize Rs.7000/- 81422
3rd Prize Rs.3500/-
17292 29440 31863 40838 42563
59513 65845 81947 91324 95950
4th Prize Rs.200/-
0454 0812 1445 4711 5613 6398 6876
7710 8756 9356
5th Prize Rs.100/-
0209 1043 1485 5377 6885 7201 7794
8573 9163 9991
6th Prize Rs.50/-
0023 1391 3465 4623 6587 7576 8945
0049 1503 3499 4675 6714 7633 8995
0070 1585 3678 4679 6717 7689 9035
0151 1909 3766 4798 7000 7932 9170
0210 1984 3852 5344 7026 8291 9184
0422 1992 3884 5430 7035 8311 9262
0768 2376 4084 5509 7084 8318 9328
0819 2391 4201 5716 7159 8424 9390
0985 2443 4348 5781 7181 8431 9398
0995 2454 4402 5855 7206 8450 9648
1002 2579 4426 6163 7301 8586
1028 2662 4512 6304 7462 8733
1102 2802 4533 6438 7476 8769
1248 2852 4561 6500 7478 8857
1327 2994 4576 6506 7550 8939

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 569689
2nd Prize Rs.7000/- 60318
3rd Prize Rs.3500/-
16804 43643 44038 45199 54220
54850 60756 63543 89301 90538
4th Prize Rs.200/-
0252 0437 0563 1876 3384 3453 5672
6079 8420 9784
5th Prize Rs.100/-
0178 2454 2823 3976 7662 8761 8819
8852 9843 9857
6th Prize Rs.50/-
0009 1351 3177 5156 6591 7824 9207
0140 1555 3207 5182 6594 7898 9313
0360 1575 3213 5309 6790 8418 9324
0505 1854 3527 5346 6793 8426 9558
0678 1991 3540 5433 7106 8464 9598
0773 2135 3703 5550 7154 8477 9666
0793 2178 3711 5673 7548 8516 9773
0865 2477 3904 5802 7566 8568 9846
0913 2517 3918 6135 7596 8697 9981
1133 2613 4159 6208 7650 8775 9983
1156 2677 4249 6231 7686 8855
1188 2723 4491 6237 7692 8968
1233 2862 4493 6248 7728 9026
1248 2930 4843 6280 7737 9172
1319 3061 5141 6290 7823 9199

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 169752
2nd Prize Rs.7000/- 43950
3rd Prize Rs.3500/-
19708 20390 22379 25841 29299
43547 55797 61318 79726 83368
4th Prize Rs.200/-
0602 1991 1997 3646 4185 6173 6871
7570 7947 9331
5th Prize Rs.100/-
0494 1621 2781 2869 3946 4139 4285
7048 7539 7629
6th Prize Rs.50/-
0051 1348 2332 3907 5172 6751 8493
0093 1390 2884 3992 5426 6890 8518
0272 1480 2928 4076 5488 6919 8829
0277 1499 2978 4121 5616 6966 8910
0321 1535 2984 4142 6026 7023 8962
0489 1547 3001 4186 6067 7170 9044
0504 1661 3059 4189 6107 7193 9430
0523 1731 3197 4243 6118 7253 9507
0614 1895 3219 4306 6161 7289 9760
0742 1937 3224 4519 6288 7354 9914
0858 1947 3240 4580 6405 7412
0883 1961 3253 4923 6445 7567
1084 2064 3568 4953 6472 7837
1132 2229 3734 5088 6491 7873
1166 2237 3796 5142 6715 8120

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 486937
2nd Prize Rs.7000/- 49882
3rd Prize Rs.3500/-
03686 14205 14586 23421 24529
29406 41667 59849 76125 78604
4th Prize Rs.200/-
1248 1566 2050 2142 2212 3992 4942
8327 8951 9834
5th Prize Rs.100/-
0422 2006 2466 2967 4154 4794 6475
6619 7127 9818
6th Prize Rs.50/-
0216 1742 3098 4920 6080 7301 8457
0299 1761 3274 5013 6337 7473 8546
0394 1827 3288 5244 6347 7547 8764
0530 1937 3383 5331 6448 7552 8863
0531 1987 3532 5363 6496 7594 8944
0532 2004 3592 5476 6554 7640 8956
0697 2066 3713 5479 6588 7785 9298
1017 2078 3720 5527 6591 8002 9626
1030 2191 4053 5602 6646 8027 9684
1197 2271 4097 5633 6705 8050 9810
1280 2337 4208 5702 6876 8111
1366 2498 4234 5816 6898 8144
1470 2654 4337 5924 6986 8298
1534 2749 4461 5973 7079 8408
1636 2936 4878 5998 7233 8435

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 229376
2nd Prize Rs.7000/- 72784
3rd Prize Rs.3500/-
01019 01728 17295 17885 35167
39411 64085 74139 80480 90106
4th Prize Rs.200/-
1743 2470 3088 3846 4292 4624 6151
8331 8979 9165
5th Prize Rs.100/-
2214 2745 4715 4804 5277 5308 5951
6436 7521 7888
6th Prize Rs.50/-
0027 1052 2849 4178 5601 7031 8644
0040 1285 2891 4215 5615 7077 8662
0062 1291 2994 4257 5783 7111 8907
0490 1311 3005 4328 5839 7174 9205
0492 1429 3121 4457 6117 7241 9251
0580 1469 3166 4566 6236 7663 9322
0832 1528 3291 4648 6270 7710 9370
0860 1823 3543 4835 6311 7782 9625
0861 1838 3648 4887 6388 7785 9841
0916 1947 3769 4898 6435 7847 9956
0928 2096 3830 4919 6442 7889
0980 2098 3852 5007 6713 8054
0982 2122 4059 5386 6860 8157
1008 2228 4107 5405 6883 8458
1014 2369 4135 5573 6979 8487

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 572749
2nd Prize Rs.7000/- 62062
3rd Prize Rs.3500/-
00672 00781 15844 15944 17350
38115 52913 60783 64086 94995
4th Prize Rs.200/-
1067 1805 2055 2141 3492 4966 5284
6758 8524 9917
5th Prize Rs.100/-
1089 2010 4629 5171 5601 6113 7035
7287 8526 9665
6th Prize Rs.50/-
0003 1844 2755 4484 6145 8062 9259
0037 1849 2935 4524 6177 8065 9417
0053 1900 3210 4693 6216 8180 9421
0110 1929 3356 4703 6227 8187 9422
0341 1937 3394 4746 6576 8377 9458
0466 1995 3419 4903 6661 8453 9720
1000 2118 3523 4946 6980 8584 9725
1032 2136 3668 5115 7061 8726 9741
1184 2165 3903 5117 7208 8856 9856
1192 2204 3978 5386 7292 8899 9892
1508 2242 4155 5413 7304 8911
1713 2265 4188 5671 7475 8943
1725 2294 4262 5908 7590 9130
1745 2583 4322 5985 7785 9138
1789 2750 4476 6035 7875 9258

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 249861
2nd Prize Rs.7000/- 45694
3rd Prize Rs.3500/-
05082 06985 08419 23696 28280
38038 43794 69458 78952 86481
4th Prize Rs.200/-
2874 3814 4027 4269 5124 5779 8561
8909 9413 9607
5th Prize Rs.100/-
1646 1754 1865 2182 3071 3884 6795
6990 9193 9913
6th Prize Rs.50/-
0046 1185 3248 4343 5291 6661 9190
0178 1267 3274 4358 5426 6892 9229
0247 1283 3369 4429 5446 6896 9231
0322 1332 3419 4507 5455 7143 9313
0326 1430 3514 4576 5707 7161 9336
0362 1432 3707 4583 5797 7174 9389
0571 1471 3718 4587 5832 7359 9723
0596 1570 3780 4705 5845 7373 9838
0650 1674 3801 4813 5892 7498 9864
0695 1859 3856 4840 6079 7738 9907
0870 2030 3889 4946 6099 7908
0937 2302 3934 4954 6322 7998
0967 2388 3987 5193 6439 8157
1106 2485 4039 5228 6478 8244
1144 3017 4051 5290 6492 9079

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 173185
2nd Prize Rs.7000/- 28236
3rd Prize Rs.3500/-
27048 27717 48569 53734 59442
67292 82769 87452 88415 91659
4th Prize Rs.200/-
0184 0399 0511 0625 4197 6830 6992
7835 8963 9952
5th Prize Rs.100/-
0763 2626 2713 3268 4697 6620 7026
8095 8218 8451
6th Prize Rs.50/-
0178 1429 2780 4494 5571 7419 8993
0230 1523 2806 4513 5713 7594 9179
0261 1963 2961 4776 5992 7750 9219
0286 2032 3220 4789 6085 7801 9327
0312 2096 3229 4801 6106 7803 9566
0440 2107 3236 4831 6187 7897 9607
0483 2221 3239 4884 6528 7939 9677
0530 2233 3299 4958 6605 7957 9893
0567 2453 3321 5018 6837 8161 9955
0880 2469 3435 5088 6873 8163 9963
0984 2551 3696 5236 6879 8347
1251 2638 3746 5327 6895 8417
1298 2683 3831 5488 6917 8554
1332 2715 4057 5498 7049 8743
1383 2733 4086 5554 7375 8842

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 457648
2nd Prize Rs.7000/- 67357
3rd Prize Rs.3500/-
16415 30561 47022 47940 60545
60888 63380 76882 87682 94122
4th Prize Rs.200/-
1440 3119 3779 4615 4720 6193 7258
8204 8470 8473
5th Prize Rs.100/-
1382 1392 2423 2756 2822 3559 4138
8147 8730 9407
6th Prize Rs.50/-
0061 1781 3227 4409 5587 7510 8443
0128 1788 3275 4427 5721 7618 8550
0564 1826 3533 4461 5842 7650 8624
0709 1839 3633 4485 5847 7747 8884
0917 1858 3705 4766 6131 7885 9215
1091 2081 3844 4793 6153 7895 9284
1101 2219 3858 4858 6238 7958 9620
1110 2348 3955 4871 6504 8018 9696
1150 2537 3968 4893 6601 8042 9917
1190 2697 3993 5023 6914 8122 9930
1391 2725 4018 5163 6926 8178
1494 2783 4019 5181 7048 8189
1548 3126 4121 5333 7063 8244
1596 3187 4227 5362 7407 8341
1703 3192 4351 5440 7433 8435

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:29/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 396625
2nd Prize Rs.7000/- 57856
3rd Prize Rs.3500/-
13569 24630 33689 45795 58294
62451 70745 84648 93473 94642
4th Prize Rs.200/-
0212 1357 1729 2640 4091 4870 5333
6626 8188 9388
5th Prize Rs.100/-
1483 4250 5051 5995 6330 6758 7771
7963 8152 9623
6th Prize Rs.50/-
0021 1767 2546 3417 5634 7314 9160
0100 1791 2602 3659 5725 7321 9298
0563 1795 2674 3853 5791 7392 9355
0742 1829 2878 4049 6032 7397 9379
0749 1901 2882 4068 6256 7423 9478
0840 1956 2971 4192 6268 7706 9618
1005 1985 3119 4391 6326 7804 9701
1035 2002 3147 4451 6502 7961 9737
1131 2042 3151 4453 6523 8443 9811
1162 2054 3159 4510 6571 8445 9866
1231 2270 3193 4941 6852 8578
1363 2297 3234 5115 6868 8965
1365 2339 3338 5131 6943 8981
1376 2364 3359 5348 7231 8996
1614 2391 3365 5539 7307 8997

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 984456
2nd Prize Rs.7000/- 39665
3rd Prize Rs.3500/-
14628 24779 34763 48796 53178
68413 69923 73434 84305 91472
4th Prize Rs.200/-
1944 3735 4284 4973 5069 6538 7193
7886 8349 9497
5th Prize Rs.100/-
1205 2643 3625 4444 5580 6271 7066
8259 8601 8883
6th Prize Rs.50/-
0117 1345 2497 4410 5957 7973 9178
0118 1349 2538 4448 6291 8113 9274
0162 1441 2773 4597 6299 8135 9426
0225 1508 2786 4627 6420 8203 9475
0337 1670 2962 4824 6558 8218 9541
0567 1727 3204 4829 6766 8299 9559
0620 1842 3449 4884 6809 8393 9696
0776 1947 3537 4896 6832 8457 9712
0870 1990 3742 5272 6864 8695 9784
0902 2034 3862 5310 6945 8696 9808
0955 2060 3888 5422 7395 8782
1035 2065 3932 5470 7485 8789
1149 2108 3973 5787 7509 8997
1193 2239 3992 5791 7529 9043
1240 2257 4389 5823 7740 9123

## లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై అనర్హత ఎత్తివేత



**తిరువనంతపురం, మార్చి 29:** లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై లోక్ సభ సెక్రటేరియల్ అనర్హత ఎత్తివేసింది. ఆయనపై అనర్హతను ఉపసంహరించుకుంటున్నట్లు, ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తున్నట్లు లోక్‌సభ సెక్రటేరియట్ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. తన అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టు కోర్టులో విచారణ జరుగుతుండగానే ఈ నోటిఫికేషన్ రావడం విశేషం. మహ్మద్ ఫైజల్ 2009లో కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ సలీహ్‌పై దాడి చేశారని కేసు నమోదు అయింది. ఈ కేసులో జనవరి 10న లక్షద్వీప్ ఫైజల్‌ను కవరత్తీ సెషన్స్ కోర్టు దోషిగా తేల్చడంతో పాటు 10 యేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో అతనిపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేసింది. కరవత్తీ కోర్టు తీర్పుపై మహ్మద్ ఫైజల్ కేరళ హైకోర్టును ఆశ్రయించారు. కేరళ హైకోర్టు సెషన్స్ కోర్టు తీర్పు అమలును నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేసింది. కేరళ హైకోర్టు స్టే విధించిన తర్వాత కూడా లోక్ సభ సెక్రటేరియట్ అనర్హతను ఎత్తివేయలేదు. దీంతో ఫైజల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ పిటిషన్‌పై బుధవారం సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరపనున్న నేపథ్యంలో ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించడం విశేషం. కాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వ అనర్హతపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగుతున్న సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. రాహుల్ గాంధీ కేసులో ఇది ప్రభావం చూపించనుంది.

## రాజ్యసభ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ సభ్యుడిగా విజయసాయి



**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వి.విజయసాయిరెడ్డికి మరో గౌరవం లభించింది. రాజ్యసభ సభ్యుడిగా తనదైన శైలిలో ఆకట్టుకుంటున్న విజయసాయిరెడ్డి కీలక పదవి లభించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డికి రాజ్యసభ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీలో స్థానం లభించింది. రాజ్యసభ పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటి ఎన్నిక మంగళవారం జరిగింది. 2023 మే 1 నుంచి 2024 ఏప్రిల్ 30 వరకూ ఈ పదవీ కాలం ఉంటుంది. ఈ రెండు కమిటీల్లోనూ తెలుగు ఎంపీలకే అవకాశం దక్కింది పబ్లిక్ అండర్‌టెకింగ్స్ కమిటీ సభ్యుడిగా విజయసాయిరెడ్డి ఎన్నిక కాగా పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యుడిగా డాక్టర్ కె.లక్ష్మణ్ చోటు దక్కించుకున్నారు.

# ఇంటినుంచే ఓటు : ఇసి

≫వెల్లడించారు. వందేళ్లపైబడిన ఓటర్లు ఎక్కువగా ఉన్న రాష్ట్రం కర్ణాటకయేనని ఆయన ప్రకటించారు. ఎన్నికల సంఘం తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఈ కార్యాచరణవల్ల రాష్ట్రంలోని 12.15 లక్షలమంది వృద్ధులు, 5.6 లక్షలమంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుంది. కర్ణాటకలో ప్రస్తుతం 5.21 కోట్ల మంది ఓటర్లున్నారు. వీరిలోపురుషులు 2.62 కోట్లు, మహిళలు 2.59 కోట్లు ఉన్నారు. మొత్తం 58,282 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. ఎన్నికలకు సంబంధించి వచ్చేనెల 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడుతుంది. ఏప్రిల్ 20నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. కాగా బుధవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది.

# అసెంబ్లీ ఎన్నికలు

≫ న్నారు. మే 10వ తేదీన పోలింగ్ జరగనుంది. మే 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికలకు ఏప్రిల్ 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 20 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. బుధవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. రాష్ట్రంలో మొత్తం 5.21 కోట్ల మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2.62 కోట్లు, మహిళలు 2.59 కోట్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు మొత్తం 58,282 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎన్నికల్లో ఈసీ తొలిసారిగా ఓటు ఫ్రమ్ హోం సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. 80యేళ్ల పైబడిని వృద్ధులు, అంగవైకల్యంతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ఇంటి నుంచే ఓటు వేయొచ్చని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇసి) రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 12.15 లక్షల మంది వృద్ధులు, 5.6 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగనుంది. ఈ సందర్భంగా సిఇసి రాజీవ్ కుమార్ ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు. రాష్ట్రంలో 16,976 మంది 100 యేళ్ల పైబడిన ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. శతాధిక వయసు గల ఓటర్లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం కర్ణాటకనే కావడం విశేషం. కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రస్తుత శాసనసభ గడువు మే 25వ తేదీతో ముగియనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో బిజెపి సంఖ్యాబలం 119గా ఉండగా, కాంగ్రెస్‌కు 75, జెడిఎస్‌కు 28 మంది ఎమ్మెల్యేలున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి వ్యూహాలు రచిస్తుండగా, రాష్ట్రాన్ని తిరిగి తమ చేతుల్లోకి తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్న విషయం విదితమే. ఆ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ రాకపోవడంతో మొదట బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే బలనిరూపణలో విఫలమవడంతో మూడు రోజులకే యడ్డీ దిగిపోయారు.

## వారం - వర్జ్యం

30-3-2023 గురువారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర

నవమి రా.11-41; పునర్వసు రా.11-20

వర్జ్యం ఉ.10-09 ల 11-54

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధర్మ రక్షణ కోసం పాటుపడతారు. క్రయ-విక్రయాలు ఆశాజనకం.

**వృషభం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు లాభం.

**మిథునం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**సింహం:** దేవాలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** రుణాలు తీరుస్తారు. సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మకరం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం, ఆచి తూచి మాట్లాడటం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.30కోట్ల విదేశీకరెన్సీ డిపాజిట్‌కు గ్రీన్‌సిగ్నల్!

## వెంకన్న భక్తుల విమర్శలతో ఎఫ్‌సిఆర్ఎ లైసెన్స్ రెన్యూవల్‌కు ఆంక్షలతో అనుమతి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కోట్లాదిమంది హిందూ భక్తుల ఇష్టదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి విదేశీ భక్తులు విరాళాల రూపంలో అందించిన కానుకల డిపాజిట్ విషయంలో కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో, వెంకన్న భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో చివరకు కేంద్రప్రభుత్వం వెనుకడుగు వేసింది. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు 3కోట్ల రూపాయల జరిమానానగదు ఇప్పటికే చెల్లించిన విషయం విదితమే. అయితే టిటిడి వద్ద నిల్వఉన్న 30కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీని ఎస్‌బిఐలో డిపాజిట్ చేసుకోని విషయంపై ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్రమాజీ మంత్రి జైరామ్‌రమేష్ ట్వీట్‌తో కేంద్రప్రభుత్వ తీరుపై గోవిందుని భక్తులు తీవ్రస్థాయిలో విమర్శలు,ఆరోపణలు గుప్పించారు. దీంతో తాజాగా బుధవారం కేంద్రం వెనక్కుతగ్గింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఎఆర్ఏ) లైసెన్స్‌ను టిటిడి రెన్యూవల్ చేయడానికి అనుమతి నిచ్చింది. అయినా కొన్ని ఆంక్షలను కొనసాగించా లని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కలియుగ ప్రత్యక్షదైం ...హిందువుల పవిత్రమైన దేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి దేశంలోని భక్తులే గాక విదేశాల్లో స్థిరపడిన భక్తులు స్వయంగా తిరుమలకు రాలేని వాళ్లు తమ మొక్కుబడుల్లో భాగంగా విరాళాలను కానుకల రూపంలో ఆన్ లైన్‌లో, ఈ హుండీ ద్వారా పెద్దమొత్తంలో చెల్లించారు. ఇలా సుమారు 30కోట్ల రూపాయల వరకు విదేశీ కరెన్సీ టిటిడి ఖజానాలో పేరుకుపోయింది. ఈ కరెన్సీని టిటిడి ఖాతావున్న ఎస్‌బిఐలో డిపాజిట్ చేయడానికి ఎఫ్‌సిఆర్ఏ చట్టం క్రింద జారీచేసిన లైసెన్స్‌ను టిటిడి రెన్యూవల్ చేసుకోవాలి. అయితే 2020లో కరోనా వైరస్ తీవ్ర తతో లైసెన్స్ రెన్యూవల్ విషయం పట్టించుకోలేదు. ఈ కరెన్సీని డిపాజిట్ చేయడానికి టిటిడికి ఆర్‌బిఐ 3కోట్ల రూపాయలు జరిమానా విధించడం, టిటిడి చెల్లించడం జరిగిపోయింది.

కానీ విదేశీ కరెన్సీ డిపాజిట్ చేసే వీలు కలగలేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు చెలరేగాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్‌రమేష్ ట్వీట్‌తో హాల్ చల్ చేసింది. ఈ విషయంపై వెంకన్న భక్తుల నుంచేగాక టిటిడి వర్గాల నుంచి కూడా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో కేంద్రప్రభుత్వం వెనక్కు తగ్గింది. ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్‌ను రెన్యూవల్ చేయించుకో వడానికి టిటిడికి అనుమతినిచ్చింది. అలాగే టిటిడి వద్ద నిల్వవున్న 30కోట్ల విదేశీ కరెన్సీని ఎస్‌బిఐలో డిపాజిట్ చేసుకునే వెసలు బాటు కల్పించింది. అయినా కొన్ని ఆంక్షలు మాత్రం కొనసాగించింది. విదేశాలనుంచి ధార్మికసంస్థ తిరు మల తిరుపతి దేవస్థానానికి విరాళాలు అందించే దాతలు, భక్తుల వివరాలను తమకు తెలియజేయాల్సిందేనని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే భక్తులు ఎవరు, ఏ మేరకు విదేశీ కరెన్సీని ఈహుండీలో వేశారనేది ఎలా తెలుస్తుందనే వాదన టిటిడిలో వినిపిస్తోంది.

## ఇన్సూరెన్స్ కంపెనీలు కొటేషన్‌లను సమర్పించాలి

### బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు

**విజయవాడ,మార్చి 29,ప్రభాతవార్త:**న్యాయవాదుల గ్రూపు మెడిక్లెయిమ్స్,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీల నిమిత్తం ఇన్సూరెన్స్ కంపెనీలు తమ కొటేషన్స్‌ను వచ్చే నెల 10 లోపు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. కొటేషన్‌ను దాఖలు చేసుకోదల్చిన ఇన్సూరెన్స్ కంపెనీలు తమ తమ కొటేషన్లను ఒక సీల్డ్ కవర్‌లో ఉంచి చైర్మన్,స్పెషల్ కమిటీ,బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,హైకోర్టు బిల్డింగ్స్, అమరావతి పేరున పంపించాలని పేర్కొన్నారు. కొటేషన్‌లను 2,3 లక్షలు న్యాయ వాది, దంపతులు, ఇద్దరు పిల్లలకు కవరయ్యే విధంగా తమ కొటేషన్లను సమర్పించాలని, దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను బార్ కౌన్సిల్ వెబ్‌సైట్ అయిన హెచ్‌టిటిపిఎస్://బార్‌కౌన్సిల్‌ఎపి.ఓఆర్‌జిలో చూడవచ్చని ఆయన తెలిపారు.

SBI

క్యాష్ మేనేజ్ మెంట్ ప్రొడక్ట్ ఆపరేషన్స్ సెంటర్ సర్వే నం. 26, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి (ప్రధాన ద్వారము) ఎదురుగా, గచ్చిబౌలి, హైదరాబాద్ – 500019

ప్రతిపాదన కొరకు అభ్యర్థన

భారతీయ స్టేట్ బ్యాంక్, సీ ఎం పి ఓ సి, హైదరాబాదు క్యాష్ పికప్, మెర్జర్, వాల్టింగ్ మరియు క్యాష్ బరియల్ సౌకర్యాలు నిర్వర్తించే సమర్థవంతమైన క్యాష్ పికప్ ఏజెన్సీల కోసం ప్రతిపాదన (RFP SBI/CMPRFP/2022&23/01) జారీ చేసింది. ఈ RFP గురించి పూర్తి వివరముల కోసం బ్యాంక్ వెబ్సైట్ https://bank.sbi/ లో ప్రొక్యూర్మెంట్ న్యూస్ విభాగమును మరియు https://etender.sbi ను సందర్శించండి. దీనికి సంబంధించిన భవిష్యత్తు ప్రకటనలు ఉంటే, వాటి కోసం, దయచేసి వెబ్సైట్ చూడగలరు.

ప్రదేశం: హైదరాబాద్ సదరు/–
తేదీ: 30.03.2023 ఉప మహా నిర్వహణాధికారి (ఆపరేషన్స్)

## ఏప్రిల్ 3నుంచి మలయప్ప వసంతోత్సవాలు

### 4న ఉదయం స్వర్ణరథం

### ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామికి రానున్న ఏప్రిల్3వతేదీ సోమవారం నుంచి 5వతేదీ బుధవారం వరకు మూడురోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేలాగా ఆలయానికి పశ్చిమాన ఉన్న వసంత మండపంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. 3వతేదీ ఉదయం 7గంటలకు శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి నాలుగు మాఢవీధులలో ఊరేగుతూ వసంత మండపానికి చేరుకుంటారు. ఇక్కడ వసంతోత్సవ నివేదనలు పూర్తయిన తరువాత తిరిగి ఉత్సవమూర్తులు ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు ఏప్రిల్ 4వతేదీ ఉభయదేవేరులతోకలసి స్వామివారు ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాఢవీధులలో ఊరేగు తారు. అనంతరంవసంతమండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 5వతేదీ శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు. ఈమూడురోజులు ప్రతిరోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6గంటల నుంచి 6.30గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వసంతోత్సవంలో వసంతమండపాన్ని సహజసిద్ద ప్రకృతివనంగా తీర్చిదిద్దడంతోబాటు సుగంధపుష్పాలు, పండ్లు నివేదిస్తారు. ఈ ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో 4వతేదీ మంగళవారం అష్టదళపాదపద్మారాధన, 3వతేదీ నుంచి 5వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. ఇప్పటికే 300 రూపాయలు టిక్కెట్లను గృహస్థభక్తులకు టిటిడి జారీచేసింది.



## ఎస్వీ ఆయుర్వేద కళాశాలకు మూడు ఐఎస్ఓ సర్టిఫికెట్లు

### ఉత్తమ విధానాలు అమలులో భేష్

**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోని తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద వైద్యకళాశాలకు మూడు ఐఎస్ఓ సర్టిఫికెట్లు లభించాయి. ఆయుర్వేద కళాశాలలో విద్యుత్ పొదుపుచేసినందుకు,కళాశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు, కళాశాల నిర్వహణలో ఉత్తమ విధానాలు అమలుచేస్తున్నందుకు మూడు విభాగాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్లు లభించాయి. ఈ సర్టిఫికెట్లను బుధవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి నుంచి ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీ కృష్ణ, అధ్యాపకులను, సిబ్బందిని ఇఒ అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరం, ఐఎస్ఓ ప్రతినిధులు శివయ్య,మౌళిక పాల్గొన్నారు. అలాగే ఎస్వీబిసి నిర్వహణలో ఉత్తమ విధానాలు అమలుచేస్తున్నందుకు ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించింది. ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్ ఈ సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

## సాంకేతిక నైపుణ్యాలతో వ్యవసాయ రంగాభివృద్ధికి కృషి

### ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ విష్ణువర్ధన్‌రెడ్డి



**సచివాలయం, మార్చి29, ప్రభాతవార్త:**వ్యవసాయ రంగంలో సాంకేతిక, పరిశోధనాత్మకమైన నైపుణ్యా లను అందించేందుకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విద్యాలయం కృషి చేస్తుందని వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యా విధానానికి అందించే సహకారం ద్వారా ఇప్పటికే విశ్వవిద్యాలయంలో అన్ని రకాల పరిశోధనా కేంద్రాలు, సాంకేతిక వ్యవ సాయ పరికరాలు అత్యాధునిక మేలి రకం వంగడాల అభివృద్ధి చేస్తున్నామని తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలకు అవసరమైన విత్తనాలు, పరికాలు, ఎరువులు, పురుగుమందులు వాడకం సంబంధించి కూడా రైతులకు శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తూ వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పండించిన పంటలకు నిల్వ చేసే విధానాలపై కూడా పరిశోధనలు జరుగు తున్నాయని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గిడ్డంగుల నిర్మాణాలకు ప్రాంతాల వారీగా, జిల్లాల వారీగా నిధులు కేటాయించిందని తెలిపారు. పంటల దిగుబడి, నాణ్యత, మార్కెటింగ్ తదితర అంశాలపై వ్యవసాయం విశ్వవిద్యాలయం ద్వారా పలు దేశాల్లో పర్యటించి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వ్యవసాయభివృద్దే లక్ష్యంగా వ్యవసాయ విద్యను అందిస్తూ శాస్త్రవేత్తలకు పూర్తి సహకారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో పరిశోధనా, నైపుణ్యాభి వృద్ధికి సంబంధించిన పలు భవనాలను వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్మించిందని అన్నారు. పొలంబడి ద్వారా రాష్ట్రంలోనిరైతాంగానికి పంటలు, పెట్టుబడులు, దిగుబడులు అమ్మకాలకు సంబంధించి అధికారులద్వారా శిక్షణ ఇస్తున్నా మన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో దేశంలోనే ఎపి మందు ఉంటుందని దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉందని ఈ దిశగా శాస్త్ర సాంకేతిక, నైపుణ్య పరిశోధనలను, మెరుగు పరుచుకోవడంలో ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయం ముందుండేలాచర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

## దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై మెమొరాండం!

### న్యాయమైన కోర్కెలు తీర్చాలని విజ్ఞప్తి

**తిరుమల, మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల, తిరుపతిలో వివిధ విభాగాలలో పలురకాలుగా విధులు నిర్వహిస్తున్న వేలాదిమంది శాశ్వత ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగసంఘాల నాయకులు కోరుతున్నారు. న్యాయమైన కోర్కెలు తీర్చాలని విజ్ఞప్తి చేస్తూ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి బుధవారం టిటిడి జనరల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.మునివెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, కోశాధికారి ఎల్ఎన్‌వి రవికుమార్, సభ్యులు వినతి పత్రం సమర్పించారు. టిటిడిలో అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అన్ని కేడర్‌లో రెండు సంవత్సరాల నుంచి పదోన్నతులు నిలిచిపోయాయని, దీన్ని త్వరితగతిన పరిశీలించి పదోన్నతులు కల్పించాలని, నగదు రహిత వైద్య సేవలకు స్విమ్స్ తరహాలో వెలుపల కార్పొరేట్ ఆస్పత్రులులోనూ ఓపిఇప్పించాలని, వైద్యం చేయించుకున్న ఉద్యోగులకు త్వరితగతిన రీఎంబర్స్‌మెంట్ ఇప్పించాలని, 3లక్షలు రూపా యలు ఉన్న నగదు రహిత వైద్యంను 5లక్షలకు పెంచాలని, తిరుపతిలో స్విమ్స్ ఆస్పత్రిగాక మరో రెండు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను టిటిడి యాజమాన్యం గుర్తించి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురావాలని,తిరుమల తిరుపతిలో వసతి కల్పనవిభాగంలో విధులు నిర్వహించే ఉద్యోగులు, ఎగ్జిక్యూటివ్‌లైన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సంవత్సరానికి 35రోజులు సిఎల్ ఇప్పించాలని, టిటిడిలో 1060ను అమెండ్‌మెంట్ చేయాలని పేర్కొన్నారు.

## అన్నారాంబాబు వ్యాఖ్యలు వందశాతం తప్పు

### -మంత్రి అంబటి అసహనం

**తిరుమల, మార్చి 29ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వెంకన్న దర్శనానికి అదనపు టిక్కెట్లు కావాలని టిటిడిని కోరితే ఇస్తారని,అంతేగానీ టిటిడిపై విమర్శలు చేయడం మంచిదికాదని వైసిపి ఎమ్మెల్యే అన్నారాంబాబు వ్యాఖ్యలకు ఆ పార్టీ మంత్రి అంబటిరాంబాబు కౌంటర్ ఇచ్చారు. అన్నారాంబాబు ఎమ్మెల్యేగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఇటీవల అన్నారాంబాబు టిటిడి తీరుపై వ్యాఖ్యలు చేయడం వందశాతం తప్పుఅని మంత్రి పేర్కొన్నారు. మంత్రి అంబటి రాంబాబు బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి ఉదయం విఐపి బ్రేక్‌దర్శనం కల్పించారు.

## మహావిష్ణువు ఏడవ అవతారమే 'శ్రీరాముడు'

### నేడు శ్రీరామనవమి



**తొట్టంబేడు, మార్చి 29 ప్రభాతవార్త:** శ్రీరామనవమి హిందూవులకు ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారం నాడు పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మద్యాహ్నం 12గంటల సమయంలో త్రేతాయుగంలో జన్మించాడు. ఈరోజునే ప్రతి ఒక్కరు శ్రీరామనవమి పండుగను అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకుంటారు. పద్నాలుగు సంవత్సరాలు అరణ్యవాసం, రావణసంహారం తర్వాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమినాడే జరిగిందని ప్రజల విశ్వాసం. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ మహాపర్వదినాన తెలంగాణాలోని భద్రాచలంలో సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు. రామయణంలో అయోధ్యకు రాజైన దశరథుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఆయనకు ఉన్న భాద అంతా సంతానం గురించే. సంతానం లేకపోతే రాజ్యానికి వారసులు ఉండరని. అప్పుడు వశిష్ట మహాముని దశరథమహారాజుకు పుత్రకామేష్టి యాగం చేయమని సలహాఇచ్చాడు. రుష్యశృంగ మహామునికి యజ్ఞాన్ని నిర్వహించే బాధ్యతను అప్పజెప్పమన్నాడు. వెంటనే దశరథుడు ఆయన ఆశ్రమానికి వెళ్లి ఆయనను తన వెంట అయోధ్యకు తీసుకుని వస్తాడు. ఆ యజ్ఞానికి తృప్తి చెందిన అగ్ని దేవుడు పాయసంతో నిండిన ఓపాత్రను దశరథుడికి ఇచ్చి భార్యలకు ఇవ్వమన్నాడు. దశరథుడు అందులో సగభాగం మొదటిభార్య కౌసల్యకూ, రెండోసగ భాగం చిన్నభార్యయైన కైకేయికి ఇచ్చాడు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్యయైన సుమిత్రకు ఇచ్చాడు. కొద్దికాలానికే వారు ముగ్గురూ సంతాన భాగ్యానికి నోచుకున్నారు. చైత్రమాసం తొమ్మిదవరోజైన నవమినాడు, మద్యాహ్నం కౌసల్య శ్రీరామునికి జన్మనిచ్చింది. అలాగే కైకేయి భరతునికి, సుమిత్ర లక్ష్మణ శత్రుఘ్నులకు జన్మనిచ్చారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన మహావిష్ణువు యొక్క ఏడవ అవతారం. రావణున్ని అంతమొందించడానికి అవతరించిన వాడు శ్రీరాముడు.

**ఉత్సవ విశిష్టత**

శ్రీరామనవమి సందర్భంగా హిందువులు సాధారణంగా తమ ఇళ్లలో చిన్న సీతారాముల విగ్రహాలను లేదా చిత్రపటాలను ఏర్పాటు చేసి విశేషపూజలు చేస్తారు. గ్రామాల్లో ఉన్న రామమందిరాల్లో ఉత్సవాలను తొమ్మిదిరోజుల పాటు అంగరంగ వైభంగా నిర్వహిస్తారు. వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాల్లో ముఖ్యంగా బెల్లం, మరియు మిరియాలు, కలిపి తయారుచేసే పానకం ప్రీతిపాత్రమైనది. ఉత్సవమూర్తుల ఊరేగింపు రోజు రంగునీళ్లు చల్లుకుంటూ ఉత్సవం సాగుతుంది.

"శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే!
సహస్ర నామతత్తుల్యం రామనామ వరాననే!"

ఈ శ్లోకం మూడుసార్లు స్మరించితే ఒక్క విష్ణు సహస్రనామ పారాయణ ఫలితమే కాదు, భక్తులకు శివసహస్రనామ ఫలితం కూడా లభిస్తుంది. దుష్టశిక్షణ, శిష్ట రక్షణార్థమై చైత్రశుద్ధ నవమినాడు ఐదు గ్రహాలు ఉచ్ఛస్థితిలో ఉన్నకాలంలో పునర్వసు నక్షత్రంతో కూడిన కర్కాటక లగ్నంలో పగటి సమయాన సాక్షాత్తు మహావిష్ణువే ఈభూమిపైన జన్మించిన పర్వదినాన్ని మనం "శ్రీరామనవమి" పండుగగా విశేషంగా జరుపుకుంటాం.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అక్కయ్యపాలెం జిఎల్ (12-04-23): PI90GOL3915508, 3900034, 3990232, 3965037, 3957149, 3914724, 3990029, 3836480 అమలాపురం (12-04-23): P5T2GOL3884615, 3978431, 3877843, 3933651, 3958939, 3850298 అనకపల్లి (12-04-23): P570GOL3901115, 3957605, 3957725, 3870771, 3964427, 3979919, 3901037 అనంతపూర్ (12-04-23): P567GOL3941320, 3900555, 3965140, 3978976, 3941385, 3900500, 3902702, 3949517 చీరాల (12-04-23): P6R9GOL3854534, 3958251, 3849093, 3929011, 3839003, 3928269, 3898119, 3965223, 3838911, 3857854, 3914670, 3956793, 3877223, 3838734, 3965326, 3830706, 3991192, 3861782, 3861854, 3877116 కడప (12-04-23): P583GOL3967597, 3876802, 3934805, 3926979 ద్వారకానగర్ జీఎల్ (13-04-23): PI52GOL3973181, 3966978, 3990593, 3932982, 3981333 ఏలూరు (13-04-23): P566GOL3876958, 3933488, 3883865 గిద్దలూరు (13-04-23): PU35GOL3957185 గుడివాడ (13-04-23): P563GOL3862129, 3914953, 3932849, 3900328, 3862198, 3875312, 3972975, 3972918, 3862231 గూడూర్ (13-04-23): P5N7GOL3929997, 3929906, 3908159, 3929857 గుంటూర్ (13-04-23): P443GOL3907847, 3870475, 3831137, 3907970, 3907929, 3870567, 3990708, 3908180, 3972317, 3956198, 3967360, 3899108, 3899553, 3908279 హెచ్‌బి కాలోని జిఎల్ (13-04-23): PI58GOL3861334 జంగారెడ్డిగూడెం (13-04-23): PU29GOL3889627, 3881796, 3949409, 3949240, 3949345, 3871018, 3848212, 3949049, 3972576, 3830277, 3881746 కాకినాడ (14-04-23): P469GOL3914853, 3914837 కంచర పాలెం జిఎల్ (14-04-23): PI54GOL3849120, 3900108, 3863613 కాసిబుగ్గ (14-04-23): P6X9GOL3832652 కొత్తపేట గుంటూర్ (14-04-23): P73FGOL3906196, 3831379, 3900060, 3944008, 3904812, 3900752, 3929765, 3901767, 3906459, 3855150, 3904992 కూర్మన్నపాలెం జిఎల్ (14-04-23): PI57GOL3862145, 3958072, 3934880, 3876682, 3876784, 3855520, 3857347, 3849004, 3927989, 3874513, 3905440, 3899007, 3848086, 3843675 కర్నూల్ (14-04-23): P482GOL3919675, 3907158, 3915634, 3912643, 3912648, 3878452, 3890939 మదనపల్లె (15-04-23): P6Q8GOL3926721, 3900666, 3881651 మధురవాడ జీఎల్ (15-04-23): PI93GOL3940733, 3909122 మార్కాపూర్ (15-04-23): PW03GOL3920345, 3948606, 3919671, 3890214, 3913925, 3890258, 3933772 మద్రిపాలెం జీఎల్ (15-04-23): PI94GOL3837649 నంద్యాల్ (15-04-23): P4J5GOL3855240, 3855449, 3904455, 3830762 నరసారావుపేట (15-04-23): P6W7GOL3876126, 3990696, 3993876 నెల్లూర్ (17-04-23): P468GOL3864210, 3951234, 3952476, 3912459, 3912432, 3912454, 3952550, 3952632, 3885157, 3952571, 3899542, 3907653, 3864187, 3871161, 3909126, 3864116, 3949417, 3864041, 3909040, 3912457, 3885110, 3848217 నెల్లూరు జిఎల్ (17-04-23): P19IGOL3935469, 3935600, 3863888, 3951582, 3951655, 3948373, 3884221, 3964348, 3877685, 3882694, 3950861, 3951743, 3871349, 3935556, 3935415, 3935489, 3844124, 3907262, 3979893, 3950942, 3951678, 3958949, 3907467, 3965215, 3913876, 3854307, 3890973, 3964256 కొత్త గాజువాక జిఎల్ (17-04-23): PI53GOL3922008, 3963668 Old పాత గాజువాక జిఎల్ (17-04-23): PB47GOL3842441, 3919606, 3837549, 3989823, 3989546, 3943096, 3836524 ఒంగోలె (17-04-23): P564GOL3943008, 3944715, 3843278, 3842359, 3957395, 3941985, 3967265, 3829816, 3952119, 3956475, 3942996 పాలకొల్లు (17-04-23): P6Y1GOL3913776 పెద్దవాల్తైర్ జిఎల్ (17-04-23): PI56GOL3877111, 3908536 పెందుర్తి జిఎల్ (17-04-23): PI92GOL3941096, 3868021, 3854802, 3959852, 3928024, 3837863, 3848317, 3901348, 3980155, 3863745, 3945223, 3956950, 3899221, 3956970, 3836890, 3972364, 3974239, 3948712, 3891436, 3848493 పిడుగురాళ్ళ (18-04-23): PT59GOL3867887 పిలేరు (18-04-23): P6U9GOL3985920, 3959935 రైల్వే కోడూరు (18-04-23): PW04GOL3951543, 3941955, 3948650, 3898655, 3971618, 3862939, 3971522, 3858083, 3958794, 3942085 రాజమండ్రి (18-04-23): P467GOL3901437, 3929099, 3864238, 3856472, 3957402, 3842517, 3849001, 3975155, 3941145, 3869231, 3957522, 3957558, 3945352, 3960208, 3942893, 3945280, 3957608, 3957330, 3899776 రాజంపేట్ (18-04-23): PT66GOL3956038 రవీంద్ర నగర్ జీఎల్ (18-04-23): PI95GOL3869739, 3932723, 3899262 రాయచోటి (18-04-23): P6Y3GOL3960544, 3900516, 3881972, 3933363, 3960510, 3959388, 3980749, 3942115, 3830741, 3912759, 3958240, 3980592, 3980690, 3831329, 3973829, 3830950, 3964236, 3964306, 3960588 శ్రీకాకుళం (19-04-23): P525GOL3830555, 3907878 శ్రీకాళహస్తి (19-04-23): PX96GOL3965233, 3971951, 3914375 శృంగవరపు కోట (19-04-23): P25WGOL3915159, 3958943, 3867575 సూళ్లూరుపేట (19-04-23): PT47GOL3890423, 3922941, 3981981, 3897243, 3836644, 3914634, 3862375, 3871454 తాడేపల్లిగూడెం (19-04-23): P6I5GOL3897378 తాడిపత్రి (19-04-23): P6F5GOL3982120, 3966462, 3916662, 3978748, 3982964, 3964097, 3966620, 3916589, 3966283, 3966172 తణుకు (19-04-23): P6I4GOL3981836, 3980591, 3897439, 3966127, 3966240, 3844317, 3956831, 3981720, 3845505, 3966019, 3951172, 3982303, 3956667 తెనాలి (19-04-23): P5L0GOL3829448, 3966879, 3904571, 3979307 తిరుపతి (19-04-23): P442GOL3957526, 3980747, 3974640, 3974757, 3935662, 3971456, 3978428, 3967111, 3926366, 3963991, 3981550, 3888561, 3973861, 3854993, 3989575, 3899353, 3963964, 3971932, 3982533, 3972037, 3982702, 3973721, 3973563, 3963439, 3899583 తుని (19-04 23): P6I3GOL3844738, 3844866 విజయవాడ (19-04-23): P409GOL3935046, 3898160, 3967104, 3959384, 3855009, 3855064, 3904629, 3967037, 3991794, 3928747, 3970910, 3967349, 3949634, 3904621, 3966781, 3935136, 3850190, 3971023, 3935003, 3913115 విజయవాడ అడిషనల్ (19-04-23): PA76GOL3889252, 3913885, 3933006 వైజాగ్ (20-04-23): P408GOL3849360, 3927776, 3922417, 3925880, 3906289, 3925668, 3920909, 3928426, 3890405, 3877398, 3877546, 3908885, 3889546, 3920008, 3884343, 3908729, 3870508, 3843755, 3928531, 3850381, 3908493, 3959103, 3925914, 3963459, 3980569, 3908328, 3923332, 3909236, 3905102, 3899793, 3908414, 3850582, 3908366, 3909117, 3832453, 3908432, 3908721, 3925959, 3916550, 3908574, 3991890, 3831444, 3905268, 3944190, 3926045, 3923429 వైజాగ్ గోపాలపట్నం జిఎల్ (20-04-23): PB91GOL3985237, 3849852, 3993013, 3854236, 3974379 విజయనగరం (20-04-23): P470GOL3924587, 3978936, 3885548, 3933237, 3971797, 3857996, 3863433, 3932839, 3898970, 3919578, 3957168, 3899410, 3898616, 3959586, 3971519, 3924659, 3960849, 3960917, 3960964, 3933095, 3917055

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


లక్షలమైళ్ల దూరంలో ఉన్న సూర్యుడు, భూమి మీద ఉన్న పద్మాన్ని వికసింప చేసినట్లు, ఉత్తముడి ప్రవర్తన మనల్ని ప్రభావితం చేస్తుంది.

-రుషిప్రోక్తం

# అడుగంటుతున్న భూగర్భజలాలు!

జలం జీవనాధారం. నీరు ఎక్కడుంటే అక్కడ జీవంఉంటుంది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యం, ప్రకృతి సహాయనిరాకరణతోడు కావడంతో దేశంలో కోట్లాది మంది ప్రజలు మంచినీటికి పడరాని పాట్లుపడుతున్నారు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. దేశవ్యాప్తంగా ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సమస్య అంతకంతకు పెరిగిపోతున్నది. దాదాపు ముప్పైఆరు రోగాలకు కేవలం జలకాలుష్యమే కారణమని డాక్టర్లు చెబుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా, అవి సాధించాం, ఇవి సాధించాం అని గొప్పలు చెప్పుకుంటున్నా ఇప్పటికీ దేశప్రజలందరికీ కనీసం అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దుర్భర దురదృష్టపరిస్థితుల్లో ఉన్నాం. అలాగని మంచినీటికోసం ఖర్చు చేయడం లేదని చెప్పడం లేదు. ఇప్పటివరకు లక్షలాది కోట్లువెచ్చించి ఉండవచ్చు. వెచ్చిస్తూనే ఉన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది అధికారులు నిర్విరామంగా పనిచేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. కానీ వ్యయం చేస్తున్నఆ నిధులు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయి? ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. స్వచ్ఛమైన మంచినీటి కోసం కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నట్లు అధికార లెక్కలు వెల్లడిస్తున్నా సమస్య మరింత తీవ్రరూపం దాలుస్తున్నదే తప్ప తగ్గడం లేదు. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన ప్రాంతాల్లో కూడా స్వచ్ఛమైన నీరు లభ్యత అనుమానంగా మారింది. మరొకపక్క అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని, చేతకానితనాన్ని ఉపయోగించుకుంటూ మంచినీటి వ్యాపారాన్ని ఊహాకందని రీతిలో పెంచుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కోట్ల రూపాయల ఈ మంచినీటి వ్యాపారం జరుగుతుందో అంచనాకు అందదు. ఈవ్యాపారం పట్టణాల్లోనే కాదు మండలాలకు చేరుకొని అక్కడనుండి శివారు పల్లెలకు, గిరిజన తండాలకు కూడావ్యాపించింది. దేశవ్యాప్తంగా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా యేటా దాదాపు 230పైగా ఘనపుకిలోమీటర్ల మేర భూగర్భజలాలు వినియోగిస్తున్నట్లు అధికార అంచనాలే వెల్లడిస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ బోర్లు వేస్తున్నారు. ఎలాంటి నియంత్రణ లేకుండా భూగర్భజలాల వినియోగం పెరిగిపోతున్నది. దేశంలో మొత్తం 6572 భూగర్భజలాల బ్లాకులుండగా వాటిలో మూడోవంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలను తోడేస్తున్నారు. ఒక దశాబ్దకాలంలో దేశంలో భూగర్భజలాల వినియోగం మూడింతలు పెరిగాయి. పంజాబ్‌లో డెబ్బైఐదుశాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, కర్ణాటక, తమిళనాడుల్లో దాదాపు నలభైశాతం భూగర్భజలాలు వాడుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా భూగర్భజల వినియోగం పెరిగిపోతున్నది. అయితే ఈ జలాల్లో 85శాతం వ్యవసాయానికి, 15శాతం పరిశ్రమలకు, తాగునీటి అవసరాలకు వినియోగించుకుంటున్నారు. దేశరాజధాని ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో యేటా అరవై లక్షల కోట్లలీటర్లనీరు భూగర్భజలాలు వాడుకుంటున్నారు. అయితే దేశంలో లభ్యమవుతున్న భూగర్భజలాల్లో సగానికిపైగా తాగుయోగ్యమైనవే కావని కేంద్రం గతంలో అంగీకరించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ దేశంలోని 254 జిల్లాల్లోని భూగర్భజలాల్లో ఇనుము, 224 జిల్లాల్లో ఫ్లోరైడ్, 162 జిల్లాల్లో క్షారత, 34జిల్లాల్లో పాషాణస్థాయి అధికంగా ఉన్నట్లు కనుగొన్నారు. అడుగంటుతున్న భూగర్భజలాలు పలు దుష్పరిణామాలకు కారణమవుతున్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి ప్రజల్లో అవగాహనలోప కారణంగా భూగర్భజలాల సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నదని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. అయితే భూగర్భజలాల వినియోగానికి తగినట్లుగా భర్తీచేసే కార్యక్రమం అంతంతమాత్రంగానే జరుగుతున్నది. యేటా 35ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలు రీఛార్జ్ చేయడమే లక్ష్యంగా ఒకటిన్నర దశాబ్దం క్రితం రూపొందించిన బృహత్‌పథకం కాగితాల్లోనే మిగిలిపోయింది. నీటి మట్టాలులోతుకు వెళ్లేకొద్దీ నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో నీటిమట్టం 16 మీటర్ల వరకు చేరుకున్నది. ఇది మరింత లోతుకుపడిపోయే అవకాశాలున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లోతుకు వెళ్లేకొద్దీ ఫ్లోరైడ్, స్టానియం తదితర రకాలు కలిసిన కలుషిత జలాలు లభ్యమవుతాయని వారంటున్నారు. ఆ నీరు తాగరాదని శాస్త్రజ్ఞులు స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనిప్రకాశం, గుంటూరు, నెల్లూరు, శ్రీకాకుళం తదితర జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో స్టానియంతోపాటు సిలికాన్ కూడా మంచినీటిలో ఉన్నట్లు వెల్లడయింది. మొత్తంమీద రసాయనికాలతో కూడిన జలాలుతాగి లక్షలాదిమంది వివిధ రోగాలబారిన పడుతున్నట్లు అనేకఅధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధికిగురై వేలాదిమంది మంచంపడుతుండగా కొందరు ప్రాణాలుపోగొట్టుకుంటున్నారు. ఇక ఫ్లోరైడ్ బాధితులగురించి చెప్పక్కర్లేదు. కాళ్లు, చేతులు వంకర, నడుము వంగిపోయి అంగవికలురుగా మారుతున్నారు. మొత్తంమీద వస్తున్న రోగాల్లో ఇరవైశాతం పైగా జలకాలుష్యంవల్లనే సోకుతున్నాయనేది వెల్లడైంది. రాను రాను పరిస్థితిమరింత తీవ్రరూపందాల్చి ఈ జలకాలుష్యం మానవ జీవనాన్ని కాటువేస్తుందనే భయాందోళనలువ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. తాగునీటికే కాదు కోట్లాది ఎకరాలకు సరిపోయే వేలాదిటిఎంసిల సాగునీరుయేటా సముద్రం పాలవుతున్నది. పాలకులు ఆకోణంలో ఆలోచించి గుక్కెడుస్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

విధానం అమలు కోసం యంత్రాంగం ఉంటుంది కాని, యంత్రాంగం కోసం విధానం ఉండదు.



లెనిన్

ఏ పాలనా విధానమైతే ప్రజల నిత్యజీవితంలో అతి తక్కువగా జోక్యం చేసుకుంటుందో అదే ఉత్తమ ప్రభుత్వం.



జెరిమి బెంథామ్

## ప్రజావాక్కు



### ఆర్థిక భారంగా గ్యాస్ ధరలు

ప్రస్తుత రోజుల్లో పెరిగిన నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పూర్వకాలంలో కట్టెలపొయ్యిపై వంటలు చేసుకునే రోజులు మళ్లీ పునరావృతం కానున్నాయి. గృహిణులు వంట చేయడంకోసం ఉపయోగించే వంట గ్యాస్ ధరలు గతంలో 2014కు ముందు ధరలు నేటి ధరలకు డబుల్ కాదు, త్రిబుల్ రేట్లుపెరిగినాయి. కేంద్రప్రభుత్వం గత 8సంవత్సరాల కాలంలో 13 విడతలుగా గ్యాస్ రేట్లు పెంచుతూనేపోతుంది. కానీ తగ్గించడం లేదు. 2014లో 410 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరనేడు 1155రూపాయలకు చేరింది. అదే వ్యాపార రంగాలలోహోటల్స్ ఇతరవినియోగదారులకు 2014లో 752 రూపాయలకు లభించిన గ్యాస్ సిలిండర్ ధర నేడు 2325 రూపాయలుగా చేరింది. దీనితో కుటుంబ భారం, బాధ్యతలను నిర్వహిస్తున్న నిర్వాహకులైన కుటుంబ పెద్దలకు మరింత ఆర్థికభారంగా మారింది. కూడు లేనిదే పూట గడవని పరిస్థితి. నెలవారి కుటుంబ ఆదాయ వ్యాయాల్లో ఎక్కువ శాతం గ్యాస్ ధరలకు ఖర్చు చేయవలసి వస్తుంది. కనుక కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో ఉన్న కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం కోసం గ్యాస్ ధరలు తగ్గించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### చంద్రబాబుకి మీరు అండగా ఉన్నారా?

రాహుల్‌గాంధీ విషయంలో చంద్రబాబు స్పందించాలని సీనియర్ కాంగ్రెస్ నేత కెవిపి రామచంద్రరావు కోరుతున్నారు. ఆయన అలా కోరడంలో తప్పులేదు. మరి రాష్ట్ర శాసనసభలో చంద్రబాబుపై అధికారపక్షం దుర్మార్గంగా ప్రవరిస్తే ఈ కెవిపి గారు స్పందించలేదే? రాష్ట్రంలో కేంద్రంలో కంటే అప్రజాస్వామిక పాలన కొనసాగుతుంటే కెవిపిగారికి కనపడడం లేదా? ప్రేరాత్మకారణంగా మాట్లాడలేకపోతున్నారా?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను సంరక్షించాలి

చాలా ప్రాంతాల్లో చారిత్రక కట్టడాలు ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. చారిత్రక కట్టడాలను సంరక్షించి, వాటిని సందర్శకులు వచ్చి చూసే విధంగా తీర్చిదిద్దితే వాటికి పర్యాటక శోభ వస్తుంది. అలాగేసందర్శకులు రావడంవల్ల ప్రభుత్వానికిఆదాయం కూడా వస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యపు ధోరణి వదిలి చారిత్రక కట్టడాలను సంరక్షించుటకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. చారిత్రక కట్టడాలు మరుగునపడకుండా సంరక్షిస్తే హర్షించదగ్గ విషయం అవుతుంది.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

### సంక్షేమ పథకాల మాటేమిటి?

రాష్ట్రంలో గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు తాము తెలుగు దేశంపార్టీకి ఓటువేస్తామంటే, అధికారపార్టీ నేతలు తెలుగుదేశం పార్టీకి ఓటేస్తే సంక్షేమ పథకాలుఆగిపోతాయని బెదిరిస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో అమలు పరిచిన అనేక సంక్షేమ పథకాలను వైకాపాప్రభుత్వం రద్దుచేసిన వైనం ప్రజలకు తెలియనిదికాదు. అన్ని క్యాంటీన్లు, రంజాన్‌తోపాటు, క్రిస్మస్, సంక్రాంతి పండుగ కానుక పథకం రద్దు చేశారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలకు రకరకాల ఆంక్షలు పెట్టి భారీగా కోతపెట్టారు. పాదయాత్రలో ఎన్నికల వాగ్దాన పత్రంలో ఇచ్చిన హామీలు ఏవీ సరిగ్గా అమలు జరగలేదు. అంతేకాకుండా వైకాపా ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరిపై పన్నుల భారం భారీగా పెంచారు. రోడ్ల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా గాలికి వదిలేశారు. ముఖ్యమంత్రి సభలకు ఎంతోప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### నేటి విద్యార్థి

పరీక్షలకోసం ఎలాచదవాలి, చదివింది ఎలా గుర్తుపెట్టుకోవాలి, పరీక్ష హాల్లోకి వెళ్లాక ఏంచేయాలి. ఏంచేస్తే పరీక్ష బాగా రాయగలుగుతాం, ఇంకాఅనేక విషయాలపై విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి ఎన్నోసంస్థలు ఉన్నాయి. వాటి ద్వారా వారికి విలువైనసూచనలు, సలహాలు అందుతుంటాయి. ప్రధాని నరేంద్ర మోడీకూడా విద్యార్థుల కోసంపరీక్షాపే చర్చ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు ఎదురయ్యే ఒత్తిళ్లు, వేధింపుల గురించి తెలుసుకుంటూ వాటి నుంచి ఎలా బయటపడాలో చెబుతుంటారు. మంచి చదువుతో ఉన్నత స్థితికి చేరుకుని జీవితాలను అందంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచిస్తుంటారు. అయితే ఇవన్నీ చెవిటి వాని ముందు శంఖం ఊదినట్టే అవుతున్నాయి. నేటి విద్యార్థులు చిన్న విషయాలను కూడా సీరియస్‌గా తీసుకుంటున్నారు. తమ జీవితాలను అర్థాంతరంగా ముగించుకుంటున్నారు.

-విరాగి, హైదరాబాద్

### పరిహారం ఏది?

రాష్ట్రంలో పిడుగుపాట్లకు అనేక మంది గ్రామీణ పేదలు ప్రాణాలుకోల్పోతున్నారు. గతంలో ముందస్తు హెచ్చరికలు ఉండేవి. ప్రస్తుతం అటువంటి హెచ్చరికలు జారీ చేయకపోవడంతో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నష్టపోయిన వారి కుటుంబాలకు కనీసం ఆర్థిక సాయం కూడా అందించకపోవడం శోచనీయం. పాలకుల్లో మానవతా కోణం ఏలకపోవడం దురదృష్టకరం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఇ-ఓటింగ్ సురక్షితమేనా?

ఇవిఎం సమస్యనధిగమించడానికి వివిప్యాట్‌లనమర్చినట్లుగా సమర్థవంతమైన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, హ్యాకింగ్‌కు ఆస్కారం లేని బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్‌లను వాడటం ద్వారా ఓటును సురక్షితంగా ప్రసారం చేసి భద్రపరచవచ్చు. కార్పొరేట్ కంపెనీలు ఈ-ఓటింగ్ ద్వారా షేర్ హోల్డర్ల అనుమతి తీసుకోవడం ఎప్పటి నుండోఉంది. అందువల్ల 2024 సాధారణ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా సర్వీసు ఓటర్లు విదేశాల్లో ఉన్న ఓటర్లు, వికలాంగులు, వృద్ధులు, డ్యూటీలో ఉండే ఉద్యోగులకు ఇ-ఓటింగ్ అవకాశం కల్పించాలి. ఫలితాలను పరిశీలించి తదుపరి రాష్ట్రాల ఎన్నికలలో ఆన్‌లైన్ ఓటింగ్ అమలు చేయాలి. మానవ జీవన విధానంలో అన్ని పార్శ్వాలలో వాడుతున్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటింగ్‌లో ఎందుకు వాడకూడదు.



తండ ప్రభాకర్ గౌడ్

ఇంటర్నెట్ యుగంలో ఇంటి నుండే సమస్తాన్ని చక్కబెడుతున్న ప్రజలు కరోనా పుణ్యమా అని ఆన్‌లైన్ వినియోగాన్ని సులభంగా ఔపోసన పడుతున్నారు. సోషల్ మీడియాలో సందేశాలు పంపడం, యుపిఐ, నెట్ బ్యాంకింగ్ వినియోగం, ఆన్‌లైన్ కొనుగోలు, చెల్లింపులు, ఉద్యోగ, పోటీపరీక్షల దరఖాస్తులు నింపడం తదితర ఆన్‌లైన్ సేవల వినియోగంలో బాలల నుండి పెద్దల వరకు అందరు నైపుణ్యం సంపాదిస్తున్నారు. మరోవైపు ప్రతీరంగంలో టెక్నాలజీ వినియోగం పెరిగి కృత్రిమ మేథా, మిషీన్ లెర్నింగ్ రోబోటిక్స్, బ్లాక్‌చెయిన్, క్రిప్టోకరెన్సీ, డిజిటల్ రూపీ దిశగా దేశం అడుగులేస్తున్నా, చంద్రయాన్, మంగళ్‌యాన్ మిషన్‌లు పంపుతున్న నేటి ఆధునిక కాలంలో కూడా ఇంకా కాలంచెల్లిన పేపర్ బ్యాలెట్, ఇవిఎంలను ఎన్నికలలో వినియోగిస్తున్న విధానం విమర్శలకు దారి తీస్తున్నది. రాజకీయ పార్టీల సంప్రదాయం ఆలోచనా విధానాన్ని సమర్థిస్తున్నట్లుగా భారత ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ లేదా ఇంటర్నెట్ ఓటింగ్ ప్రవేశపెట్టడంలో నిష్క్రియాపరంగా వ్యవహరిస్తున్నది. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక తిరుగులేని ఆయుధం. ప్రాచీన గ్రీసులో 'ఒస్ట్రాకా' అనే విరిగిన కుండ పెంకల మీద పేర్లు రాసి ప్రజలు ఓటు వేసి ప్రతినిధులను ఎంపిక చేసేవారు. ఇటలీలోని వెనీస్‌లో బ్యాలెట్ అనే నలుపు, తెలుపు బంతుల ద్వారా పాలకులను ఎన్నుకునేవారు. సా.శ.920 నాటికి తమిళనాడులో గ్రామ అసెంబ్లీ ఎన్నికలలో 'తాటి ఆకుల'పై పేర్లురాసి కుండలో వేసి ఎన్నుకునే పద్ధతి ఉండేది. ఆధునిక కాలంలోని 167 ప్రజాస్వామ్య మిగిలిన 147 దేశాలలో పేపర్ బ్యాలెట్‌లను వినియోగిస్తున్నారు. ఇవిఎంలను 1982 కేరళలోని ఉత్తర పరవూరు నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగాను, 2003లో అన్ని రాష్ట్రాల ఎన్నికలు, 2004లో లోక్‌సభ ఎన్నికలలో పూర్తిగా ఉపయోగించారు. 2019లో జరిగిన 17వ సాధారణ ఎన్నికలలో 912 మిలియన్ల ఓటర్లలో 67శాతం మంది ఓటర్లే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఇంకా 33శాతం ఓటర్లు ఓటింగ్ ప్రక్రియ పట్ల నిరాసక్తంగా ఉన్నారు. వీరి గైర్హాజరుకు అనేక కారణాలు ఉండవచ్చు. అనారోగ్యం, చేసే పని, పేదరికం, వృద్ధాప్యం, వలసలు, ఆసక్తి లేకపోవడం పోటీలో ఉన్న అభ్యర్థులు నచ్చకపోవటం, రవాణా సదుపాయం లేకపోవడం, గంటల తరబడి క్యూలో నిలబడే ఓపిక లేకపోవడం ఆన్‌లైన్ ఓటింగ్ సదుపాయం, నిర్బంధ ఓటింగ్ లేకపోవడం కూడా కారణం కావచ్చు. ముఖ్యంగా యువత, మధ్య, ఉన్నత తరగతి విద్యావంతులు, ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నారు. అందువల్ల వీరిని ప్రభుత్వ నిర్మాణంలో భాగస్వాములను చేయాలంటే ఉన్న చోటునే ఓటు వేసే ఆన్‌లైన్ విధానం అత్యుత్తమమని చెప్పవచ్చు. ఆన్‌లైన్ ఈ ఓటింగ్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చి 14 దేశాలలో అమలవుతోంది. ఇదిఒక సమర్థవంతమైన ఓటింగ్





విధానం. తమ మొబైల్ లేదా డెస్క్‌టాప్ కంప్యూటర్ ద్వారా ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ చేసుకుని యూజర్ ఐడి, పాస్‌వర్డ్ ద్వారా ఓటు వేయవచ్చు. ఈ వెబ్ ఆధారిత ఓటింగ్ భద్రత, ఖచ్చితత్వం, సమగ్రత, వేగం, గోప్యత ఆడిటబులిటి, ఆక్సెసబిలిటి, తక్కువ ఖర్చు, పర్యావరణ అనుకూలమైంది. మన ఫోన్‌కు వచ్చిన ఎస్ఎంఎస్ లింక్ లేదా ఈ మెయిల్ లింక్‌ను క్లిక్ చేసి నేరుగా ఇంటి నుండే ఓటు వేయవచ్చు. ఓటింగ్ డేకు ముందు వారం రోజుల నుండే ఓటు వేయవచ్చు. ఎన్నిసార్లు అయినా ప్రాధాన్యత మార్చుకోవచ్చు. చివరకు ఓటింగ్ రోజు వీలైతే పోలింగ్ బూత్‌కు వెళ్లి ప్రత్యక్షంగా ఓటు వేయవచ్చు. అప్పుడు ఆన్‌లైన్ ద్వారా వేసిన ఓటు తొలగిపోతుంది. మన ఓటు సరైన అభ్యర్థికే పడిందా లేదా స్క్రీన్‌పై వెరిఫై చేసుకుని ప్రింట్ తీసుకోవచ్చు. 2021 అక్టోబర్‌లో ఖమ్మంలో నిర్వహించిన డ్రైరన్ ఓటింగ్‌లో ఇ-ఓటు యాప్ ద్వారా ఆధార్ మ్యాచింగ్, ఓటరును గుర్తించడం, ఇపిఐసి డేటా బేస్‌తో మ్యాచింగ్‌తో సొంతఫోన్ ఐడినెంబర్ ఆధారంగా ఓటువేసేలా చూశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానాన్ని 2007 నుండి సమర్థవంతంగా ఉపయోగిస్తున్న దేశం ఎస్తోనియా 2007 లో 30,275 మంది అనగా మొత్తం దేశ ఓటర్లలో 3.4 శాతం ఈ దేశంలో ఆన్‌లైన్ ఓటు చేయగా 2011లో 1,40,846 మంది (24.3శాతం), 2015లో 1,76,491 (30.5శాతం) 2019లో 2,47,232 (43.8శాతం) ఈ దేశంలో ఆన్‌లైన్ ఓటు వేశారు. యూరోపియన్ యూనియన్ పార్లమెంటు ఎన్నికలు కెనడా మున్సిపల్ ఎన్నికలు, యుఎస్ఎ, ఫ్రాన్స్‌లలో పార్టీ అభ్యర్థుల ఎంపిక ఎన్నికలు ఈ పద్ధతిలో జరుగుతున్నాయి. ఇ-ఓటింగ్ విధానంలోని భద్రతను చాలామంది ప్రశ్నిస్తున్నారు. పెగాసస్ లాంటి స్పై సాఫ్ట్‌వేర్లు, హ్యాకర్లు, ఆన్‌లైన్ మోసాలు, పెరిగిన నేటి కాలంలో సర్వర్‌ల్లో మాల్‌వేర్‌ను చొప్పించి ఓటును మార్చవచ్చునని, మొత్తం ఫలితాల డేటాను తారుమారు చేయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఓటు ప్రసారం లేని ఇవిఎంలను నమ్మక యుకె, జర్మనీ తదితర దేశాలు నిలిపివేశాయి. అందువల్ల ట్యాంపరింగ్‌కు అవకాశం ఉండే ఇంటర్నెట్ ఓటింగ్‌ను నమ్మలేమని కొందరు వాదిస్తున్నారు. పైగా అధిక ఖర్చు, ఎక్కువ సర్వర్లు, స్మార్ట్‌ఫోన్ లేని వారు ఉపయోగించుకోలేకపోవడం వల్ల డిజిటల్ డివైడ్ పెరిగే అవకాశం, హ్యాకింగ్‌ను గుర్తించలేకపోవడం, తదితర కారణాల వల్ల ఈ విధానం సురక్షితం కాదని కొందరు వాదిస్తున్నారు. నూతన టెక్నాలజీని వినియోగించే క్రమంలో అపోహలు, ఇబ్బందులు రావడం సహజమే. ఇవిఎం సమస్యనధిగమించడానికి వివిప్యాట్‌లనమర్చినట్లుగా సమర్థవంతమైన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, హ్యాకింగ్‌కు ఆస్కారం లేని బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్‌లను వాడటం ద్వారా ఓటును సురక్షితంగా ప్రసారం చేసి భద్రపరచవచ్చు. కార్పొరేట్ కంపెనీలు ఈ-ఓటింగ్ ద్వారా షేర్ హోల్డర్ల అనుమతి తీసుకోవడం ఎప్పటి నుండోఉంది. అందువల్ల 2024 సాధారణ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా సర్వీసు ఓటర్లు విదేశాల్లో ఉన్న ఓటర్లు, వికలాంగులు, వృద్ధులు, డ్యూటీలో ఉండే ఉద్యోగులకు ఇ-ఓటింగ్ అవకాశం కల్పించాలి. ఫలితాలను పరిశీలించి తదుపరి రాష్ట్రాల ఎన్నికలలో ఆన్‌లైన్ ఓటింగ్ అమలు చేయాలి. మానవ జీవన విధానంలో అన్ని పార్శ్వాలలో వాడుతున్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటింగ్‌లో ఎందుకు వాడకూడదు. ●

# న్యాయం-నైతికత సమతూకంలో ఉండవు!



రావులపాటి సీతారాంరావు

'పప్పు' అని రాజకీయులూ, ఛానెళ్లు సరదాగానో, రాజకీయంగానో ఒక వ్యక్తిని పేరుతోసహా బహిర్గతం చేస్తూ ఎగతాళి చేసినా, గల్లీ గల్లీమే చోర్ హై అన్న నినాదంతో 'రాజీవ్ గాంధీ చోర్ హై' అని బోఫోర్స్ కుంభకోణం తర్వాత ఎన్నో సంవత్సరాలు పరువు నడిబజార్లో తీసి ఉతికిపాతరేసినా, ఇన్ని సంవత్సరాలూ ఎవరూ పట్టించుకోకపోవడం ఈ దేశ రాజకీయ విజ్ఞతకూ, పరిపక్వతకూ (ప్రజాస్వామ్యంలో సహనమే కావల్సింది అని అనుకోవడం వల్ల) గీటురాళ్లుగా, బాధితులు కాకపోయినా, విజ్ఞులు, మేధావులూ భావించారు. నైతికత చట్టపరిధిలో ఈ అంశాలు వస్తాయా రావా అని ఎవరూ ఆలోచించలేదు. 2013 సంవత్సరంలో నేరపూరిత పరువు నష్టం (క్రిమినల్ డిఫేమేషన్) సెక్షను కింద ఏ శిక్ష విధించాలన్నా చట్టం కానీ, ఉన్నత న్యాయవ్యవస్థ విశ్లేషణలు కానీ, రాహుల్‌గాంధీ లాంటి అపరిపక్వ రాజకీయ నాయకుడు, మూడు నెలలు ఆ చట్టంలోని శిక్షల అమలుకు వ్యవధి ఇవ్వాలన్న ఆర్డినెన్సు కాగితాలను చింపిపారేస్తే 'జోక్'గా తీసుకొని చట్టం చట్రంలో ప్రతిదీ ఇమిడ్చేముందు, కాస్తఆలోచన అవసరం సుమా అనే అనుకున్నారు. ఎన్నికల ప్రచార సందర్భంలో మాట పొదుపులేని వ్యక్తులను ఈ చట్టం ద్వారా కోలుకోలేని దెబ్బతీయొచ్చని ఎవరూ అనుకోలేదు కూడా. ఆ అందరి దొంగల పేర్లలో మోడీ ఎందుకుండబ్బా అన్నమాట చట్టపరిధిలోని పరువు నష్టం కేసుల్లో నేరంగా పరిగణించబడ్డ సెక్షన్ల కింద వస్తుంది కాబట్టి ఉన్నత న్యాయస్థానం అలాంటి శిక్షపడ్డ రాజకీయ నాయకులు శాసనాలు చేసే సభల్లో సభ్యులవుతే వెంటనే చట్టసభ నుంచి బహిష్కరణకు అర్హులు అని స్పష్టమైన విశ్లేషణ ద్వారా తీర్పు ఇవ్వటంతో ఎప్పుడో ఎలక్షన్ల ప్రచారంలో నోరుజారిన రాహుల్‌కు అత్యవసరంగా ఆ తీర్పు వర్తించబడింది. చట్టాన్ని పాటించే ఎవరైనా ఈ చర్యను తప్పుపట్టలేరు. తప్పు పట్టకూడదు కూడా! రాహుల్ గాంధీ అప్పీలుకు వెళ్లకుండా, స్టే తెచ్చుకోకుండా ఉంటే రెండేళ్ల జైలు శిక్షతోపాటు ఎనిమిదేళ్లు చట్టసభల్లో ప్రవేశార్హత కోల్పోయినట్లే! ఇలాంటి శిక్షలు ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రశ్నల మాటఅటుంచి న్యాయపరమైన ప్రశ్నలను లేవనెత్తుతాయి. ఐపిసిలోని 499 సెక్షను ప్రకారం పరువు కోల్పోయిన వారు గుర్తించబడాలి. వ్యక్తిపరంగా గుర్తింపబడ్డా ఎంతవరకు కేసు వేసిన వ్యక్తి ఆ మాటల ద్వారా వ్యక్తిగతంగా హానీ, పరువు నష్టం తనకు కలిగిందో స్పష్టంగా నిరూపించుకోవాలి. ఆ స్పష్టమైన అవగాహన కోర్టు తీర్పులో ఉటంకించిందో లేదో ఇంకా బయటకు రాలేదు. కేసు నమోదు చేసిన బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ కూడా ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇది ప్రైవేట్ కేసు కూడా. గవర్నమెంటుకు ఏమీ సంబంధం లేదు. కానీ చట్టపరిధిలో ఉన్న అంశం కాబట్టి లోక్‌సభస్పీకర్ సత్వర నిర్ణయం తీసుకున్నారు. ఆ విధంగా తీసుకోకూడదని ఎవరూ తప్పుపట్టే ఆస్కారం లేదు కూడా. రాజకీయ వ్యంగ్యాస్త్రాలూ, శృతిమించిన తిట్లూ, వ్యక్తిగత దూషణలను నిత్యం అనుభవిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో రాహుల్‌కు పడ్డ రెండేళ్ల శిక్ష ఎన్నో ఆలోచనలను రేకెత్తిస్తున్నది. ఇంతపెద్ద శిక్ష 2013లోనే కోర్టు తీర్పుగా వెలువడినట్లయితే ఇప్పుడు వెల్లువలా వస్తున్న విమర్శల ధోరణి అప్పుడు ఉండకపోయేదేమో! రాహుల్ పాద యాత్ర తర్వాత పార్లమెంటులో అదానీ విషయం ప్రకంపనలు సృష్టిస్తున్న తరుణంలో, దాదాపు ఎన్నికల ముందు రాహుల్ పప్పును కఠినాకృతిగా మార్చి వ్యవహరిస్తున్నారనే రాజకీయ వాదనలు ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నప్పుడు సమంజసమా అని నైతికతను 'బెరా మీటర్'గా భావించి కొలుస్తున్నప్పుడు సహజం గానే ఈ అంశం ప్రాచుర్యతను రోజురోజుకూ సమకూర్చుకుం టున్నది. జడ్జిమెంట్ న్యాయాన్యాయాలు ప్రస్తుతం విశ్లేషించడం సమంజసం కాదేమో! శిక్షా కాలం కూడా హెచ్చుగా ఉందన్న వాదన కూడా వినబడుతున్నది. ప్రస్తుతం స్టే తెచ్చుకుంటేనే రాహుల్‌కు రాజకీయంగా ఎక్కువ హాని జరగదు. శిక్షాకాలంపై స్టే వస్తేనే రాహుల్‌కు ఉపయోగకారిగా ఉంటుంది. అవినీతి లాంటి నేరాల్లో రాజకీయాలు నేరమయినప్పుడు శిక్షలు పడితేనే ప్రజాస్వామ్యపాలన కుదుటపడే అవకాశం ఉంది. అంతేగాని ఇలాంటి ఒకటి, అరా పరువునష్టం కేసుల్లో శిక్షలు రాజకీయ జీవితాలకు తెరవేస్తాయే తప్ప ఎంతవరకు అసలు సమస్యలకు చరమగీతం పాడగలవు. ఏకుగా లెక్కింపబడ్డ నాయకుడు మేకుగా మారి మొదటికే మోసం తెస్తాడేమోనన్న భయంతో ఈ పరిణామం సంభవించిందా అన్న ఆలోచన కూడా కొందరిలో ఉంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో నేరపూరిత పరువు నష్టం కేసులు మితిమీరితే భావస్వాతంత్ర్య ప్రకటనలు గానీ, స్వేచ్ఛాపూరిత విమర్శలు కానీ కనుమరగయ్యే అవకాశం ఉంది. నైతికతా, న్యాయమూ కొలవడానికి ఒకే తూనికరాళ్లను ఉపయోగించడం కష్టం. చట్టపరిధులూ నైతిక విలువలూ సమంగా గిరిగీసి నట్లు ఎప్పుడూఉండవు. చట్టం, ధర్మంకోసం సమాజానికి కంచెగా ఏర్పర్చబడింది. న్యాయం పేరుతో ధర్మాన్ని అధిగమించే కంచె ఏర్పరుస్తే నట్లు బిగించిన మనిషి రూపం రోబోలా వ్యవహరించే ప్రమాదం ఉంది. ●



రాహుల్‌గాంధీ

# చైనా రహస్యసమాచార సేకరణను అడ్డుకోవాలి!

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

చైనా తన సాంకేతిక సమాచార ఆధిపత్యంలో భాగంగా నూతన పద్ధతులైన బెలూన్లు, ప్రత్యేక విమానాలు, ఓడలు ఆయా ప్రదేశాలలో నిలిపి అణుఇంధన, ఆయుధాలు, పరికరాలను సేకరించడానికి ప్రయత్నించుతుంది. ఫిబ్రవరిలో అమెరికా పసిఫిక్ సముద్రాలలోని సమాచార సేకరణ కోసం బలమైన బెలూన్లను పంపగా వాటిని అమెరికా సరిహద్దులలో కూల్చివేసింది. అదే రీతిలో గతవారంలో కెనడా భూభాగంపై సంచరించుతున్న బెలూన్స్ కూడా అమెరికాలోని నాసా శాస్త్రవేత్తలు కూల్చివేశారు. అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ వారి వద్దనున్న మిస్సైళ్లు, అణు ఆయుధ పరికరాలను సేకరించి తన ఆధిపత్యాన్ని కూడా ఛాలెంజ్ చేయడానికి ప్రయత్నించుతున్నది. దక్షిణ పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో చైనా తనఆధిపత్యాన్ని నెలకొల్పుటకు ప్రయత్నించడమేకాక తైవాన్, మంగోలియా, సెంట్‌విలియం ఐలాండ్, హాంకాంగ్ కూడా తనదేనని చైనా వాదించడంలో అమెరికా డ్రోనులను ఉపయోగించి ఉపగ్రహసహాయం ద్వారా చైనా కార్యకలాపాలను నియంత్రించింది. నియంత్రిస్తుంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధంలో చైనా రష్యాకు మద్దతునిస్తూ రష్యా ఆయుధాలను సరఫరా చేయుచు ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆగకుండా ప్రోత్సహిస్తుందని అమెరికా చైనాను అనుమానిస్తుంది. అమెరికాను అధిగమించి చైనా తన ఆధిపత్యాన్ని సాంకేతిక రంగాలలో తనకంటూ ఒక గుర్తింపు కోసం ఆరాటపడుతుంది. ఈ నేపథ్యంలో అమెరికా నియంత్రణలోనున్న ఆసియా, ఆగ్నేసియా దేశాలు, జపాన్, ఆస్ట్రేలియా భద్రతను కూడా చైనా ప్రశ్నించుతుంది. దక్షిణాసియా దేశాలలో శ్రీలంక తీర ప్రాంతంలో చైనా అత్యధిక అధునాతన సామాగ్రి కలిగిన పరిశోధన నౌకను నిలిపి మొత్తం ఇండియాలోని దక్షిణాసియా దేశాలలోని సైనిక స్థావరాలు, ఆయుధ పరికరాల నిలుపుదల లాంటి సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తుంది. ఆ దుందుడుకు చర్యకు చైనా పాల్పడడంతో ఇండియా అప్రమత్తమయింది. చైనా వద్ద సమాచార నౌకను నిలుపవద్దని శ్రీలంకను ఇండియా కోరగా చైనా వద్ద నుండి అప్పులు, నిధులు తీసుకొని శ్రీలంక తిరిగి చెల్లించలేని స్థితిలో చైనా అలాంటి చర్యలకు పాల్పడడాన్ని శ్రీలంక నిరోధించలేక చేతులు ఎత్తేసింది. అప్పుడు మన దేశ విదేశాంగ మంత్రి జయశంకర్ చైనా సమాచార నౌకను శ్రీలంకలో నిలిపి దాని వలన ఇండియా రక్షణకు, భద్రతావలయానికి ముప్పు ఏర్పడుతుందని అనగా చైనా యుద్ధ సమాచార సేకరణ నౌక కేవలం 70 కి.మీ దూరంలోనున్న సమాచారం అందుబాటులోకి వస్తుంది. కనుక ఇండియా భద్రతకు ముప్పు ఏమీలేదని ప్రకటించారు. అదే రీతిలో చైనా బంగ్లాదేశ్‌లోను, బర్మాసరిహద్దులలోను ఇండియాపై సర్వయిలెన్సును, దాని సామర్థ్యాన్ని సేకరించుటకు మిలిటరీ స్థావరాలు ఏర్పరిచింది.



ఇండియా, అమెరికాకు తొత్తుగా వ్యవహరించుతూ చైనాను అమెరికా నియంత్రించుటకు ప్రయత్నంలో సహకరిస్తుందని ఇండియాను అదుపు చేయడానికి పదేపదే ఇండియా, చైనా సరిహద్దులు అయిన 3,600కి.మీ దూరంలో ఏదో ఒక చోట చైనా సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుతుంది. 2019 జులై, 2021, 2022లలో చైనా ఇండియా సరిహద్దులను ఉల్లంఘించుతూ ఇండియా స్వేచ్ఛగా అమెరికా తరపున పనిచేయకుండా ఒత్తిడులను తెస్తుంది. ముఖ్యంగా ఇండియా 2019 ఆగస్టు 5న జమ్మూకాశ్మీరు రాష్ట్రాన్ని విభజించి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించడం, కాశ్మీర్, లడక్, చైనా తూర్పులడక్ ప్రాంతంలో నిర్మానుష్య మంచు పర్వతాలతో కూడిన సరిహద్దులను ఉల్లంఘించి తూర్పులడక్‌లో భూభాగాన్ని తమదేనని చైనా వాదిస్తూ ఉల్లంఘనలకు పాల్పడుతుంది. ఈ విషయంపై చైనా ఇండియా మిలిటరీ డిప్యూటీ జనరల్స్ మధ్య గత మూడు సంవత్సరాలలో 16 సార్లు సంభాషణలు జరిగాయి. కాని ఒక పరిష్కారం కుదరలేదు. ఇంతలో చైనా ప్రధాని జిన్‌పింగ్ మూడోసారి ప్రధానిగా చైనాకు ఎన్నికయినందున క్రోని కేపిటలిజమ్ పోకడలు, విస్తరణ విధానం, రెండో అగ్రరాజ్య దేశంగా ఎదగాలని కోరికతో చైనా ఎవరిని లెక్క చేయడం లేదు. విచ్చలవిడిగా సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యురాలిగా ప్రతి అంశం తమ దేశానికి లాభకరంగా లేకపోవడంతో వీటో అధికారాలను ఉపయోగించి అమెరికాకు సవాళ్లను విసురుతుంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధం వలన ఐరోపాకు చైనా ఉత్పత్తుల ఎగుమతులు ఆగిపోయాయి. అదే రీతిలో ఇండియా, చైనా వస్తువులను నిషేధించింది. ఇండియా, చైనా వ్యాపార లావాదేవీలు నిలిచిపోయాయి. రెండు దేశాలు ట్రేడ్ డిపిసిట్ తరుగుదలను ఎదుర్కొంటున్నాయి. ఎందుకోమరి ఇండియా ప్రధాని చైనాపట్ల చాలా పాజిటివ్‌గా వ్యవహరించుతున్నారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోడీని ఆహ్వానించి ఎగుమతుల దిగుమతుల వ్యవహారంలో సానుకూలతను కనపరిచారు. ఇప్పుడు కూడా అదే వైఖరిని అమలుపరుస్తున్నారు. చైనా నార్త్ అమెరికా కెనడా, బ్రెజిల్ దేశాలపైకి కూడా రహస్యసమాచార సేకరణ బెలూన్లను, డ్రోన్లను పంపించి వారి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానమెంతో సమాచారాన్ని సేకరిస్తున్నది. కేవలం అమెరికా దేశాలే కాకుండా ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల నుండి కూడా సాంకేతిక రక్షణశాఖ సమాచారాలను సేకరించి, క్రోడీకరించుతూ చైనా తన ఆధిపత్యాన్ని నెలకొల్పాలనే విశ్వప్రయత్నంతో ముందుకు నడుస్తుంది. ఆఫ్రికా ఖండ దేశాలలో ముఖ్యంగా పేద దేశాలు కెన్యా, లాటిలియ, ఇతియోపియా లాంటి దేశాలకు అప్పులు ఇచ్చి ఆ ప్రాంతంలో చైనాకు అప్పు తీర్చలేక కొంత భూభాగం ఇచ్చి చైనాను సంతృప్తిపరచుతున్నాయి. అదే రీతిలో అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దులను కాపాడుకోలేని స్థితిలో పాకిస్థాన్ నౌకాస్థావరం వద్ద సైనిక శిబిరాన్ని నిర్మించుటకు వెసులుబాటు కల్పించింది. అఫ్ఘనిస్థాన్ ఉగ్రవాద గ్రూపు అయి తాలిబన్లకు నిధులు సేకరించి ఇచ్చుటకు చైనా పూర్తి సహకారాన్ని అందించుతుంది. ఇండియా మరోవైపు అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదాన్ని అంతం చేయాలని పిలుపునిచ్చాయి. ఇందుకు ఉగ్రవాద ముప్పును అధిగమించుటకు ఇండియా అమెరికాతో కలిసి పనిచేస్తుంది. ఏ అంతర్జాతీయ సమావేశంలోనైనా ఇండియా అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని అణచివేయాలని ప్రతిపాదించుతుంటే చైనా, పాక్‌లు ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నాయి. ●

## నువ్వొస్తానన్నా
# వద్దులే బాబూ.!



అల్లవరం, మార్చి 29, ప్రభాతవార్త: పార్టీలో పదవులు అనుభవించి, పార్టీ ద్వారా లబ్ధిపొంది ఆతరువాత తెప్పదాటాక తగలబెట్టిన చందంగా వ్యవహరించిన ఏనాయకుడైనా పార్టీని వదిలి మరళా పార్టీలోకి వస్తామంటే చేర్చుకునే పరిస్థితి ఉండదని పలువురు టీడీపీ నాయకులు బహిరంగంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నారు. బుధవారం వార్త దినపత్రిక వెలువరించిన 'నేనొస్తానంటే.. నన్నొద్దంటారా..!' కథనానికి అనూహ్య స్పందన లభించింది.

తరువాయి 8లో..



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## విజయవంతంగా ముగిసిన
# సారెక్స్-2023






కాకినాడ, సిటి,మార్చి 29,( ప్రభాతవార్త) : కాకినాడ సముద్రపు ఒడ్డు నుంచి 20 కి.మీ. దూరంలో నిర్వహించిన ఇండియన్ కోస్ట్‌గార్డ్-రీజనల్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఎక్సర్‌సైజ్ (సారెక్స్-2023) విజయవంతమైనట్లు కాకినాడ కోస్ట్‌గార్డ్ స్టేషన్ కమాండెంట్ టీఆర్‌కే రావు తెలిపారు. బుధవారం ఇండియన్ కోస్ట్‌గార్డ్-కాకినాడ స్టేషన్ ఆధ్వర్యంలో సముద్రంలో విపత్తు స్పందన, నిర్వహణపై మాక్ డ్రిల్ నిర్వహించారు. చమురు నౌకలో అగ్ని ప్రమాదం సంభవించగా.. మంటలను అదుపులోకి తెచ్చి, నౌక సిబ్బందిని, ఇతర ప్రయాణికులను రక్షించేందుకు కోస్ట్‌గార్డ్ చూపిన ధైర్యసాహసాలు, శక్తిసామర్థ్యాలకు ఈ మాక్ డ్రిల్ ప్రతిబింబంగా చూపించారు. సముద్రంలో నౌకలలో జరిగే పలు ప్రమాదాలను ఎలా నివారించాలో మాక్ డ్రిల్ ద్వారా ప్రదర్శించారు.

- తరువాయి 6లో..

## జర్నలిజంలో డిప్లమా కోర్స్
# నోటిఫికేషన్..

- రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో విడుదల చేయనున్న సమాచార శాఖ మంత్రి వేణు



రాజమహేంద్రవరం బ్యూరో మార్చి 29, ప్రభాతవార్త:

ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు ప్రారంభించ తలపెట్టిన "జర్నలిజం లో డిప్లమో కోర్సు" నోటిఫికేషన్ విడుదల కార్యక్రమాన్ని ఈ నెల 31న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో నిర్వహించనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ సెక్రటరీ సి. రాఘవాచారి, రాజమహేంద్రవరం డి.ఐ.పి.ఆర్.ఓ మామిడిపల్లి బాల గంగాధర తిలక్, డి.పి.ఆర్.ఓ లు సి.హెచ్ శ్రీనివాసరావు, ఐ.కాశయ్య లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ, వెనుకబడిన తరగతుల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ ముఖ్య అతిథి గా పాల్గొని నోటిఫికేషన్ ను విడుదల చేస్తారని వారు పేర్కొన్నారు. సభకు సి. రాఘవాచారి ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడెమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మండెల శ్రీరామ మూర్తి, రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుడుపూడి పార్ధ సారధి గౌరవ అతిధులుగా పాల్గొంటారని వారు తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ జర్నలిస్టులు ఈ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా బాల గంగాధర తిలక్ విజ్ఞప్తి చేశారు.

## కౌన్సిల్ సాక్షిగా బహిర్గతమైన
# వైసీపీ విభేదాలు

- గంట సేపు సమావేశం వాయిదా
- అధికార పక్ష సభ్యులు తీరు పై పోడియం చుట్టు ముట్టిన ప్రతిపక్ష సభ్యులు

కోనసీమ బ్యూరో, మార్చి 29, ప్రభాత వార్త: అమలాపురం మున్సిపల్ సాధారణ సమావేశంలో బుధవారం రస బస గా సాగింది. మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి పై పాలకపక్ష సభ్యులు తిరుగుబాటు ప్రతిపక్ష సభ్యులకు సైతం షాక్ కు గురి చేసింది.ఒక్కసారి గా పాలక పక్ష సభ్యులు వాకౌట్ చేయడంతో సమావేశం గంట సేపు వాయిదా పడింది. వివరాలోకి వెళితే మున్సిపల్ సమావేశం చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి

- తరువాయి 6లో..






## నిరుద్యోగ యువత పేరుతో 370 కోట్ల రూపాయల
# స్కాం

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజమహేంద్రవరం బ్యూరో మార్చి 29 ప్రభాతవార్త : నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ పేరుతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 370 కోట్లు స్కాంకు పాల్పడినట్లు

- మిగతా 6 లో..

## యానాం లోని పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన
# ఎమ్మెల్యే గొల్లపల్లి



యానాం మార్చి 29,ప్రభాత వార్త: యానాం నియోజకవర్గం యానాంలోని పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. బుధవారం పుదుచ్చేరి అసెంబ్లీ సమావేశాల్లో ఆయన ప్రశ్నోత్తరాల సమయంలో వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. విద్యాశాఖలో తక్కువ వేతనాలతో పనిచేస్తున్న పారాటీచర్ల వేతనాలు పెంచేవిధంగా ఆదేశాలివ్వాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడీ హెల్పర్లను తొలిదశలో 3నెలల కాలానికి ఆ తర్వాత ఏడాది కాలానికి నియమిస్తున్నారని ఆవిధంగా

- తరువాయి 6లో..

# ఆ అజ్ఞాత ఇంటిదొంగ ఎవరు.?




- అసలు నిందితుడు సెలవులో ఉండగా రూ.40 లక్షలు స్వాహా..
- డివిజన్ ఆఫీస్ కేంద్రంగా లూటీకి ప్లాన్.?
- రెండో రోజు కొనసాగిన సీబీఐ దర్యాప్తు
- ప్రధాన నిందితుడు చింతకింద సతీష్‌ను సుధీర్ఘ విచారణ

కోనసీమ బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త :

అమలాపురం సబ్ డివిజన్ తంతితపాలా కార్యాలయ పరిధిలో రూ.1.20 కోట్లు గోల్‌మాల్‌పై సీబీఐ అధికారులు తమ దర్యాప్తును మరింత వేగవంతం చేశారు. సస్పెండ్ అయిన ఇద్దరు మహిళా పోస్టల్ అసిస్టెంట్లు మహాలక్ష్మి, మంగతాయారులను మంగళవారం సుధీర్ఘంగా విచారించిన ఇద్దరు సీబీఐ అధికారుల బృందం బుధవారం ప్రధాన నిందితుడు చింతకింది వెంకటసతీష్, మొదటి రోజు విచారణ ఎదుర్కొన్న పోస్టల్ అసిస్టెంట్ మహాలక్ష్మిలను సుధీర్ఘంగా విచారించారు. అయితే ఈదర్యాప్తులో అనేక కొత్తవిషయాలు వెల్లడవుతున్నట్లు తెలుస్తోండగా ఇంతకీ ప్రధాన నిందితుడు చింతకింది వెంకటసతీష్ సెలవులో ఉండగా అమలాపురం సబ్ డివిజన్ పోస్టల్ కార్యాలయంలో రూ.40 లక్షలు ఎలా లూటీ అయ్యాయో అన్నప్రశ్న సర్వత్రా ఉత్పన్నమవుతోంది.. అంటే ప్రధాన కార్యాలయంలో ప్రధాన నిందితుడు లేనప్పుడు లాగిన్‌లోనుంచి గల్లంత్కెన సొమ్మును బదిలీ చేసిన ఇంటి దొంగ ఎవ్వరన్నదానిపై విచారణ సాగుతున్నట్లు తెలుస్తోంది.

- మిగతా 6 లో..

## విజయవంతంగా ముగిసిన
# సారెక్స్-2023

మాక్ డ్రిల్‌లో ల్లో రిమోట్‌తో పనిచేసే లైఫ్ బోట్లు ఉత్తమ ప్రదర్శన కనబరచాయి. మాక్ డ్రిల్ అనంతరం కమాండెంట్ టీఆర్‌కే రావు మాట్లాడుతూ భారత తీరప్రాంత గస్తీ దళం ప్రారంభం నుంచి అసమాన శక్తిసామర్థ్యాలను ప్రదర్శిస్తూ ప్రపంచంలో అత్యుత్తమ తీరప్రాంత రక్షణ దళాల్లో ఒకటిగా కొనసాగుతోందని తెలిపారు. ప్రమాదవశాత్తు నౌకల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చూసేందుకు కోస్ట్‌గార్డ్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. విపత్తు నిర్వహణలో కీలకమైన సన్నద్ధతను, శక్తిసామర్థ్యాలను పరీక్షించుకునేందుకు ఇలాంటి ఎక్సర్‌సైజ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏటా ప్రాంతీయ ఎక్సర్‌సైజ్‌లు జరుగుతుంటాయని.. అదే విధంగా రెండేళ్లకోసారి అంతర్జాతీయ ఎక్సర్‌సైజ్‌లు జరుగుతున్నట్లు వివరించారు. గతేడాది నిర్వహించిన అంతర్జాతీయ ఎక్సర్‌సైజ్‌లో 22 దేశాలు పాల్గొన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంతో కూడిన రీజనల్ ఎక్సర్‌సైజ్ (సారెక్స్-2023) నిర్వహణ బాధ్యతను కాకినాడ కోస్ట్‌గార్డ్ స్టేషన్‌కు అప్పగించినట్లు వెల్లడించారు. ఈ ఎక్సర్‌సైజ్‌లో ఐసీజీఎస్ సముద్ర పహెరెదార్, ఐసీజీఎస్ విగ్రహ, ఐసీజీఎస్ కనకలత బారువా, ఐసీజీఎస్ ప్రియదర్శిని, చార్లీ 430, చార్లీ 438, చార్లీ 449 నౌకలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదీన నిర్వహించిన వర్క్‌షాప్‌లో రూపొందించిన ప్రణాళికను క్షేత్రస్థాయిలో నిజ వాతావరణంలో అమలుచేసేందుకు బుధవారం ఈ ఎక్సర్‌సైజ్‌ను చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం సహకారం, సమన్వయంతో నిర్వహించిన ఈ ఎక్సర్‌సైజ్ విజయవంతమైందని ఇందుకు ఇండియన్ కోస్ట్ గార్డ్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఓఎన్‌జీసీ, వేదాంత, కేఎస్‌పీఎల్, రిలయన్స్‌లకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కమాండెంట్ టీఆర్‌కే రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీధర్‌రెడ్డి,ఇండియన్ కోస్ట్‌గార్డ్ కాకినాడ స్టేషన్ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సాక్షిగా బహిర్గతమైన
# వైసీపీ విభేదాలు

అధ్యక్షతన ప్రారంభం అయ్యింది. తనకు తెలియకుండానే పనులు పెడుతున్నారని ఇది దారుణం అయిన చర్య అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. దాంతో వైసిపి కౌన్సిల్లో మూకుమ్మడిగా లేచి ఆమెతో వాగ్వాదానికి దిగారు. ఆమె వెనక్కి తగ్గక పోవడంతో ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ కౌన్సిల్ సమావేశ మందిరం నుంచి వాకౌట్ చేశారు.దింతో తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన కౌన్సిలర్లు చైర్మన్ కు బాసటగా నిలుస్తూ, వైసీపీ కౌన్సిలర్ల తీరును ఎండగట్టారు సమావేశం జరిపి తీరాలంటూ పట్టు పట్టి చైర్మన్ పోడియం చుట్టు ముట్టారు. సమావేశాన్ని గంటసేపు వాయిదా వేసి చైర్మన్ ఛాంబర్ లోకి వెళ్లిపోయారు. అయినప్పటికీ ప్రతిపక్ష కౌన్సిలర్ పో డియం చుట్టుముట్టే ఉన్నారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని వారు ద్వాజమెత్తారు.మున్సిపల్ కమిషనర్ వీఐపీ నాయుడు పాలక సభ్యులు తో దౌత్యం చేపట్టి వారిని తిరిగి కౌన్సిల్ హలుకు తీసుకు రావడంతో సమావేశం యాదవిధిగా ప్రారంభం అయ్యింది.

## నిరుద్యోగ యువత పేరుతో
# 370 కోట్ల రూపాయల స్కాం


స్పష్టంగా వెల్లడైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు రాజమహేంద్రవరం స్థానిక సంహిత ఫంక్షన్ హాల్లో బుధవారం విలేకరుల సమావేశంలో రాజా మాట్లాడారు రాష్ట్రంలో స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పేరుతో యువతలో నైపుణ్యాన్ని పెంచుతామని చెప్పి గత తెలుగుదేశం పార్టీ 370 కోట్ల రూపాయలు తమ జేబుల్లో వేసుకుని యువతను మోసం చేసింది అన్నారు ఈ కుంభకోణంలో ప్రజాధనాన్ని అధికార తెలుగుదేశం పార్టీ చంద్రబాబు లూటీ చేశారని ఆరోపించారు. ఒప్పందాలు పేరుతో బోగస్ కంపెనీలు 3300 కోట్లతో పెట్టుబడులు పెడతాయని ప్రభుత్వ వాటాగా 370 కోట్లు పెట్టాలని క్యాబినెట్లో తీర్మానం చేసి జీవో ఇచ్చారన్నారు ఇటీవల జరిగిన లావాదేవీల నేపథ్యంలో ఈ కేసులో ఆధారాలు వెలుగు చూసేయని ఈ కుంభకోణంపై ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్తో సిఐడి విచారణలో వాస్తవాలు బయటపడ్డాయని అన్నారు. బాబు వస్తే జాబు 2000 నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పి ఈ విధంగా యువతను మోసం చేసిన చంద్రబాబును ఉరితీయాలి అన్నారు గత ప్రభుత్వంలో దోచుకోవడమే లక్ష్యంగా పనిచేయడం వల్లే టీడీపీని ప్రజలు 23 సీట్లకే పరిమితం చేశారని దోచేసిన 370 కోట్లు ఎక్కడికి పోయాయో చంద్రబాబు జవాబు చెప్పాలని జక్కంపూడి రాజా డిమాండ్ చేశారు.

## యానాం లోని పలు సమస్యలను ప్రభుత్వం
# దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే గొల్లపల్లి

కాకుండా శాశ్వత ప్రాతిపదికన నియమించాలన్నారు. ప్రస్తుతం అంగన్వాడీ వర్కర్లకు నెలకు రూ.6,450 హెల్పర్లకు రూ.4,775 గౌరవవేతనం ఇస్తున్నారని వీటిని ఆశావర్కర్లతో సమానంగా పెంచాలని కోరారు. 2020-21 విద్యాసంవత్సరంలో యానాంలో 53 మంది ఎస్సీ విద్యార్థులకు మంజూరుచేయాల్సిన పోస్ట్మెట్రిక్ స్కాలర్షిప్ ఇంకా చెల్లించలేదని అన్నారు. కోవిడ్ సమయంలో స్కాలర్కు దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకున్నారని పలు సాంకేతిక సమస్యలవల్ల వీరికి స్కాలర్షిప్ మంజూరు కాలేదన్నారు. ఈ సమస్యపై ఆది ద్రావిడ సంక్షేమ మంత్రి, కార్యదర్శి, డైరెక్టర్లకు పలుసార్లు విజ్ఞప్తి చేశారన్నారు. ఆశావర్కర్ల జీతం రూ.10వేలకు పెంచుతున్నట్లు సిఎం రంగసాని ప్రకటించారని, వివిధపాఠశాలల్లో సేవలు అందిస్తున్న మిల్క్బాయి లర్స్కు సైతం రూ.18వేల వరకు పెంచుతున్నట్లు ఆయన ప్రకంటించడం పట్ల సీఎం రంగసామికి ఎమ్మెల్యే గొల్లపల్లి కృతజ్ఞతలు తెలిపారు.

## పితాని పరామర్శలు

**కాత్రేనికోనమార్చి29ప్రభాతవార్త:** రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు పితాని బాలకృష్ణ పెనుమల్ల గ్రామానికి చెందిన జనసేన నాయకుడుప్రమాదంలో మరణించారు. జనసేన పార్టీ యువ నాయకుడు ఈలి




మణికంఠ కుటుంబ సభ్యులను పరామర్శించారు కాత్రేనికోన గ్రామంలో ఆజాద్ తల్లి అనారోగ్యంతో మరణించారు వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు . నూకల దుర్గ బాబు పిల్లి గోపి సంసాని పాండురంగ ,మట్టపర్తి శంకర్, భీమాల సూరి నాయుడు, గిడ్డి రత్నశ్రీ ఓగూరి భాగ్యశ్రీ నూతన బాబు కొప్పిశెట్టి శీను గుత్తుల బాజీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా వృద్ధి చెందాలనే సీఎం ఆకాంక్ష..
# ఎమ్మెల్యే కొండేటి

### అంబాజీపేటలో డ్వాక్రా రుణమాఫీ చెక్కు పంపిణీ.

**అంబాజీపేట, మార్చి 29, ప్రభాతవార్త :** డ్వాక్రా సంఘాలలో సభ్యులుగా ఉన్న అక్కచెళ్ళమ్మలు ఆర్థికంగా వృద్ధి చెందాలనే సీఎం వై.ఎస్.జగన్మోహన్రెడ్డి ఆకాంక్షస్తున్నారని, దానిలో బాగంగా డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీ చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి అప్పటి వరకు బ్యాంకులో జమ చేసిన కోట్లాది రూపాయలను తిరిగి ఇస్తున్నారని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తెలిపారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో వైఎస్సార్ ఆసరా పథకం లబ్దిదారులకు 3వ విడత చెక్కు పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో మహిళల అభివృద్ధికి సీఎం జగన్మోహన్రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల పదవులతో పాటు, నామినేషన్ పదవుల్లో 50శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ మహిళా పక్షపాతిగా జగన్మోహన్రెడ్డి పేరుగా చారన్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మహిళలు సమాయత్తం కావాలన్నారు. అంబాజీపేట మండలంలో 1285 డ్వాక్రా సంఘాలలో 12,850 మంది సభ్యులకు మూడవ విడత రూ.9.68 కోట్లు వైఎస్సార్ ఆసరా అందిందని ఎమ్మెల్యే చిట్టిబాబు తెలిపారు. అనంతరం సీఎం చిత్రపటానికి



పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, వైఎస్ ఎంపీపీలు నేతల నాగరాజు, సూదాబత్తుల లక్ష్మీభార్గవి, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ సెల్ జోనల్ ఇన్చార్జి పేరి శ్రీనివాస్, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, ఏఎంసీ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఎం. ఎం. శెట్టి, వైఎస్సార్ క్రాంతి పథకం ఏపీఎం గంగాధర్, వివిధ గ్రామాల సర్పంచిలు, ఎంపీటీసీ సభ్యులు, డ్వాక్రా యానిమేటర్లు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ
# ఆవిర్భావ దినోత్సవం

**ప్రత్తిపాడు మార్చి 29 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవమును మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వైభవంగా జరుపుకున్నారు.తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని, తెలుగు ప్రజల ఆదరణను అత్యధికంగా పొందిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు.నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా పిలుపు మేరకు ప్రత్తిపాడు మండలం చిన శంకర్ల పూడి లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు.ముందుగా ఇటీవల మృతి చెందిన దివంగత నేత వరుపుల రాజాకి టీడీపీ శ్రేణులు మౌనం పాటించి నివాళులు అర్పించారు.అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహమునకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. 40 ఏళ్లు పూర్తి చేసుకొని 41 ఏడాది లోకి అడుగు పెట్టిన తెలుగుదేశం పార్టీ విశిష్టత గురించి పలువురు నాయకులుప్రసగించారు"సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు" అనే నినాదం తో పేదలకు కూడు, గుడ్డ, నీడ అందించాలిఅనే ఉద్దేశ్యం ఎన్టీఆర్,టీడీపీస్థాపించారు అని తెలిపారు .తెలుగుదేశం పిలుస్తోంది రా ..కదలి రా అనే నినాదం ఎన్టీఆర్ పిలిచిన పిలుపు ప్రభంజనం గా మారి టీడీపీ 9 నెలలలోనే ప్రభుత్వం ను ఏర్పాటు చేసింది .ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమం, చేసిన అభివృద్ధి దేశానికే ఆదర్శం అని,పలు విప్లవాత్మక మార్పులు తో రాష్టమును ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం ను తెచ్చిన ఎన్టీఆర్ కి భారత రత్న ఇవ్వాలి అని పలువురు. ఈ సందర్భంగా వారి ప్రసంగాలతో



డిమాండ్ చేశారు.సత్య ప్రభ రాజా అడుగు జాడలలో నడుస్తూ రాజా ఆశయాలు కోసం సైనికులు మాదిరిగా పనిచేయాలి అని పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్ణయం తీసుకొని మండల నాయకులు ఈ సందర్భంగా తీర్మానం చేశారు.ఈకార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అమరాది వెంకట్రావు,జంకలా పకిరు, కొమ్ముల కన్నబాబు, యాళ్ల విశవేశ్వరావు, జలిగంపల ప్రభాకరావు, యాళ్ల జగదీశ్, రొంగల సత్తిబాబు, సుర్నిడి సురేష్, మంతిన శ్రీను,తటవర్తి సుబ్బారావు,వనపర్తి నాగేశ్వరావు, మిరియాల శ్రీను, బదేటి శ్రీను,రీసు సత్తిబాబు, ఇళ్ల అప్పారావు, మరియు గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొని ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించారు.ఎన్టీఆర్ అమర్ హై, రాజా అమరహే అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి పరుపుల సత్య ప్రభ రాజా నాయకత్వం అభివృద్ధి చెందాలి అంటూ నినాదాలు చేశారు.

## సమాజమే దేవాలయం... ప్రజలే మన దేవుళ్ళు
# ఘనంగా టీడీపీ దినోత్సవ వేడుకలు

**అంబాజీపేట, మార్చి 29, ప్రభాతవార్త :** సమాజమే దేవాలయం... ప్రజలే మన దేవుళ్ళు.. అని వెలుగెత్తి చాటిన దివంగత నాయకుడు నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మ గౌరవం కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్థాపించిన తెలుగుదేశం పార్టీ నాలుగు వసంతాలు పూర్తి చేసుకుని 41వ వసంతంలోకి అడుగుపెట్టిందని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణఅన్నారు. టీడీపీ 41వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట నాలుగురోడ్ల సెంటర్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేకును కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీ సీనియర్ నాయకుడు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన నూతన వస్త్రాలను పేదల పంపిణీ చేసారు. అలాగే పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నసీనియర్ నాయకులు అరిగెల బలరామ్మూర్తి, క్రాప నాగభూషణం, గుమ్మడి నాగమణిలను ఘనంగా సత్కరించారు. అంతకుముందు పుల్లేటికుర్రు, కె. పెదపూడి, ముక్కామల తదితర గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ మండలశాఖ



అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణిల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు, ఎంపీటీసీలు పబ్బినీడి రాంబాబు, వడ్లమాని పద్మావతి, నాయకులు చిన్నం బాల విజయారావు, రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, దువ్వూరి సురేష్, అయ్యగారి సూరిబాబు,మేడిది శ్రీనువాసరావు, పళ్ళ శ్రీను, దొమ్మేటి శ్యామ్, కాసా నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఇజ్రాయిల్‌కు ఘన స్వాగతం..

**అంబాజీపేట, మార్చి 29, ప్రభాతవార్త. :** ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ కు అంబాజీపేట మండలంలో బుధవారం ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా గెలుపొందిన ఇజ్రాయిల్ తొలిసారిగా స్వగ్రామం చేరుకున్నారు. అంబాజీపేట మండలం ముఖ ద్వారం ముక్కామల లాకుల వద్ద పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, వైసీపీ శ్రేణులు, అభిమానులు ఇజ్రాయిల్ కు ఘన స్వాగతం పలికారు. అక్కడనుండి పుల్లేటికుర్రు, కె.పెదపూడి మీదుగా ర్యాలీగా అంబాజీపేటకు చేరుకున్నారు. స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో భారీ



గజమాలను క్రేన్ ద్వారా ఇజ్రాయిల్ కు వేశారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, బాణాసంచా కాల్పులు అలరించాయి. అనంతరం యువకుల ద్విచక్ర వాహన ర్యాలీగా బండారులంక మీదుగా అమలాపురం బయలుదేరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీ నందిగామ సురేష్,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, అయినవిల్లి జడ్పీటిసి గన్నవరపు శ్రీనివాసరావు, ఏఎంసి చైర్మన్ వేటుకూరి వెంకటరాజు, పీకే రావు, పేరి శ్రీను, దొమ్మేటి సత్యమోహన్, వాసంశెట్టి చినబాబు, పినిపే శ్రీకాంత్, వాసంశెట్టి తాతాజీ, నేదునూరి ఏసుబాబు, మట్టపర్తి బాలాజీ, దండారా నాయకులు ఉన్నారు.

## ఆ అజ్ఞాత ఇంటిదొంగ ఎవరు.?

**ఇంతకీ ఎవరా ఇంటిదొంగ...** సంచలనం రేకెత్తించిన అమలాపురం డివిజన్ పోస్టల్ కార్యాలయ పరిధిలో చోటుచేసుకున్న రూ.1.20 కోట్లు గోల్‌మాల్ వ్యవహారంపై తవ్వేకొద్దీ వాస్తవాలు బయటపడుతున్నాయి. రెండు రోజులుగా ఇద్దరు అధికారులతో కూడిన బృందం లోతుగా దర్యాప్తు చేస్తుండగా కంప్యూటర్లు, రికార్డులు అన్నీ క్షణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ప్రధాన నిందితుడు చింతకింది వెంకటసతీష్ సుధీర్ఘసమయం ప్రశ్నించిన అధికారులకు అతన్నుంచి కొంత సమాచారం ఇంకా లభ్యంకానట్లు తెలుస్తోంది. అయితే నిందితుడు సెలవులో ఉండగా కార్యాలయ లాగిన్ నుంచి ఎలా రూ.40 లక్షలు కొట్టేశారో తేలాల్సి ఉండగా ఇందులో ఇంటి దొంగ ఎవరనేది మరింత లోతుగా దర్యాప్తు సాగితే తేలే అవకాశం ఉంది. ప్రధాన నిందితుని సూచనలతోని గోల్మాల్ కు పాల్పడ్డట్టు తెలుస్తుండగా ఎవరా అజ్ఞాత ఇంటి దొంగ అన్నది సమగ్ర విచారణలో బయట పడే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ కంచే చేను మేసిన చందంగా పోస్టల్ శాఖలో జరిగిన ఈ అవినీతి గోల్‌మాల్ వ్యవహారంలో ఇంకెన్ని అవినీతి తిమింగళాలు బయటపడే అవకాశం ఉందో వేచి చూడాల్సి ఉంది.

## 1న రాజవొమ్మంగిలో
# వైయస్ఆర్ ఆసరా కార్యక్రమం

**రాజవొమ్మంగి, మార్చి 29, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఏప్రిల్ ఒకటో తేదీన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వైయస్ఆర్ ఆసరా కార్యక్రమం జరుగుతుందని మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. మూడో విడత డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చెక్కులను ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు హాజరు కావాలని కోరుతున్నారు.

# ఇసుక ర్యాంపులో వివాదం

**సీతానగరం మార్చి 29 ప్రభాతవార్త :** మండలంలో రాజంపేట ఇసుక ర్యాంపు నుంచి జరుగుతున్న ఇసుక ఎగుమతులను తమ పట్టా భూముల నించి తవ్వకాలు జరుగుతున్నాయని పలువురు భూ యజమానులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతులు మాట్లాడుతూ తమ భూములలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని వాటిని తక్షణమే నిలిపివేయాలని రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## రహదారి పనులు త్వరలో పూర్తి చేస్తాం
# శాసనసభ్యులు జక్కంపూడి



**సీతానగరం మార్చి 29 ప్రభాతవార్త :** సీతానగరం రాజమహేంద్రవరం ప్రధాన రహదారిని జూలై చివరి నాటికి ప్రయాణికులు అందుబాటులోకి తీసుకొస్తామని శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు రహదారి విస్తరణ పనులను ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఈ రహదారి నిర్మాణాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు అందులో భాగంగానే విస్తరణ పనులకు 105 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి మరి రహదారిని అభివృద్ధి చేస్తున్నామని రోడ్డు పనులను వర్షాకాలం రాకముందే పూర్తి చేసి వాహన రాకపోక లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు గత కొంతకాలంగా రహదారికి ఇరువైపులా ఉన్న ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడిన మాట వాస్తవమే అయినా కొన్ని సాంకేతిక కారణాలతో నిర్మాణం ఆలస్యమైందన్నారు. ఈరోజు పుట్టి స్థాయిలో అధికారులు కాంట్రాక్టర్లతో సమన్వయ సమావేశం నిర్వహించామని ఇకపై పనులను మరింత వేగం పుంజుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి మధుసూదన్ రావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలు

### - మాజీ ఎమ్మెల్యే పెందుర్తి

**సీతానగరం మార్చి 29 ప్రభాతవార్త :** కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి మూల స్తంభాలని మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వంగలపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పాల్గొన్నారు. పార్టీకి వెన్నంటి ఉన్న పలువురు కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసరం అని అన్నారు తెలుగుదేశం పార్టీ సంక్షేమ ప్రభుత్వాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యానంలోని రైతులకు పెట్టుబడి ప్రోత్సాహక చెక్కుని అందించిన మునిస్వామి

**యానాం మార్చి 29,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యా నాం వ్యవసాయ,రైతు సంక్షేమం శాఖ ఆధ్వర్యంలో ఆత్మ పథకంలో భాగంగా బుధవారం రైతులకు వరిలో సమగ్ర పోషక యాజమాన్యం అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక



యానాం మార్కెట్ కమిటీలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిపాలనాధికారి మునిస్వామి హాజరయ్యారు. పరిపాలన అధికారి మునిస్వామి, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ గణేషన్లు 12,20,490 చెక్కును రైతులకు అందించారు.ఎకరాకు జనరల్ కేటగిరికి సంబంధించి 105 మందికి రూ.5వేలు చొప్పున,ఎస్సీ కేటగిరికి సంబంధించి 52 మందికి రూ.6వేలు చొప్పున లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిక్కాల జోగిరాజు,వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బీసీ హాస్టల్ పరిశీలించిన జూనియర్ సివిల్ జడ్జి

**ముమ్మిడివరం మార్చి 29 ప్రభాతవార్త :** ముమ్మిడివరంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జ్, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎస్ శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు వసతి గృహంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు వారికి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా మంచినీటి వసతి ఎలా ఉంది అని ఆరా తీసి మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాశి సిద్ధార్థ కుమార్ ప్యానల్ లాయర్ కేఎల్వి ప్రసాద్ పోలీసులు న్యాయవాదులు కోర్టు సిబ్బంది ఉన్నారు.

## శ్రీరామునికి కళ్యాణ సింహాసనం, పల్లకి బహుకరణ



**అమలాపురం టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** అమలాపురం వంటెద్దు వారి వీధిలో వెంచేసి యున్న శ్రీ పట్టాభి రామాలయానికి దున్నాల వాసు దంపతులు టేకుతో చేసిన 75.000 రూపాయల విలువ చేసే కళ్యాణ సింహసనం, ఊరేగింపు పల్లకీ బహూకరించారు.ఈ కార్యక్రమంలో వంటెద్దు బాబ్జీ, వంటెద్దు బాబు, వంటెద్దు వెంకన్నాయుడు, వంటెద్దు బాబి,యాళ్ల నాగ సతీష్, ఆశెట్టి ఆదిబాబు, వంటెద్దు కన్నా ,వంటెద్దు ప్రసాద్, వంటెద్దు నాగేశ్వరరావు,తిక్కిరెడ్డి శ్రీనివాస రావు, దూలం శ్రీరామ మూర్తి,నారిని బుజ్జి, గందం రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాల బాలాజీ స్వామి వారి హుండీ ఆదాయం రూ.8.71లక్షలు.



**మామిడికుదురు.మార్చి29 ప్రభాతవార్త :** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి హుండీల ఆదాయం బుధవారం లెఖించారు.23 రోజుల కు గాను రూ.8,53,630లు,అన్నదానం హుండీ ద్వారా18,196లు మొత్తం వెరసి రూ.8,71,826లు వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.కె.టి.నాగవరప్రసాద్ తెలిపారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో అమలాపురం తనిఖీదారు జె. రామలింగేశ్వరరావు,వానపల్లి పల్లాలమ్మ ఆలయ ఈ.ఓ.బొక్కా వెంకటేశ్వరరావు, ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, పి.ఏ.సి.ఎస్.ఛైర్మన్ గెడ్డం కృష్ణమూర్తి,సభ్యులు చిట్టాల సత్తిబాబు,గూటం శ్రీను,కొమ్ముల సూరిబాబు, మద్దాలి తిరుమల సింగరాచార్యులు,బొరుసు పార్వతి దుర్గాభవాని, పెదమల్లు ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ సమావేశం



**అమలాపురం టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** అమలాపురం ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సాధారణ సమావేశం " శ్రీ వాసవీ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సమావేశం అధ్యక్షులు యర్రమిల్లి విశ్వేశ్వర రావు అధ్యక్షతన ముందుగా దేవతామూర్తులు ప్రార్థన తో ప్రారంభమైంది. ఈ సందర్భంగా అధ్యక్షులు వారి సందేశం,కార్యదర్శి వారి సందేశం, కోశాధికారి అకౌంట్స్ సమర్పణ, నూతన సభ్యులు పరిచయం తో పాటు గౌరవ అధ్యక్షులు .స్వామి ప్రసాద్ సందేశం మరియు సంఘ ముఖ్య సలహాదారు శ్రీ నంబూరి విశ్వనాధం సందేశం, అర్థోపెడిక్ డాక్టర్ .వి. రామకృష్ణ చే ఎముకలు" నరములు, కీళ్ళ నొప్పులు మొదలగు సమస్యలపై సూచనలు జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే సంఘ సీనియర్ సభ్యులు చుండూరి సత్యనారాయణ మూర్తి మాస్టర్ మరియు గోకవరపుసత్య నారాయణమూర్తిమాస్టర్ లకు సన్మానం ఈ కార్యక్రమం లో కార్యదర్శి అప్పన హరి శివ ప్రసాద్, కోశాధికారి నూలు సూర్య ప్రకాశ రావు , సంఘ సభ్యులు మరియు ఆర్య వైశ్య పెద్దలు పాల్గొన్నారు.

# పోషక లోపం లేకుండా ఉండేందుకే పోషణ పక్వాడ దోహదం: ఎమ్మెల్యే పర్వత

### ఆకట్టుకున్న పోషకహారాల ప్రదర్శన

**శంఖవరం, మార్చి 29, ప్రభాతవార్త :** విద్యార్థులలో గర్భిణీలలో పోషక ఆహార లోపం తలెత్తకుండా ఉండేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పేర్కొన్నారు మండల కేంద్రమైన శంకవరంలో గల సత్యదేవ కళ్యాణ మండపంలో బుధవారం ప్రాజెక్టు పరిధిలో కార్యకర్తలు వైద్య సిబ్బందితో పౌష్టికార పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని, చిన్నారుల్లో పౌష్టికాహార లోపం తలెత్తకుండా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని గ్రామీణ ప్రాంతం కావడంతో గర్భిణీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపరని అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆరోగ్య జాగ్రత్తలు. పాటించేలా చూడాలన్నారు పుట్టిన పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏమైనా సమస్యలు వస్తే గ్రామాల్లో గల చిన్నపాటి పాట్లాలవైద్యులను ఆశ్రయించకుండా సరైన వైద్యనిపుల్ని ఆశ్రయించి వైద్యం పొందాలన్నారు త్వరలో ఏలేశ్వరం ప్రత్తిపాడుకు ప్రత్యేక సెక్టార్ కార్యాలయం ఏర్పాటు కానుందని తెలిపారు జిల్లా శిశు సంక్షేమ అధికారిణి ప్రవీణ మాట్లాడుతూ మాత, శిశువు




ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు భారతావని బలంగా ఉంటుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నాయని, గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు సరియైన పౌష్టికాహారం అందించేందుకు ప్రాధాన్యాన్నిస్తున్నాయని పోషణ పక్వాడా కార్యక్రమం, అంగన్వాడి కేంద్రాలు ద్వారా పగడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు అనంతరం అంగన్వాడి సిబ్బంది ఏర్పాటుచేసిన పోషకాహారాలు ప్రదర్శన తిలకించారుఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్ అరుణశ్రీ ఎంపీపీ పర్వత రాజబాబు, గౌతునాగు, సకురు గుర్రాజు, నరాల శ్రీను, వాసంశెట్టి బుజ్జి అడపా వీరబాబు, ఆశా వర్కర్లు, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ స్వాగత ర్యాలీలో జేబుదొంగల హల్చల్..

**కొత్తపేట, అల్లవరం, మార్చి 29, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ స్వాగత ర్యాలీలో జేబు దొంగలు బీభత్సవం సృష్టించారు. ర్యాలీలో పాల్గన్న పలువురు నాయకులకు చెందిన జేబులు కొట్టి జేబులో ఉన్న సొమ్మును కొట్టేశారు. ఇందులో పలువురు ముఖ్యనాయకులు ఉండగా వారివద్దనున్న సొమ్ము, ఖరీద్కైన సెల్‌ఫోన్ లను పొగొట్టుకున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తరువాత బమ్మి ఇజ్రాయేల్ తొలిసారిగా స్వగ్రామానికి వస్తున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావులపాలెం నుంచి స్వాగత ర్యాలీ నిర్వహించారు. దీనికోసం పెద్దఎత్తున పలు ప్రాంతాలనుంచి తరలివెళ్లారు. వందలాది మంది కిక్కిరిసేలా ర్యాలీలో పాల్గనడంతో ఇదే అదనుగా భావించిన కేటుగాళ్లు పలువురు నాయకులు జేబుల్లోని నగదును అపహరించారు. అంతేకాకుండా ఆదమరిచి ఉన్న పలువురు జేబుల్లో ఖరీద్కైన సెల్‌ఫోన్లు కూడా మాయం అయినట్లు వారు వాపోయారు. అల్లవరం మండలంకు చెందిన మండల ప్రజాప్రతినిధి జేబులోని రూ.17 వేలు మాయం చేశారు కేటుగాళ్లు.. అదేవిధంగా ఇదే మండలంలోని మొగళ్లమూరు గ్రామానికి చెందిన మరో నాయకుని జేబులోని రూ.11 వేలు మాయం అయ్యాయి. కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన మరో నాయకుని జేబులో



రూ.6 వేలు పోయాయని వాపోయాడు. ఇలా చాలామందికి చెందిన జేబులు కొట్టేశారని పలువురు వాపోయారు. ఇదిలా ఉంటే అమలాపురంకు చెందిన ఓ నాయకునిది సెల్‌ఫోన్ పొగొట్టుకున్నట్లు తెలిసింది. ఇలా పలువురు నాయకులు ర్యాలీ హడావిడిలో ఉండగా జేబు దొంగలు తమ పని తాము కానిచ్చేశారని పలువురు చెబుతున్నారు. తమ జేబులో ఉన్న డబ్బులు పోయాయని పలువురు చెబుతున్నప్పుడు మేము చూసుకున్నామని, మా జేబుల్లో డబ్బులు అప్పటికే మాయం అయ్యాయని లబోదిబోమంటున్నారు పలువురు నాయకులు..

## వాలంటీర్లు బాధ్యతతో విధులు నిర్వర్తించాలి.. సరోవర్



**అల్లవరం, మార్చి 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకే తీసుకెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా పనిచేస్తున్న వాలంటీర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అల్లవరం ఎంపీడీవో జి.సరోవర్ రావు ఆదేశించారు. పథకాల అమలుకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చూడాల్సిన బాధ్యత వెల్ఫేర్ అసిస్టెంట్లుపై ఉందన్నారు. అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో బుధవారం కొమరగిరిపట్నం, బెండమూర్లంక, ఓడలరేవు, ఎస్.పల్లిపాలెం గ్రామాల్లోని 120 మంది వాలంటీర్లుకు, వెల్ఫేర్ అసిస్టెంటర్లుకు అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీవో నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో సరోవర్ మాట్లాడుతూ గ్రామాల్లో వాలంటీర్లు ప్రజలతో మమేకమవుతూ వారికి అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే పథకాలు ఏ రాజకీయ సిఫారసులు, ప్రలోభాలకు తలగ్గకుండా నిబద్ధతతో పనిచేయాలన్నారు. విధి నిర్వాహణలో ఎటువంటి ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చినా వెంటనే విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు అంతే పారదర్శకంగా ప్రజలకు చేర్చడమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డీఎల్‌డీవో పి.విజయథామస్ మాట్లాడుతూ వాలంటీర్లు నిర్లక్ష్యంగా పనిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారంలో కనీసం మూడు రోజులు అయినా బయోమెట్రిక్ విధిగా వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, సర్పంచ్ రాపాక విజయలక్ష్మి, బర్రె సీతారత్నం, కొల్లు వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు పెచ్చేట్టి వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ ఎన్వీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం తగదు

### -మండిపడ్డ ఏడీసీ -శానిటరీ సెక్రటరీకి షోకాజ్



**కాకినాడ సిటీ,మార్చి 29, (ప్రభాతవార్త) :** పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు స్పష్టం చేశారు. బుధవారం ఆయన మూడవ సర్కిల్ పరిధిలో మూడుగుళ్ళ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి చెత్త సేకరణలో లోపాలు, చెత్తను సక్రమంగా తొలగించకపోవడాన్ని గుర్తించారు. దీనిపై అక్కడి శానిటరీ సెక్రటరీ మౌనికకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఆదేశించారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నప్పటికీ క్రిందిస్థాయిలో సిబ్బంది నిర్లక్షం వల్ల ఆశించిన ఫలితాలు రావడంలేదన్నారు. ఇకపై విధినిర్వహణలో మార్పు రాకపోతే మరిన్ని కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల సహకారం కూడా ఉన్నప్పుడే మెరుగైన సేవలు అందించగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శానిటరీ సూజర్‌వైజర్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట



**ప్రత్తిపాడు మార్చి 29 ప్రభాతవార్త :** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన ఓ ప్రేమ జంట ప్రత్తిపాడు పోలీసులను ఆశ్రయించారు. ఇరువురు ఒకే గ్రామానికి చెందిన వారైనప్పటికీ ఒకే సామాజిక వర్గం అయినప్పటికీ పెద్దలు సహకారం లేకపోవడంతో దేవాలయంలో వివాహం అనంతరం పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించారు.ఒమ్మంగి గ్రామానికి చెందిన సాధనల నాగబాబు, అదే గ్రామానికి చెందిన తంగేళ్ల అఖిల (సగర కులస్తులు) గత మూడు సంవత్సరాలు కాలం నుండి ప్రేమించుకోవడం జరిగిందని ఇరు కుటుంబాల పెద్దలు పెళ్ళికి ఒప్పుకోకపోవడంతో మంగళవారం 28వ తేదీన ప్రేమికులిద్దరూ ఇంటి దగ్గర చెప్పకుండా వెళ్లిపోయి హిందూ సంప్రదాయ ప్రకారం ఓ అమ్మవారి ఆలయంలో పెళ్లి చేసుకోవడం జరిగింది. అమ్మాయి అబ్బాయి ఇద్దరు కలిసి వాళ్ల కుటుంబ సభ్యుల దగ్గర నుంచి ఏటువంటి ప్రాణహాని లేకుండా చూడాలని బుధవారం ప్రతిపాడు పోలీసులను ఆశ్రయించడం జరిగింది. అబ్బాయి అమ్మాయి మేజర్లు కాబట్టి పోలీసు వారు ఇరు కుటుంబాల తల్లిదండ్రులను పిలిచి కొత్త దంపతులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించినట్టుగా గ్రామ పెద్దలకు సూచించారని పెద్దలు తెలిపారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం గర్భిణీలు, బాలింతలకు ఎంతో అవసరం : సిడిపిఓ, ఎల్. దేవామణి.



**రాజవొమ్మంగి, మార్చి 29, ప్రభాతవార్త :** పోషక విలువలు కలిగిన ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలని రాజవొమ్మంగి ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్ దేవామణి అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం రాజవొమ్మంగి పీహెచ్ సి గర్భిణీలు, బాలింతలకు అవగాహన కార్యక్రమం డా. శ్రీ దుర్గ అధ్యక్షతన జరిగింది. రాజవొమ్మంగి, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో రాజవొమ్మంగి, లాగరాయి సెక్టార్ల పరిధిలో పౌష్టికాహార పక్షోత్సవాలు జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు తయారుచేసి తెచ్చిన వివిధ రకాల పౌష్టికాహారం వంటలను ప్రదర్శించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎల్ దేవామణి, సూపర్ వైజర్లు నాగ జయలక్ష్మి,అరుణలత, అమ్మాజీ, అమ్మిరాజు, అన్నపూర్ణ, వర్కర్లు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల ఆధ్వర్యంలో పొలంబడి

**మలికి పురం మర్చి 29 ప్రభాత వార్త :** మలికిపురం మండలం లో రైతు భరోసా కేంద్రాల ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమము విశ్వేశ్వరాయపురంలో బుధవారం వ్యవసాయ క్షేత్రాధికారి రాకేష్ సమక్షంలో పొలంబడి కార్యక్రం జరిగింది రైతులు ప్రతివారం ఒక్కొక్క కొత్త విషయాన్ని తెలుసుకుని తద్వారా వ్యవసాయ రంగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పురుగుమందులు పిచికారి తెగుళ్ల ఎలుకలు నివారణ పొట్ట దశలో తీసికోవలసిన జాగ్రత్తలు మొదలైన విషయాలు 14 వారాములుగా రైతులు తమ వ్యవసాయాన్ని ప్రభుత్వ సూచనల మేరకు తగిన శ్రద్ధ తీసుకొని వ్యవసాయాన్ని అధిక దిగుబడి రావడం కోసం ఈ పొలంబడి ఎంతో ఉపయోగపడిందని రాకేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహాలు చైర్మన్ నల్లి శివకుమర్ జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు గుబ్బల రమేష్. గ్రామ వ్యవసాయ సలహా చైర్మన్ దొరబాబు. విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్ తెరిసా స్థానిక రైతులు గ్రామ విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లు హార్టికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు



**పంజాబ్ నేషనల్ బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE :** వైజాగ్, డి.నెం.9-13-45/2/9/1, 8వ ఫ్లోర్, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు,సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను / హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

ఋణగ్రహీతలు/హామీదారులు సదరు బకాయి సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు క్రింద సూచించిన తేదీలలో దిగువ వివరించిన **ఆస్తులపై తేది.24-03-2023న స్వాధీనత తీసుకున్నారు.**

ముఖ్యంగా ఋణగ్రహీతలకు/హామీదారులకు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంభందించిన ఏవిధమైన లావాదేవీలైనా దిగువ పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వాటిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులకు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

**SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలకు/హామీదారులకు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

| | ఋణ గ్రహీతలు / హామీదార్ల పేర్లు మరియు చిరునామా |
|---|---|
| 1 | బ్రాంచ్ పేరు: బ్రాంచ్ ఆఫీసు: పేరూరు (591900)<br>ఎ) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ దాసరి రాంబాబు మరియు శ్రీమతి దాసరి నాగమణి (అకౌంట్ నెం.591900NT00000037)<br>బి) బకాయిపడిన సొమ్ము : తేది.16-01-2023 నాటికి రూ.9,27,275/- (అక్షరాల తొమ్మిది లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.16-01-2023 నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.<br>సి) డిమాండ్‌నోటీసు తేది : 16-01-2023,<br>డి) స్థిరాస్తి వివరములు: శ్రీ దాసరి రాంబాబు గారి పేరున గల ఆస్తి: తూర్పు గోదావరి జిల్లా - 533213, అమలాపురం మండలం, పన్నెచింతలపూడి గ్రామం, మద్దాలవారిపేట ఏరియా, ఆర్.ఎస్.నెం.715/3 వద్ద 145.20 + 23.66 = 168.86 చ॥గ॥ల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి రూఫ్ నివాస భవనం యావత్తు ఆస్తి. కంబైన్డ్ ఆస్తి హద్దులు: తూర్పు: పంతులు గారి భూమి, దక్షిణం : కత్తుల సరస్వతి గారి స్థలం, పడమర : కత్తుల సరస్వతి గారి స్థలం, ఉత్తరం : 6 అ॥ల వెడల్పు దారి. |
| 2 | బ్రాంచ్ పేరు: బ్రాంచ్ ఆఫీసు: పేరూరు (591900)<br>ఎ) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ పట్టెం రామచంద్రరావు మరియు పట్టెం ఆనందరావు (అకౌంట్ నెం. 591900NC00000119, 591900990000257, 591900RF00000062 and 5919008800000215).<br>బి) బకాయిపడిన సొమ్ము : తేది.10-01-2023 నాటికి రూ.14,46,257.04 పై (అక్షరాల పద్నాలుగు లక్షల నలభై ఆరు వేల రెండు వందల యాభై ఏడు రూపాయల నాలుగు పైసలు మాత్రమే) + తేది.11-01-2023 నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.<br>సి) డిమాండ్‌నోటీసు తేది : 11-01-2023,<br>డి) స్థిరాస్తి వివరములు: శ్రీ పట్టెం రామచంద్ర రావు గారి పేరున గల ఆస్తి: అల్లవరం - 533219, గుడాల గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.214/1 లోని ఎ.0.12 సెంట్లు లేదా 580.8 చ॥గ॥లు (డాక్యుమెంట్ ప్రకారం) విస్తీర్ణంలో డోర్ నెం.1-42తో గల ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ నివాస భవనం యావత్తు ఆస్తి. ఆస్తి హద్దులు: తూర్పు: నేదునూరి గంగాచలం గారి భూమి, దక్షిణం : పి. సత్యవతి గారి భూమి, పడమర : రోడ్డు, ఉత్తరం : శిష్ట సుబ్బారావు గారి భూమి. |

తేది : 24-03-2023, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్



## సత్తిబాబురాజు సేవలు ఆదర్శనీయం

**అల్లవరం, మార్చి 29, ప్రభాతవార్త:** కరోనా విపత్కర సమయంలో అల్లవరం టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు ఎనలేని సేవలు అందించారని, ఆయన సేవలు అందరికీ ఆదర్శనీయమని టీడీపీ నాయకులు అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పార్టీ నాయకుడు మెట్ల రమణబాబు విచ్చేశారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కరోనా తీవ్రంగా ఉన్న రోజుల్లో వ్యయ, ప్రయాసలతో సత్తిబాబు రాజు కుల,మత, పార్టీలకతీకతంగా ఎన్నో సేవలు అందించి ఎన్నో ప్రాణాలు కాపాడారని కొనియాడారు. సత్తిబాబురాజును దుశ్సాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వేగిరాజు వెంకటరాజు, బండిగుప్తాపు సత్తిబాబు, చింతా శ్రీను, అల్లాడి స్వామినాయుడు, నల్లా స్వామి, కొపనాతి తాతాజీ, పోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ నేతలకి ధన్యవాదాలు



**అమలాపురం, మార్చి29,ప్రభాతవార్త :** కోనసీమ జిల్లా నామకరణ పేరు సందర్భంగా తలెత్తిన కేసులు ఎత్తివేత నిర్ణయాన్నిను పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ నేత వంటెద్దు వెంకన్నాయుడు ని బిజెపి నాయకులు అభినందించారు.అల్లర్లలో అమాయక యువత పైపోలీస్ కేసులు తక్షణమే ఎత్తి వేస్తామని సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించడాన్ని హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు ఆద్వర్యంలో వైఎస్సార్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయుడు కి బుద్ధుడిని బహుకరించి శాలువా సత్కరించారు. బిజెపి అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి ఆరిగెల తేజా వెంకటేష్, యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్ , బోంతు ఉదయ్, నందూరి శ్రీరామ్ , బొంతూ శివాజీ తదితరులు వెంకయ్య నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు.

## టీడీపీలో రచ్చకెక్కిన విభేదాలు



**అమలాపురం, మార్చి29,ప్రభాతవార్త :** అమలాపురం తెలుగు దేశం పార్టీ లో బుధవారం నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పార్టీల్లో వున్న అంతర్గత విభేదాలు ఒక్కసారిగా రచ్చకెక్కాయి.టిడిపి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించు కుని దేశం పార్టీ లో వున్న కుమ్ములాటలు బయట పడ్డాయి. తెలుగుదేశం పార్టీలో అనుహ్య పరిణామం చోట చేసుకుంది ఒక్కటిగా ప్రయాణించే పట్టణ దేశంలో విభేదాలు ఒక్కసారిగా ప్రస్ఫుటమయ్యాయి. టిడిపి రాష్ట్ర నాయకులు మెట్ల రమణబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ లు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఎవరికి వారు యమునా తీరే గా వ్యవహరించారు. తొలుత రమణబాబు తనవర్గం తో స్థానిక గడియార స్థభం సెంటర్ కు వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికిపూలమాలలు వేశారు. కొద్దిసేపటికి మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ ఆధ్వర్యంలో పలువురు నేతలు వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. దీంతో తెలుగుదేశం పార్టీ లో వున్న విబేధాలు ఒక్కసారిగా బయటపడ్డాయి.

## నువ్వోస్తానన్నా వద్దులే బాబూ.!

దీంతో మండలంలోనే కాక నియోజకవర్గ వ్యాప్తం తీవ్ర చర్చ జరిగింది. వార్త కథనం క్లిప్పింగ్ సోషల్ మీడియా వేదికగా తెగ హల్‌చల్ చేయడంతో టీడీపీ నాయకులు నాయకులు అప్రమత్తమయినట్లు తెలిసింది. టీడీపీ లో నియోజకవర్గ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఒకే మాటపై ఉంటామని, వదలి వెళ్లిన వారిని తిరిగి చేర్చుకోవడం అసాధ్యమని స్పష్టం చేశారు. టీడీపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, ఎవ్వరు రావాలన్నా దానికి పార్టీ సమన్వయ, గ్రామ, మండల కమిటీలు ఆమోద ముద్రవేస్తేనే అవకాశం ఉంటుందని పలువురు చెప్పుకొచ్చారు. ఇది ఇలా ఉంటే వైసీపీలో కూడా ఇదే అంశంపై తెగ చర్చ నడిచినట్లు తెలుస్తోంది.

## ఘర్షణలో ఇరువురికి గాయాలు

**అల్లవరం, మార్చి 29, ప్రభాతవార్త:** ఓడలరేవు గ్రామంలో ఇంటి స్థల విషయంలో తలెత్తిన వివాదంతో బుధవారం పలువురు ఘర్షణకు దిగారు. ఈ సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఓడలరేవు గ్రామంలో టాటా కంపెనీ వాహనాలు వెళ్లేందుకు ఉమ్మడి స్తలంలో నష్ట పరిహారం విషయంలో పంపకాల్లో విభేధాలు తలెత్తాయి. ఈనేపథ్యంలో జరిగిన ఘర్షణలో చింతా శ్రీను, చింతా సన్నీలుతోపాటు మరో ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. ఇందులో చింతా సన్నీలుకు పరిస్థితి విషమించడంతో అత్యవసర చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చింతా సత్తిబాబుతోపాటు పలువురు మహిళలు దాడికి పాల్పడ్డారని బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై అల్లవరం ఎస్సై శ్రీనునాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీతా(నగరంలో) రాముని దుస్థితి




**సీతానగరం మార్చి 29 ప్రభాతవార్త :** 75 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న సీతానగరం బస్టాండ్ ఆవరణలో శ్రీరామ మందిరం దుస్థితిపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.మండలంలో కనీస సౌకర్యాలు రహదారి లేని రోజుల్లో బాటసారులు సిటీ బస్ నిర్వాహకులు కలిసి నిర్మించిన శ్రీరామ మందిర రామాలయం ప్రస్తుతం చిక్కి శిథిలమైపోయింది ఎన్నో ఎన్నెన్నో సంఘటనలకు వేదికగా ఉన్న రామాలయం అనేక ఒడిదుడుకులు తట్టుకుని నిలిచిన ఇప్పుడు రహదారి పెరగడం రవాణా వ్యవస్థ ఇతర అనేక కారణాల నేపథ్యంలో తీవ్ర నిరాదరణకు గురయ్యింది. ప్రస్తుతం కేవలం గర్భాలయం మాత్రమే మిగిలి ప్రజాదరణ లేక రామాలయం దాతల సహకారం కోసం ధూప దీప నైవేద్యాలకు ఎదురుచూస్తున్నది. మండల కేంద్రంలో ఒకప్పుడు ఏ ఊరు వెళ్లాలన్నా రామాలయం బాటసారులకు దిక్కుగా ఉండేది అలాంటిది మారిన కాలమాన పరిస్థితుల వల్ల ఈ దుస్థితి నెలకొంది. కొంతకాలం క్రితం వరకూ బస్టాండ్ సెంటర్లో పండుగ పర్వదినాల రోజుల్లో రామాలయం వద్ద కొంతవరకూ పట్టించుకున్న ఇటీవల రాముణ్ణి పట్టించుకొనేవారేలేరు. ఐతే ప్రస్తుతం రహదారి వెడల్పు చేయనున్న సందర్భంగా రామాలయం పరిస్థితి ఏమిటి పరిరక్షణ కోసం ఎవరు పట్టించుకుంటున్నారు. కొత్తగా నిర్మాణం జరుగుతుందా లేక వదిలేస్తారా అనేది వేచిచూడాల్సి ఉంది. ఇటీవల కొంతభాగం బీటలుతీసి కూలిపోయే పరిస్థితి ఏర్పడడంతో ముందుబాగం తొలగించగా గర్భాలయం మిగిలింది. చిన్న చిన్న చిరు వ్యాపారులు ఎదో తోచినంత సహకారంతో పండుగలు చేస్తున్నా ఘన చరిత్ర కలిగిన రామాలయం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాల్సివుంది. గురువారం శ్రీరామనవమి సందర్భంగా మండలంలో ఆధ్యాత్మిక వేత్తలు, హిందూధర్మ పరిషత్ శోభాయాత్ర పేరుతో ర్యాలీలు మాత్రమే కాకుండా జీర్ణించుకుపోతున్న రామలయాలను పట్టించుకుని దేవాలయాల పునరుద్ధరణకు పాటుపడాల్సి ఉంది.

# వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రాభివృద్ధి పూర్తిగా కుంటుపడింది

### మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్

**కాకినాడ సిటీ, మార్చి 29, (ప్రభాతవార్త) :** పెరిగిన ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రాభివృద్ధి పూర్తిగా ఆర్థికంగా కుంటుపడింది మాజీ మేయర్,కాకినాడ జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నగరంలో 28 వ డివిజన్ పల్యాల వారి వీధి,పోలవరపు వీధి లో స్థానిక ప్రజా సమస్యలపై డివిజన్ లో పర్యటించి అక్కడ సమస్యలు అడిగితెలుసుకున్నారు.

డివిజన్ లో ప్రజలు పారిశుద్యం పై తమ బాదను పావని కీ తెలియజేసుకున్నారు, కాలువలు పూడిక తీయకపోవటం వలన అనారోగ్యనీకి గురిఅవుతున్నట్లు, ప్రజలువాపోయారు. చెత్త పన్ను కట్టక పోతే కాలువలు శుభ్రం చేయ్యమని మున్సిపల్ సిబ్బంది చెబుతున్నారనీ ప్రజలు వాపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలని వైసీపీ ప్రభుత్వ 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు లాకుంటున్నారనీ,గ్యాస్, విద్యుత్, బస్సు చార్జీలు పెంచడం, పట్టణలలో చెత్త పన్ను వెయ్యటం, నూతన విద్య విధానం పేరుతొ పాఠశాలలు విలీనం, ఇసుక, మద్యం మాఫియాలు వంటి అనేక సమస్యల మీద ప్రజలు వైసీపీ ప్రభుత్వం



మీద తీవ్ర వ్యతిరికంగా ఉన్నారని దుయ్యబెట్టారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న లక్షలాది కోట్ల అప్పులు భారం ప్రజల పై పడే పరిస్థితి ఉంటుందని ప్రజలు భయానికి గురి అవుతున్నారనీ, రాబోయే ఎన్నికలలో వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని మళ్ళీ చంద్రబాబు అధికారంలోకి రావటం ఖాయమని పావని అన్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు మహిళా కార్యకర్తలు పాల్గున్నారు.. అనంతరం తెలుగు దేశం పార్టీ 4విర్భావ దినోత్సవ సందర్భంగా తెలుగు దేశం మహిళా కార్యకర్తలతో కలిసి డివిజన్ ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు.

## క్రమశిక్షణ కలవారు మాత్రమే ఉన్నత స్థాయికి వెళతారు

### ఎస్సై శ్రీ హరికోట శాస్త్రి



**మలికిపురం మార్చి 29 ప్రభాత వార్త :** క్రమశిక్షణ కలవారు మాత్రమే ఉన్నత స్థాయికి వెళతారని మలికిపురం ఎస్సై శ్రీ హరికోట శాస్త్రి అన్నారు స్థానికం గా వున్నా భాష్యం స్కూలు నందు జరిగిన 7 వ వార్షికోత్సవ వేడుకలో ఎస్సై శ్రీ హరికోట శాస్త్రి అన్నారు .ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన వహించగా ముఖ్య అతిధులుగా గుడిమెల్లంక సర్పంచ్ విజయకుమారి మలికిపురం సర్పంచ్ గెడ్డం రాజ్యలక్ష్మి తులసీభాస్కర్ వివి మెరక సర్పంచ్ విజయకుమారి విచ్చేసారు ఈ సందర్భం గా అతిధులు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం లో ఈ వేడుకులు జరిగాయన్నారు అంతే కాకుండా పిల్లల భవితకు తల్లి తఎండ్రుల పాత్రా చాల ముఖ్యమైనదన్నారు పిల్లలు చేదు మార్గం లోకి వెళ్లకుండా తల్లి తండ్రు లు తగిన జాగ్రత్తలుతీసుకోవాలన్నారు . గురువులు కూడా పిల్లలకు ఉన్నతవిలువలతో కూడిన విద్యను అందించాలని ఈ సందర్భం గా వారు అన్నారు . ఈ సందర్భం గా పిల్లలు అద్భుతం గా నృత్య ప్రదర్శన చేసారు ఆహూతులందరు ఈ కార్యక్రమాలను ఆహ్లాదకరం గా తిలకించారు ఈ కార్య క్రీం లో పాఠశాల సిబ్బంది మరియు తల్లి తండ్రులు చాంప్స్ ప్రిన్సిల్ రాజకుమారి పాల్గొన్నారు.

## అనాధ ల ఆకలి తీర్చడానికి ఎప్పుడూ ముందే

**బిక్కవోలు ప్రభాత వార్త మార్చి 28.** బిక్కవోలు మండలంలోని కేపీర్ గ్రూప్స్ ఆఫ్ పెర్టిలైజర్స్ డైరెక్టర్ కొవ్వూరి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు కావడం తో బలభద్రపురం కె ఆర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ వ్యవస్థాపకులు కర్రి రామ కృష్ణా రెడ్డి, అధ్యక్షులు మల్లిడి కనక ప్రసాద్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు యెల్ల బుచ్చి లింగం కార్యదర్శి కర్రి సుధాకరరెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు ఓదూరి శ్రీనివాస్ లు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ సేవా కార్యక్రమం లను కొనియాడారు. ఆకలి తో వున్న వారి ఆకలి తీర్చడం కంటే మించిన పుణ్యకార్యం ఇంకోటి లేదని ఆయన అన్నారు. ట్రస్ట్ లో నిరంతరం జరిగే నిరుపేద ల అన్న దాన కార్యక్రమం కు 12 వేల రూపాయల సాయం అందించారు. ఈ ఆర్థిక సాయం తో సంవత్సరం లో ఐదు రోజుల పాటు నిరుపేద లకు మూడు పూటలా అన్నదానం చేసి ఆకలి తీరుస్తామని ట్రస్ట్ వ్యవస్థాపకుడు కర్రి రామ కృష్ణా రెడ్డి తెలుపుతూ నిరుపేద లకు సహాయం చెయ్యడానికి ఎప్పుడూ ముందు వుండే రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు వారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్

### : ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కాకినాడ రూరల్ మార్చి 29 (ప్రభాతవార్త) :** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. వలసపాకల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి స్వగృహం వద్ద పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు స్వీట్లు అందజేశారు.ఆటో కార్మికులకు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగువారి ఖ్యాతిని ఢిల్లీకి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.కేవలం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారని,పేదవాడికి కేవలం కిలో రెండు రూపాయలు బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్



కే దక్కుతుందన్నారు. లిరాయుడుపాలెంలో 107 వ రోజు ఇదేం కర్మ మన రాష్ట్రానికిలి రూరల్ మండలం రాయుడుపాలెం గ్రామంలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి, ఇదేం కర్మ మన రాష్ట్రానికి 107 వ రోజు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. 2024 స్థానిక ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయడానికి రాష్ట్ర ప్రజల తెలుగుదేశం పార్టీ పక్షాన నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు, మాత లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి బుంగా సింహాద్రి, కాళ్ల శ్రీను,రాయుడు నాగు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వికలాంగులకు బహుమతులు స్వీట్లు పంపిణీ

**శంఖవరం మార్చి 29 ప్రభాతవార్త :** మండలంలో శాంతి వర్ధన వికలాంగుల ఆశ్రమంలో స్వీట్లు బహుమతులు పంపిణీ చేశారులయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మన్ పర్వత జానకిరాజుబాబు జన్మదిన పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆశ్రమంలో పిల్లలతో గడుపుతూ వారికి ఆనందం కలిగించే విధంగా ఆట వస్తువులను అందించడం జరుగుతుందన్నారు లైన్స్ క్లబ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అని తెలిపారు అనంతరం అభిమానుల కోలాహలం మధ్య కట్ చేసి పంపిణీ చేశారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆత్రేయపురం, మార్చి 29( ప్రభాతవార్త ):** ఆత్రేయపురం మండలం వివిధ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రమైన ఆత్రేయపురంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ ) ఆధ్వర్యంలో రావిచెట్టు సెంటర్లో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి దేశం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను మండల టిడిపి అధ్యక్షులు మండల మండల టిడిపి అధ్యక్షులు ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దేశం సీనియర్ నాయకులు ముళ్ళపూడి భాస్కరరావు, తోటకూర సుబ్బరాజు, కరటూరి నరసింహారావు, సర్పంచ్ గడ్డం సుధారాజ్, కాయల జగన్నాథం,ముదునూరి సుబ్బరాజు,తోట రజిని, పులిదిండి రబ్బిస్ వేగేశ్న శ్రీనివాసరాజు , ఉచ్చిలి సుబ్బరాజు, మొగతడకల శ్రీహరి, మజ్జి సూరిబాబు, పెద్ద సంఖ్యలో దేశం నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.ఆత్రేయపురంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) తదితరులు.

## విదేశీ వాణిజ్య వ్యాపార సంస్థ నిర్మాణానికి కేంద్ర బృందం స్థల పరిశీలన



**యు.కొత్తపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త) :** కాకినాడ కెఎస్ ఇజెడ్ లో నిర్మించ తలపెట్టిన భారతీయ విదేశీ వాణిజ్య వ్యాపార సంస్థ నిర్మాణానికి కేటాయించిన 25 ఎకరాల స్థలాన్ని బుధవారం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి పీయూష్ కుమార్ ఆధ్వర్యంలో బృందం పరిశీలించారు. ఇప్పటివరకు సంస్థ కార్యకలాపాలు కాకినాడ జేఎన్టీయూకే కాలేజీలో తాత్కాలికంగా నిర్వహించడం జరుగుతుందని, త్వరలో పూర్తిస్థాయి పరిపాలనకు భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగిందని బృందం సభ్యులు తెలిపారు. వారి వెంట ఆర్డీవో బి.వి. రమణ, తహసిల్దార్ జి.వి. ప్రసాద్ లు ఉన్నారు.

## క్రిస్టియన్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

**సీతానగరం మార్చి 29 ప్రభాతవార్త :** మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎంపిక రఘుదేవపురం బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చ్ నందు జరిగినది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రెసిడెంట్ కె ప్రకాష్ బాబు జనరల్ సెక్రెటరీ వై రూబిన్ ట్రెజరర్ శామ్యూల్ కరుణాకర్ వైస్ ప్రెసిడెంట్ డి జోసెఫ్ జాయింట్ సెక్రటరీ రాజేష్ కుమార్ కన్వీనర్ ప్రసన్న కుమార్ గౌరవ అధ్యక్షులు జాన్ బాబు ఇతర సలహాదారులను ఎన్నుకోవడం జరిగినది.

## ఘనంగా టి.డి.పి. 41వ.ఆవిర్భావ దినోత్సవం

**మామిడికుదురు.మార్చి29 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ 41 వ. ఆవిర్భావ దినోత్సవాన్ని మామిడికుదురు మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సెంటర్లో ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు.ఈసందర్భంగా పలువురు సీనియర్ నాయకులను మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, సూదా బాబ్జీ,వర్ధినేని వెంకటరామయ్య,బోనం బాబు, చుట్టుగుల్ల కిషోర్, ఉండ్రు శ్రీరామారావు,ఈలి శ్రీనివాస్,సుందరనీడి రాజేష్ కుమార్,బళ్ళ శ్రీనివాస్, వాసంశెట్టి శంకర్రావు,కొండా జగదీష్, కొల్లాబత్తుల వెంకట రమణ,కోలా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# నేడే సీతారాముల కళ్యాణం



**ధ్యాత్వా నీలోత్పలశ్యామం రామం రాజీవలోనమ్ !**
**జానకీలక్షణోపేతం జటామకుటమండితమ్ !!**

విష్ణుమూర్తికి గల అనేక రూపాలలో వేంకటేశ్వరునిగా, నృసింహస్వామిగా, సత్యనారాయణ స్వామిగా వివాహహూత్సవం జరుగుతూ ఉంటుంది. కాని శ్రీ సీతారాముల వివాహానికి వచ్చిన ప్రాముఖ్యత మరే ఇతర వైష్ణ కళ్యాణానికి రాలేదు అని చెప్పటం ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ఈ వివాహ మహూత్సవాన్ని ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో జరిగే శుభ కార్యక్రమముగా భావిస్తారు. ఈ వేడుక నిర్వహించటానికి ఎన్నో నెలల ముందునుండి సమాయత్తమౌతుంటారు. వాల్మీకి రామాయణంలో ఈ వివాహమహూతంసవాన్ని ఎంతో సుందరంగా వర్ణించటం జరిగింది. కన్యాదాన మహూత్సవ సమయమున దేవతలు, ఋషులు 'బాగు, బాగు' అని ప్రశంసించిరి దేవదుంధుబులు మ్రోగెను. అద్భుతముగా పూలవాన కురిసి, చూచువారి కనువిందు గావించెను. అప్సరసలు నృత్యము గావించిరి. గంధర్వులు కమ్మగా గానము చేసిరి. ఈ సుమంగళ దృశ్యాన్ని ఎంత వర్ణించినా తక్కువగానే కాన్పట్టును. చైత్రశుద్ధ నవమినాడు పున్వరసు నక్షత్రములో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిన్మహూర్తంలో శ్రీరామచంద్రమూర్తి దశరథుని కుమారునిగా జన్మించినట్లు వాల్మీకి రామాయణం మనకు తెలుపుతున్నది. అందువలన ఈ పుణ్యదినమే మనం అనాదిగా 'శ్రీరామనవమి' పండుగగా జరుపుకుంటున్నాము. శ్రీ సీతారాముల కళ్యాణము జరిగినదీ ఈ రోజే మరియు శ్రీరామచంద్రమూర్తి రావణుని వధించి అయోధ్యకు తిరిగి వచ్చిది కూడా ఈ రోజే. అందువలన ఈ రోజు ప్రతి హిందువుకు ఎనలేని సంతోషదాయకమైనదినం. ఆయన సరస, సౌమ్య, కరుణ భరిత నిర్మలాత్ముడు. సత్యవాక్పరిపాలనా దురంధరుడు. శ్రీరాముని శాసనం. భూమండలం అంతటా వ్యాపించి ఉన్నందున ఆయనను మన సార్వభౌమునిగా అభిషేకిస్తాము. ఆరాధిస్తాము. ఆయన సకల చరాచర జగత్తును పాలిస్తూ సర్వదా ఇల నివసించిన అద్వితీయుడు. నవమి తిథి సూర్యోదయం దాటి ఉన్న రోజున శ్రీరామ నవమిగా జరుపు కుంటూ ఆయనకు సార్వభౌమ పట్టాభిషేకం చేయాలి. ఈ రోజున ప్రతీ హిందువు తప్పనిసరిగా శక్తికొలది సకల పరివార సమేతుడైన శ్రీరామచంద్రమూర్తి పటాన్ని గాని, విగ్రహాన్ని గాని ఉంచి పూజించాలి. శ్రీరామునితో హనుమంతుని పటం ఉంచటం మరచిపోకూడదు. అందంగా పసుపు, కుంకుమలతోనూ, అష్టదళ పాద పద్మాలతోను అంకరించిన పీటపై కొత్త బట్టపై బియ్యము అరంగుళము మందంగా చదరముగా పోసి చదునుగా ఏర్పాటు చేయాలి. పూజామందిరాన్ని శక్తికొలది అలంకరించి శ్రీరామ పూజి వైభవంగా కలనుకింపుగా చేసుకోవటానికి సర్వం సిద్ధం చేసుకోవాలి. పూజామందిర మధ్యలో కలశమునూ, కొబ్బరికాయను అమర్చి, ఎర్రని పట్టుబట్టను కిరీటంలా అమర్చాలి. ఈ కలశం వెండిదైనా, రాగిదైనా, కంచుదైనా వాడవచ్చును. పంచవర్ణములుగాని, చక్కని మామిడాకులుగాని కలశంలో వేయాలి. విష్వక్సేన ఆరాధనగాని, విఘ్నేశ్వర పూజగాని చేసి, కళశపూజ, మండప ఆరాధన చేయాలి. పురుషసూక్త విధానంతోగాని, పౌరాణికంగాగాని పూజ చేయవచ్చును. శ్రీరామ అష్టోత్తర శతకము, శ్రీ సీతా అష్టోత్తర శతకము, అంజనేయ అష్టోత్తర శతకముతో పూజ భక్తి శ్రద్ధలతో చేయాలి. తులసీ దళములతో శ్రీరాముని, మారేడు దళములతో శ్రీసీతాదేవిని, తమపాలకులతో శ్రీ అంజనేయుని అర్చిస్తే కలిగే ఫలితాలు అసంతాలు, అనన్యసామాన్యాలు రంగురంగు పూమాలలతో అలంకరించాలి. శ్రీస్వామివారికి షోడషోపదారాలతో పూజను సుసంపన్నం చేయాలి. రుచికరమైన పానకం, వడపప్పు, చక్కెరపొంగలి, మధురఫలాలు నైవేద్యమివ్వాలి. ఆనంద కర్పూర నీరాజనాన్ని కడు రమ్యంగా సమర్పించాలి. ఈ రోజు చేసే విష్ణు సహస్ర నామపారాయణ ఫలితాన్ని గుణించటం ఎవ్వరి వల్లా కాదు. శక్తి కొలది బంధుమిత్రులతోకూడి శ్రీరామ నామ జపంగాని, రామాయణ పారాయణగాని చేయటం సర్వోత్తమం. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు మనుష్యరూపంలో జన్మించి సకల జగత్తుకు మార్గ దర్శకుడైనాడు. అన్ని జీవరాసులలోను ఉత్తమమైనది మనుష్యజన్మ. ఆ జన్మ సార్థకం కావాలంటే అత్యుత్తమమైన జీవన విధానాలు కావాలి. విధాన రూపకల్పనే కాకుండా అవి అనుసరించినప్పుడే సరియైనభావనలు సంతరించుకుంటాయి. మానవ జీవనం ఏ విధంగా ఉండాలో, చేయకూడని కార్యక్రమాలు ఏమిటో విశదపరచిన శ్రీరాముడు లోకారాధ్యుడు. సకల భువనాలకు అధిపతి అయిన శ్రీరాముడు, మనష్యజీవన విలువలకు కట్టుబడిన ఆరద్యమూర్తి శ్రీరాముడు పలికిన పలుకులకు తిరుగులేదు. శ్రీరాముని బాణానికి ఎదురులేదు. శ్రీరాముని హక్కు అసత్యం కాదు, శ్రీరాముని బాణం వెనుతిరగదు. శ్రీరాముడు తన అవతార కాలంలో ఎటువంటి మాయలు ప్రదర్శించలేదు. కాని ఆయన నామము ఎన్నో అద్భుతాలు సృష్టించినది. ప్రాణభయం నుండి కాపాడబడిన సుగ్రీవుడు, సంపాతి మనకు రామాయణంలో కనిపిస్తారు. శ్రీరామ నామ పారాయణంలో జీవితం గడపిన శబరి, శ్రీరామ దర్శనంతో జీవనదియైన శబరిగా మారిపోయింది. ప్రాణత్యాగం చేసుకోబోయిన సీతామాతకు హనుమ నోటివెంట పలికిన శ్రీరామనామము జీవనాన్ని ఇచ్చింది. రామనామమే ఊపిరిగా భావించిన శ్రీహనుమ చేసిన అనన్యసామాన్య సాహసై కార్యాలు మరచరుట ఎవ్వరికీ సాధ్యంకాదు. రామ నామ పారాయణకే తమ జీవితాలు అంకితం చేసిన భక్తరామదాసు త్యాగయ్య, పోతన, తులసీదాసు వంటి మహానుభావులు ఎందరో ఉన్నారు. శ్రీరామ నామములోని మాధుర్యం మరే నామ సంకీర్తనలో మనకు కనబడదు. తనభార్యను అపహరించితప్పుచేసిన రావణబ్రహ్మలోని మంచి గుణాలను స్మరించిన మానవతామూర్తి శ్రీరామ చంద్రమూర్తి. మనందరం భక్తిశ్రద్ధలతో ఈ రామనవమి రోజున శ్రీరామచంద్ర మూర్తి కళ్యాణ్యాన్ని ఆచరించి, పూజిచేసి తరిద్దాం. లోకానికి సుఖశాంతులు కలిగేందుకు మనవంతు కృషి చేద్దాం. శ్రీ సీతారాముల వివాహమ హూత్సవానికి అందరూ తరలి వెడదాం. చూసి తరిద్దాం. జై శ్రీరామ్.

**శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే**
**సహస్రనామ తత్త్యుం రామ నామ వరాననే !!**

అందరికీ శ్రీ శోభకృత్ నామ సంవత్సర శ్రీరామనవమి శుభాకాంక్షలు.
సర్వేజనా సుఖినోభవస్తు.

**- దేవులపల్లి పద్మజ**



## శ్రీ సీతారామ కళ్యాణాక్షతలు


భూభువన-దివ్య కళ్యాణమంటపానికి
పచ్చని మామిడి తోరణాలు రెపరెపలాడగ
పసిడి కాంతులభద్రాది పెండ్లి పీటలపై
జరిగే శ్రీ సీతారామకళ్యాణం విశ్వ కళ్యాణప్రదం !!
నాడు మిధిలలో శివుని విల్లు ఫెల్లున విరుగ
సకల లోకాల సంతసాల హరివిల్లు విరిసె
సీతారాముల కళ్లల్లో కళ్యాణ ప్రభులు
విథిల అయోధ్యలలో సంబరాలు మిన్నుతాకె !!
సీతామ్మ కరకమలాల పద్మరాగాలై రాజిల్లు
ముత్యాల తలంబ్రాలు । శ్రీరాముని నీలదేహ
కాంతికి ఇంద్ర నీలాలై భాసిల్లి జలజలారాలగా
అఖిల లోకాలు తిలకించి పరవశించె !!
దివినుండి ముక్కోటి దేవతలు పూలజల్లును
కళ్యాణమూర్తులైన సీతారాములపై కురిపించ
సప్తమహర్షులు ప్రజలెల్ల సంతసించగ
ధరను, ధర్మస్థాపనకు శ్రీకారం చుట్టుకొన్నది !!
శ్రీ సీతారాముల పెళ్లిముత్యాల తలంబ్రాలు
రామదాసు రామభక్తి కీర్తిన మకరందాలు
తానీషా ప్రభుని సమతాభావసారభాలు
సకల మానవాళిని బ్రోచే శ్రీకర కళ్యాణాక్షతలు !!


- 'కళ్యాణశ్రీ'జంధ్యాల వేంకటరామశ్రాస్తి

## వేగంగా వ్యాయామం !

శారీరకంగానే కాదు, మానసికంగానూ ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం తోడ్పడుతుందన్నది తెలిసిందే. అయితే రోజుకి గంట సేపు చేయలేకున్నా ఓ ఆరు నిమిషాల పాటు వేగంగా చేయడంవల్ల మెదడు పనితీరు మెరుగవుతుందట. ఏరోబిక్స్ లేదా సైక్లింగ్ చేసేవాళ్లలో మెదడు పనితీరుకి సంబంధించిన బిడిఎన్ఎఫ్ అనే ప్రొటీన్ శాతం పెరుగుతున్నట్లు గుర్తించారు. దానివల్ల వృద్ధాప్యంలో ఆలోచనాశక్తి తగ్గకుండా ఉంటుందట. అదెలా అన్నది తెలియకున్నా మెదడు కణాలు చురుకుగా ఉంచడానికి ఇది తోడ్పడుతున్నట్లు న్యూజిలాండ్‌కు చెందిన ఒటాగొ యూనివర్సిటీ నిపుణులు గుర్తించారు. అంతేకాదు, ఇది జ్ఞాపకశక్తిని పెంచుతండదనీ వయసుతోపాటు వచ్చే నరాల క్షీణతని తగ్గిస్తుందనీ జంతువుల్లో చేసిన పరిశోధ నల్లో తేలింది. ఇందుకోసం వీళ్లు కొందరిని ఎంపికచేసి ఇరవై గంటలపాటు ఉపవాసం ఉండేలా చేయడంతోపాటు 90 నిమిషాలపాటు తక్కువ వేగంతోనూ, ఆరు నిమిషాలు అధిక వేగంతోనూ సైకిల్‌ను తొక్కించారట. అందులో నెమ్మదిగా గంటన్నరపాటు సైకిల్ తొక్కడంతో పోలిస్తే, వేగంగా తొక్కినవాళ్లలోనే బిడిఎన్ఎఫ్ ప్రొటీన్ శాతం పెరిగిందట. దీని ఆధారంగా రోజై ఓ ఆరు నిమిషాలైనా వేగంగా వ్యాయామం చేయడం మంచిది అంటున్నారు. ❑

## మామిడి రుచులు





### పానకం ..

**కావలసిన పదార్థాలు :** బెల్లం - 3 కప్పులు, మిరియాల పొడి - 3 టీ స్పూన్లు ఉప్పు - చిటికెడు , శొంఠిపొడి - టీ స్పూన్, నిమ్మరసం - మూడు టీ స్పూన్లు నీరు : 9 కప్పులు

**తయారీ విధానం :** ముందు బెల్లాన్ని మెత్తగా కొట్టుకుని.. నీళ్లలో కలుపుకోవాలి. బెల్లం మొత్తం కరిగాక.. పలుచని క్లాత్‌లో వడకట్టాలి. ఇందులో మిరియాలపొడి, శొంఠి పొడి, ఉప్పు, యాలకల పొడి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. అంతే పానకం సిద్ధమైనట్లే.

### 'వడ'పప్పు

**కావలసిన పదార్థాలు...** పెసరపప్పు - కప్పు కిరీ - ఒక ముక్క , పచ్చి మిర్చి - 1 (తరగాలి), కొత్తిమీర తరగు - టీ స్పూన్, కొబ్బరి తురుము - టేబుల్ స్పూన్ ఉప్పు - తగినంత

**తయారీ విధానం :** పెసరపప్పును నాలుగు గంటలు నీళ్లలో నానబెట్టాలి. నీటిని వడకట్టేసి, పప్పు ఒక గిన్నెలో వేయాలి. దాంట్లో కీరా తరుగు, పచ్చిమిర్చి, కొత్తి మీర, కొబ్బరి, ఉప్పు వేసికలపితే వడపప్పు రెడి అయినట్లే ఈ ప్రసాదాలను స్వామి వారికి నివేదన చేసి భక్తులకు వితరణ చేయాలి.

### మామిడికాయ పులిహోర

**కావలసినవి :** బియ్యం-రెండు కప్పులు, పచ్చిమామిడికాయ- ఒకటి, నూనె-రెండు టేబుల్ స్పూన్లు, ఆవాలు-ఒక టీస్పూన్, ఇంగువ-చిటికెడు, ఎండుమిర్చి-ఒకటి, మినపప్పు-ఒక టీస్పూన్, శనగపప్పు-ఒక టేబుల్‌స్పూన్,పచ్చిమిర్చి-రెండు, ఉప్పు-రుచికి తగినంత, పసుపు-చిటికెడు, కరివేపాకు-రెండు రెమ్మలు, వేరుశనగలు-ఒక టేబుల్‌స్పూన్.


**తయారీ విధానం :** ముందుగా బియ్యాన్ని శుభ్రంగా కడిగి అన్నం వండుకోవాలి. తరువాత ఒక వెడల్పాటి ప్లేట్‌లోకి తీసుకుని చల్లార బెట్టుకోవాలి. ఒక బౌల్‌లో మామిడికాయ తురుము తీసుకుని కొద్దిగా పసుపు, కొద్దిగా ఉప్పు కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కొద్దిగా నూనె పోసి వేడి అయ్యాక ఆవాలు, ఎండుమిర్చి వేయాలి. తరువాత ఇంగువ, మినపప్పు, శనగప్పు, వేరుశనగలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి వేయించాలి. ఈ పోపుని అన్నంలో కలుపుకోవాలి. తరువాత మామిడికాయ తురుము వేసి కలియబెట్టుకోవాలి. రుచికి తగిన ఉప్పు వేసుకుని వడ్డించుకోవాలి.



### మామిడి మిరియాల చారు...

**కావాల్సినవి :** మీడియమ్ సైజు మామిడికాయ-ఒకటి, కందిపప్పు-పావుకప్పు, ఉప్పు-తగినత, మిరియాలు- చెంచా, పసుపు-చిటికెడు, మెంతులు- అరచెంచా, జీలకర్ర-చెంచా, వెల్లులి రెబ్బలు-అయిదు, ఆవాలు-కొద్దిగా, కరివేపాకు-కొద్దిగా, ఇంగువ-చిటికెడు, నూనె, ఎండుమిర్చి-తాలింపులోకి సరిపడా.

**తయారీ :** మామిడికాయకు చాకుతో గాట్లుపెట్టి ఒక గిన్నెలో ఉంచి దాంట్లో సగం వరకూ నీళ్లు పోయాలి. స్టౌ మీద సిమ్‌లో ఉడికించుకోవాలి. పప్పుని కుక్కర్ లో వేసి తగినన్ని నీళ్లు పోసి మెత్తగా ఉడికించి, మెదిపి పక్కన పెట్టుకోవాలి. మామిడికాయ చల్లారాక పొట్టు తీసేసి గుజ్జుని చేత్తో మెత్తగా మెదపాలి. కడాయిలో మిరియాలు, ఎండుమిర్చి, మెంతులు దోరగా వేయించి మిక్సీ పట్టు కోవాలి. తాలింపు వేయడానికి పాత్ర పెట్టుకొని నూనె వేసి వేడి య్యాక జీలకర్ర, ఆవాలు, వెల్లుల్లి, రెండు ఎండుమిర్చి, వేసి అవి వేగాక కరివేపాకు ఇంగువ వెయ్యాలి. దీంట్లో మెదిపి పెట్టు కున్న పప్పు, మామిడికాయ గుజ్జు తగినన్ని నీళ్లు, పసుపు వేసి బాగా కలపాలి. ఎండుమిర్చి, మిరియాల పొడి వేసి మూత పెట్టుకొని పది నిమిషాలు మరిగించాలి. చివర్లో కొద్ది కొత్తిమీర వేసుకొని సర్వ్‌చేసుకుంటే సరి. ❑



### చెలి చిట్కా



విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

## వ్యధ

## సమాజాన్ని గమనిస్తే పరిష్కారం స్ఫురిస్తుంది



ప్రశ్న: పవిత్రమైన మా ప్రేమకు పెద్దలు అడుగడుగునా అవరోధాలు కల్పిస్తున్నారు. నా ప్రేమను వ్యామోహంగా కొట్టి పడేస్తున్నారు. నేను ఇష్టపడిన అబ్బాయిని చంపేస్తామని బెదిరిస్తున్నారు. అతని ఇంటికి వెళ్ళి వారి వృద్ధ తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేశారు. దీంతో అతపి తల్లిదండ్రులు కూడ మా ప్రేమకు మద్దతు తెలుపలేకపోతున్నారు. అతన్ని పెళ్లి చేసుకుంటానంటే నా కాళ్ళు చేతులు విరిచేసి మూలకూర్చో పెడతామని బెదిరిస్తున్నారు. అలాగే నన్ను ప్రేమించిన పాపానికి ఆ అబ్బాయిని చంపేస్తాను హెచ్చరికలు జారీ చేస్తున్నారు. డాక్టరుగా చదివి, ఉద్యోగం చేస్తూ నా కాళ్ళ మీద నేను నిలబడుతున్నాను. అయినప్పటికి మా తల్లి తండ్రులు, చిన్నాన్న , మేనమామ నా మాటకు విలువ ఇవ్వడంలేదు. అతను ఎంబిఎ చదివి కొన్నాళ్ళు ఉద్యోగం చేశారు. లాక్‌డౌన్ కాలంలో ఉద్యోగం పోయింది. మళ్లీ మంచి ఉద్యోగానికై పెద్ద సంస్థల చుట్టూ తిరుగుతున్నారు. మా ఇద్దరి మనసులు కలిసినప్పటికి కొలువేలేదు. అతనికి ఉద్యోగం లేక పోవడం మా కులం కాకపోవడం, నా కంటే తక్కువ చదువుకోవడం, మా కంటే ఆర్థికంగా కింది స్థాయిలో ఉండటం లాంటి సాకులు చూపుతున్నారు. ప్రేమ పవిత్రమైనదని, దానికి కులం, మతం, డబ్బు, హోదాలతో పనిలేదని ఎంత చెప్పినా మావారు సమ్మతించడం లేదు. మాది అనంతపురం జిల్లా, మా నాన్న పెద్ద కాంట్రాక్టరు మాకు యాభైకోట్ల ఆస్తి ఉంటుంది. నాకు ఒక తమ్ముడు ఉన్నాడు. నా వయస్సు 26 సంవత్సరాలు నేను ప్రేమించిన అబ్బాయిది శ్రీ కాకుళం జిల్లా, వయసు 28. అతనికి ఒక చెల్లెలు ఉంది. వారి తల్లిదండ్రులు చిన్న చిల్లర కొట్టుపెట్టుకుని జీవిస్తున్నారు. వారికున్న చిన్న ఇల్లు నగలు, వ్యాపారం పెట్టుబడి అంతా కలిపితే 50 లక్షలు ఆస్తి ఉంటుంది. మాకు మా తల్లితండ్రులు చిల్లి గవ్వ ఇవ్వకపోయినా బ్రతకగలము. నేను స్వంతంగా క్లినిక్ పెట్టుకున్నా జీవించ గలము. అతనికి ఉద్యోగం రాకపోయినా నేనే అతన్ని జీవిత కాలం పోషించగలను. ఒక వేళ అతనికి కూడా ఉద్యోగం వస్తే మరింత హాయిగా బ్రతకగలము. నేను చెన్నైలోని ఒక కార్పొరేట్ హాస్పిటల్లో పనిచేస్తున్నప్పుడు అతను పరిచయం అయ్యారు. ఒకసారి మోటారు సైకిల్‌లో వెళ్తూ కిందపడి, గాయాలు కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చారు. అబ్బాయి కొంత స్మార్ట్‌గా ఉన్నాడు చికిత్స కోసం నాలుగైదు సార్లు ఆసుపత్రికి రావడంవల్ల మా ఇద్దరి మధ్య పరిచయం స్నేహంగా బలపడింది. అది ప్రేమగా మారింది. పెళ్లి కూడా చేసుకుందామని నిర్ణయించుకున్నాము. ఇంటిలో కొవిడ్ వల్ల లాక్‌డౌన్ ప్రకటించడంవల్ల అతనికి ఉద్యోగం పోయింది. మళ్లీ ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్లి చేసుకుందామని నిర్ణయించుకున్నాము. అతనికి ఉద్యోగం రావడం ఆలస్యం అవుతున్నందున పెళ్లి చేసుకుని తరువాత ప్రయత్నిద్దామని భావించాము. పెద్దల సమ్మతితో పెళ్లి చేసుకోవడం మంచిదని ముందు వారి తల్లిదండ్రులకు తెలిపాము. తొలుత వారు సందేహించి నప్పటికి, నా మాట మీద నమ్మకంతో. మా అమ్మ, నాన్న తీవ్రంగా మండిపడ్డారు. వెంటనే హితోపదేశాలు చేయించారు. నేను ఎంతకు సమ్మతించకపోవడంతో తీవ్రంగా మందలించారు. బయపెట్టి నన్ను ఉద్యోగానికి రాజీనామా చేయించారు. ఇంట్లోనే పెట్టుకుని పి.జికి ప్రిపేర్ కమ్మని ఒత్తిడి తెస్తున్నారు. నన్ను బెదిరించడమే కాకుండా అతన్ని బెదిరిస్తున్నారు. దీంతో వారి తల్లిదండ్రులు కూడ వెనకడుగువేస్తున్నారు. అయినా అతను మాత్రం ధైర్యం వీడలేదు. మేము ఇద్దరం మేజర్లు కాబట్టి పోలీసులను ఆశ్రయించి పెళ్లి చేసుకుందామని భావిస్తున్నాము. లేదా ఇంకొన్నాళ్ళు ఆగి అతనికి ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్లి చేసుకుంటే మంచిదని అనుకుంటున్నాము. ఈ దశలో మా పవిత్ర ప్రేమను బ్రతికించుకునే మార్గం చెప్పండి.

- ఒక సోదరి, అనంతపురం



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు


జవాబు: అమ్మా మీ ప్రేమ మీ దృష్టిలో పవిత్రమైనదే. కానీ సమాజం దృష్టిలో మాత్రం అపరిపక్వం అన్న భావం కలుగుతుంది. మీ తల్లి దండ్రులు మీది ప్రేమకాదు వ్యామోహం అనడంలో కూడ కొంత వాస్తవం ఉంది. ప్రేమ అన్నది పవిత్రం అవడంలో ఏ మాత్రం సందేహం లేదు. డాక్టరుగా చదివిన మీరు ఎంబిఎ అబ్బాయిని ప్రేమించడంలోని ఔచిత్యం చెప్పండి. అలాగే యాభైకోట్ల ఆస్థి ఉన్న మీరు, మీ ఆస్తితో పోలిస్తే ఒక శాతం ఉన్న వ్యక్తిని ఎందుకు పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారో ఆలోచించండి. మీరు పి.జి కూడ చేసి, పెద్ద ఆసుపత్రిలో పనిచేస్తూ నెలకు నాలుగైదు లక్షలు సంపాదించే స్థితికి ఎదిగే అవకాశం ఉంది. అలాంటి స్థితిలో ఉద్యోగం దొరక్క మీపై ఆధారపడే భర్తను ఇప్పటిలాగే గౌరవంగా చూడగలరా? ఆరాధించగలరా? ప్రేమించగలరా? ప్రశ్నించుకోండి ఒక వేళ మీరు కేవలం ఎంబిబిఎస్ డాక్టరుగా చిన్న క్లినిక్ పెట్టుకుని కొద్దిపాటి సంపాదనతో మీ బంధువులు, మిత్రులతో సమానంగా జీవించగలరా ఆలోచించండి.

ఉద్యోగం, హోదా, సంపాదన పెరిగిన తరువాత కూడ పేద భర్తపై ప్రేమ చెరిగి పోకుండా ఉంటుందన్న గ్యారెంటీ ఉందా? ఈ అన్ని ప్రశ్నలకు మీ వద్ద సమాధానం ఉంటే అందరిని ఎదిరించి పెళ్ళి చేసుకోండి. సమాజం పోగడలను గమనిస్తే మీకు పరిష్కారం స్ఫురిస్తుంది. ❑



# 500 మంది ఫైటర్స్‌తో యాక్షన్ ఎపిసోడ్

డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీస్, రోల్స్ చేస్తూ హీరోగా తనదైన వెర్సటాలిటీ తో మెప్పిస్తున్న స్టార్ నందమూరి కళ్యాణ్ రామ్.. ఆయన తాజా చిత్రం డెవిల్... దేవాన్ష్ నామా సమర్పణలో అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై నవీన్‌మేడారం దర్శకత్వంలో అభిషేక్ నామా ఈ పీరియాడిక్ డ్రామాను నిర్మిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ ఫైనల్ స్టేజ్‌కు చేరు కుంది. ప్రస్తు తం క్లైమాక్స్ చిత్రీకరిస్తున్నారు. 500 మందితో ఈ ఫైట్‌ను తెర కెక్కించటం విశేషం.. నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ, మా బ్యానర్‌లో ప్రతిష్టా త్మకంగా రూపు దిద్దుకుంటున్న చిత్రమన్నారు. కొత్త సినిమాల ను ప్రేక్షకులకు అందించాలనే తపన ఉన్న మా నందమూరి కళ్యాణ్ రామ్ మరో



డిఫరెంట్ అవతార్‌లో ఆకట్టుకోబోతున్నారని అన్నారు. సినిమా అనుకున్న ప్లానింగ్ ప్రకారం జరుగు తోం దన్నారు. ప్రస్తుతం క్లైమాక్స్‌ను చిత్రీకరిస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్ని అప్‌డేట్స్‌ను అందిస్తామన్నారు.

# 'గేమ్ చేంజర్' ఫస్ట్‌లుక్



గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ గేమ్ చేంజర్ అనే టైటిల్‌ను ప్రకటించారు. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్ ఈమూవీని నిర్మిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా గేమ్ చేంజర్ టైటిల్ రివీల్ వీడియో, ఫస్ట్‌లుక్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఇందులో ఆయన బైక్‌పై కూర్చుని వెనక్కి తిరిగి చూస్తున్న స్టైలిష్ లుక్‌లో చరణ్ కన్పిస్తు న్నారు. ఈచిత్రంలో కియారా అద్వానీ, అంజలి, సముద్రఖని, ఎస్‌జె సూర్య, శ్రీకాం త్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.



న్యూ ఫోటో లుక్: సాక్షి అగర్వాల్

# సంబరాలతో సేవ చేస్తున్న 'నాట్స్'

సరిగ్గా వందేళ్ల క్రితం తెలుగు వారందరూ సగర్వంగా ఇతను మావాడు అని చెప్పుకునే ముగ్గురు తెలుగు సినిమా మహనీయులు జన్మించారు. వారే ఘంటసాల, అల్లు రామలింగయ్య, నందమూరి తారక రామారావు.. వీరి శతజయంతి ఉత్సవాలను మే 26,27,28 తేదీల్లో న్యూజెర్సీలో ఘనంగా నిర్వహించటానికి భారీ ఏర్పాట్లు చేస్తోంది 'నాట్స్' (ఉత్తర అమెరికా తెలుగు సమితి)... ఎంతో ప్రేమతో నిర్వహిస్తున్న ఈ వేడుకల వివరాలను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నాట్స్



ప్రెసిడెంట్ బాపు నూతి, కన్వీనర్ శ్రీధర్ అప్పసాని, డిప్యూటీ కన్వీనర్ రాజ్ అల్లాడ మీడియాతో మాట్లాడారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖనిర్మాత అల్లు అరవింద్, జయసుధ, ఆస్కార్ గ్రహీత చంద్రబోస్, సాయికుమార్, ఆలీ, ఆది సాయికుమార్‌లతో పాటు అవసరాల శ్రీనివాస్, దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, బి.గోపాల్, గోపీచంద్ మలినేని, సిరాశ్రీ, గాయకులు సింహా, దినకర్ పాల్గొన్నారు. నాట్స్ అధ్యక్షుడు బాపు నూతి మాట్లాడుతూ, తెలుగువారికి ఏకష్టం వచ్చినా తమవంతు పరిష్కారం చూపించటమే కాకుండా అక్కడున్న తెలుగువారికి సామాజిక, ఆర్థిక సంక్షేమాన్ని నాట్స్ సమకూరుస్తుం దన్నారు. ఈ ఏడాది సంబరాల్లో భాగంగా తెలుగు పెద్దల శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నామన్నారు.తెలుగు పరిశ్రమ నుంచి ప్రముఖులు ఎంతో మంది అమెరికాలోని న్యూజెర్సీకి వచ్చిన పాల్గొననున్నారని తెలిపారు.

# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'మ్యూజిక్ స్కూల్'

షర్మన్ జోషి, శ్రియాశరణ్, పాన్ సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం మ్యూజిక్ స్కూల్.. ఇళయరాజా సంగీతం సారధ్యం వహిస్తున్న మల్టీ లింగ్వల్ మ్యూజికల్ మూవీ మే12న విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా హైదరాబాద్‌లో మేకర్స్ మీడియాతో మాట్లాడారు.. ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆయన చేతులమీదుగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. అనంతరం దిల్ రాజు మాట్లాడారు.. సినిమాపై ప్యాషన్ ఎలా ఉంటుందనటానికి ఇది ఉదాహరణగా తెలిపారు. దర్శకుడు పాపారావు సినిమాపై ప్యాషన్‌తో తన జాబ్‌కి రిజైన్ చేసి సినిమా రంగంలోకి రావటం జరిగిందన్నారు. ఇపుడు ఎడ్యుకేషన్‌లో పిల్లలు చాలా ఒత్తిడికి గురవుతున్నారన్నారు.. ఫ్యామిలీస్‌లో



ఉండే సమస్య ఇపుడు పిల్లలపై ఎడ్యుకేషన్ వల్ల ఎంత ప్రెషర్ పడుతుందనేది తెలియజేసేలా ఈ చిత్రం ఉంటుందన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఐఎఎస్ అధికారి, పాపారావు బియ్యాల ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు తల్లిదండ్రులు, టీచర్స్, సమాజం పిల్లలపై చదువు పేరుతో ఒత్తిడిని పెంచేస్తున్నారని అన్నారు. నిజానికి ఇదొక సీరియస్ పాంట్ అన్నారు. అయితే దీన్ని సంగీత రూపంలో వినోదాత్మకంగా చెప్పటానికి ప్రయత్నిస్తున్నామన్నారు. యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. యామిని ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈచిత్రానికి హిందీ, తెలుగు చిత్రీకరించి తమిళంలో అనువాదం చేసి మే12న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. హిందీలో పివిఆర్, తెలుగులో దిల్‌రాజు ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా 'ఆదిపురుష్' ప్రమోషన్స్

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జంటగా నటించిన సినిమా 'ఆదిపురుష్'.. రామాయణ ఇతిహాసం ఆధారంగా రూపొందిన ఈ మూవీ జూన్ 16న విడుదల కానుంది.. శ్రీరామ నవమి నుంచి దేశ్యాప్తంగా ప్రమోషన్స్ మొదలు కానున్నాయి.. ఈసందర్భంగా దర్శకుడు ఓంరౌత్, నిర్మాత భూషణ్‌కుమార్ మాతా వైష్ణోదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి ఆశీస్సులు అందుకున్నారు.. ఈఏడాది మోస్ట్ అవైటెడ్ మూవీగా నిలిచిన ఆదిపురుష్‌లోప్రభాస్ శ్రీరాముడి



గా, కృతిసనన్ సీతగా, సైఫ్‌ఆలీఖాన్ రావణాసురుడుగా నటించారు.. హనుమంతుడిగా సన్నీ సింగ్ నటించారు. చెడుపై గెలిచిన మంచిని చూపిస్తూ... ఆధునిక కాలానికి అన్వయించి రాబోతున్న ఆదిపురుష్‌తో ప్రభాస్ మరో భారీ హిట్‌కు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇప్పటికే అన్నికార్యక్రమాలు

**టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్‌అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం మీటర్.. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. హీరోయిన్‌గా నటించిన అతుల్య రవి మీడియాతో మాట్లాడారు**



# ఫీల్‌గుడ్ లవ్ స్టోరీస్ చేయాలని ఉంది.

**తెలుగు పరిశ్రమలోకి రావటం ఎలా అన్పిస్తోంది?**

తెలుగు పరిశ్రమలోకి రావాలని బలంగా కోరుకున్నాను. దేవుడి దయ వలన మైత్రీ మూవీస్, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి ప్రముఖ సంస్థలు నిర్మిస్తున్న పక్కా కమర్షియల్ మూవీలో అవకాశం రావటం ఆనందంగా ఉంది. కథ చెప్పినపుడే చాలా నచ్చింది.. అంతకుముందే కిరణ్‌అబ్బవరంతో ఎస్ఆర్ కల్యాణ మండపం సినిమా చేశాను. చాలా నచ్చింది

**కథలో మీకు నచ్చిన ఎలిమెంట్స్ ఏంటి?**

మీటర్ పక్కా కమర్షియల్ మూవీ. ఇందులో అద్భుతమైన ఎమోషన్స్ కూడ ఉన్నాయి.. ఒక కమర్షియల్ సినిమాలో ఎమోషన్స్ ఉన్నపుడు అందరూ కనెక్ట్ అవుతారు.. పాటలకు కూడ చాలా బాగున్నాయి.. భారీసెట్‌లో ఒక సాంగ్ చేశాం.. ఫాదర్ సెంటిమెంట్ కీలకంగా ఉంటుంది.

**తెలుగు ఎపుడు నేర్చుకున్నారు?**

మీటర్ సినిమా చేస్తున్నపుడే (నవ్వుతూ).. సినిమాలు చూస్తూ, టీంతో మాట్లాడుతున్నపుడు అలా వచ్చే సింది.. ఇంకా చక్కగా నేర్చుకోవాలి.

**మీటర్‌లో మీపాత్రలో ఎలా ఉంటుంది?**

ఇందులో నాపాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. అబ్బాయిలు అంటే ఇష్టం లేని పాత్రలో కన్పిస్తాను.. నా పాత్ర సీరియస్‌గా ఉంటుంది. కానీ అందులో నుంచే కామెడీ జనరేట్ అవుతుంది.. నా పాత్ర ఫస్ట్‌హాఫ్‌లో చాలా కామెడీగా ఉంటుంది.

**ఇది మీకు కొత్త పరిశ్రమ కదా.. దీనికి అలవాటు పడటానికి ఎంత సమయం పట్టింది?**

నాకు అలాంటి ఫీలే లేదండి. .కథ విన్నపుడే చాలా కంఫర్టబుల్‌గా అన్పించింది.. లుక్ టెస్ట్ అయిన తర్వాత నేరుగా షూటింగ్‌కు వెళ్లాం.. కిరణ్‌గారు కూడ చాలా ఫ్రెండ్లీ .

**ఎలాంటి జోనర్స్ చేయాలని ఉంది?**

ఫీల్‌గుడ్ లవ్ స్టోరీస్ చేయాలని ఉంది.. అలాగే రస్టిక్ సినిమాలు కూడ చేయాలని ఉంది..

**కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టులు?**

తమిళలో హారీష్ కళ్యాణ్‌తో డిజల్ సినిమా చేస్తున్నా.. ఇంకొన్ని చర్చల దశలో ఉన్నాయి.

# రామ్ పోతినేని మూవీ రిలీజ్ డేట్

బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం బోయపాటిరాపో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఈచిత్రంలో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తోపాటు యాక్షన్, మాస్ ఎక్కువగా ఉండబోతున్నాయి.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తు



న్నారు. తాజాగా ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు. అక్టోబర్ 20న థియేటర్లలోకి రానుంది. మాస్‌తోపాటు ఫ్యామిలీస్‌ను మెప్పించే సినిమాకి ఇది సరైన తేదీ. అని పేర్కొన్నారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో రామ్ తన చేతితో గంగిరెరడ్డిని లాగుతూ పోస్టర్‌లో రగ్డ్, మాస్‌గా కన్పించారు. బోయపాటి శ్రీను రామ్‌ను మాస్ క్యారెక్టర్‌లో చూపిస్తున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం అన్ని సౌత్ భాషల్లో విడుదల కానుంది.

# 'మిస్టర్ బ్రమ్మా' ఏంటి ఈ డ్రామా?

మేఘాంశ్ శ్రీహరి, రియా సచ్‌దేవ ప్రధానపాత్రల్లో నూతన దర్శకుడు జి.భవానీశంకర్ దర్శ కత్వంలో ఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై సంధ్యారాణి, స్వ రూపరాణి నిర్మిస్తున్న చిత్రం మిస్టర్ బ్రమ్మ ఏంటి ఈ డ్రామా?తాజాగా ఈచిత్రం ప్రారంభోత్సవం గ్రాండ్‌గా జరిగింది.. హీరో మంచు మనోజ్ క్లాప్ ఇచ్చారు. చోటా కెనాయుడు కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి దర్శకుడు బాబీ కొల్లి గౌరవ దర్శకత్వం వహించారు.. మంచ మనోజ్, బాబీ కొల్లి, చోటా కెనాయుడు టైటిల్ పోస్టర్ ను విడుదల చేశారు. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ యూనిట్‌కు శుభా శీస్సులు తెలిపారు ప్రముఖ తారాగణం నటిస్తోంది. హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ, మా నిర్మాతలు చాలా గొప్ప సపోర్ట్ ఇచ్చారన్నారు. నిర్మాతకు మరోసారి ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు భవానీ శంకర్ మాట్లాడూత, ఈ కథను ఎక్కడా రాజీపడ కుండా గొప్పగా నిర్మిస్తున్న నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు. గోపీసుందర్, రియా సచ్‌దేవ, నిర్మాత మాట్లాడారు.



# 'శాకుంతలం' బ్యూటిఫుల్ ఫ్యామిలీ డ్రామా

ప్యాషనేట్ ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'శాకుంతలం'.. పౌరాణిక ప్రేమకథా చిత్రంగా ప్రేక్షకుల ముందకు రాబోతోంది. ఇందులోఎపిక్ లవ్‌స్టోరీ ఉంది. సమంత, దేవ్ మోహన్ జంటగా నటించారు. ఈ విజువల్ వండర్ ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 14న రిలీజ్ కానుంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా శాకుంతలం నుంచి రూపొందిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజు సమర్పణలో గుణ టీంవర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్‌ఇండియా మూవీని నిర్మిస్తున్నారు.3డి టెక్నాలజీతో విజువల్ వండర్‌గా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల వద్దకు రాబోతోంది.. తాజాగా త్రీడీ ట్రైలర్‌ను విడుదల చేశారు. చిత్ర నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని 3డి టెక్నాలజీలోకి మార్చాలనే ఆలోచన దిల్‌రాజుగారిదే




అన్నారు.. అందుకు ఆయనకు స్పెషల్ థాంక్స్ అన్నారు.. మన మైథాలజీని ఇలా త్రీడీలో సినిమా చేయటం ఇదే తొలిసారి అన్నారు. మన సంస్కృతిని సెలబ్రేట్ చేసుకుంటున్నామని అన్నారు. 3డిలో ఈచిత్రా న్ని చూసి అందరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ ప్రవీణ్ పూడి, రైటర్ సాయిమాధవ్ బుర్రా, నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు గుణశేఖర్, తదితరులు మాట్లాడారు.

# వచ్చే 15 నుంచి ధాన్యం సేకరణ

ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను లభించే వరకు గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే వీలు కల్పిస్తోంది.ఉద్యాన పంటలతో అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ అంశాలను సిఎం జగన్ సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు. వ్యవసాయరంగానికి తమ ప్రభుత్వం చేయూతగా నిలుస్తున్న విషయం తెలిపారు.ఇప్పటికే వ్యవసాయరంగానికి రూ.11,589 కోట్లు 2023-24 ఆర్థిక బడ్జెట్‌లో కేటాయించారు. వ్యవసాయానికి ప్రత్యేకించిన బడ్జెట్‌లో రూ.41,436 కోట్ల కేటాయించారు.రైతులకు కావాల్సిన అన్ని సేవలను గ్రామ స్థాయిలోనే అందిస్తున్నామన్నారు.8,837 రైతుభరోసా భవనాలు,వివిధ స్థాయిలో ఉన్నాయన్నారు.ఆర్బీకెలను మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.155లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగిందన్నారు. ఆర్‌బికెలు 10,778 కేంద్రాలకుగాను 172 అర్బన్,363 గ్రామీణ సొంత భవనాలు మొత్తం 535 సొంత భవనాలు ఉన్నాయన్నారు.మిగిలిన 10,243 కేంద్రాలు శాశ్వత భవనాలు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరయ్యాయన్నారు,2022-23 సంవత్సరానికి మన దేశం తరపున ఎఫ్‌ఏ ఛాంపియన్ అవార్డుకు రైతు భరోసా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయన్న విషయాన్ని మనం కీలకంగా గుర్తించాన్నారు.మనం వ్యవసాయంలో తీసుకుని వస్తున్న సంస్కరణలకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండటమే కాకుండా ఒక రోల్‌మోడల్‌గా తీసుకుంటున్నారు.ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు బృందం ఇటీవల వ్యవసాయంలో మనం చేపట్టిన మార్పులు ఇతరంశాలపై ప్రశంసలు తెలిపిందన్నారు.అందుకే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రగతిలో రైతు భరోసా కేంద్రాలు నూతన చరిత్రను సృష్టిస్తున్నాయన్నారు..ఆర్‌బికె ఛానల్,రైతు భరోసా మాస పత్రిక పనిచేస్తున్నాయన్నారు.రైతు భరోసా కేంద్రాలకు రూ.41,55 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి ఎన్నడు లేనంతగా రికార్డు స్థాయిలో 175 లక్షళ మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ఇక 2021-22 సంవత్సరంలో గులాబ్ తుఫాను,నవంబర్ 2021 అధిక వర్షాలు వచ్చినా కుడా ఆహార ధాన్యాల ఉత్పత్తి 155 లక్షల మెట్రిక్ టన్నులు నమోదైందన్నారు.2022-23 ఆర్థిక సంవత్సరానికి 169 లక్షల మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యాలు దిగుబడులు వస్తాయనిఅంచనా వేసామన్నారు. చిరుధాన్యాలు సమగ్ర సాగు విధానం తీసుకుని వచ్చామన్నారు.చిరు ధాన్యాల సాగు హెక్టారుకు రూ.6వేల ప్రోత్సాహకం అందిస్తామన్నారు.రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతి పథంలో ఉందన్నారు.ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు, ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 1.61 లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చుతామన్నారు.మార్కెటింగ్ శాఖ అబివృద్ధికి రూ.513,74కోట్లు కేటాయిస్తామన్నారు.సహకారశాఖకు సంబంధించి రూ.233,71 కోట్లు, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అభివృద్ధికి రూ.100కోట్లు,ఆహార పరిశ్రమలు ప్రోత్సహాకాలకు రూ.146.41 కోట్లు.ఫుడ్ ప్రాసెసింగ్ కోసం రూ.286,41 కోట్లు కేటాయించామన్నారు.ఆచార్య ఎన్జీరంగా వర్శిటీకి రూ.472.57 కోట్లు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి రూ.102.04 కోట్లు, ఆంధ్రప్రదేశ్ మత్స్యవర్శిటీ రూ.27,45కోట్లు,వెంకటేశ్వర పశువైద్య వర్శిటీకి రూ.138.50కోట్లు, వైఎస్సార్ పశునష్టం పరిహారం కోసం రూ.150 కోట్లు,పశువుల వ్యాధి నిరోధక టీకాలకు రూ.42.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.గత రెండేళ్లుగా వ్యవసాయ, అనుబంధరంగాల్లో జాతీయాభివృద్ధి రేటుకన్నా మన రాష్ట్ర వృద్ధి రేటు అధికమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.2021-22లో జాతీయ స్థాయిలో 10శాతం వృద్ధి ఉందన్నారు, రాష్ట్రం 13.07 శాతం వృద్ధి సాధించిందన్నారు.అదే విధంగా 2022-23లో జాతీయ స్థాయిలో 11.2శాతం వృద్ధి నమోదు,రాష్ట్ర వృద్ధి రేటు 13,18 శాతం నమోదైందన్నారు.ప్రస్తుత ధరల ఆధారంగా ఈ వృద్ధి రేటును లెకి్కంచినట్లు తెలిపారు.సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన ఈ 44నెలల కాలంలో రైతు పక్షపాతిగా చిరునవ్వుతో వ్యవసాయ,ఇతర అనుబంధ రంగాల కోసం 1,54లక్షల కోట్లు ఖర్చుచేసిన విషయాన్ని ప్రకటిస్తామన్నారు.రైతు భరోసా-పీఎం కిసాన్ కోసం 27062.09 కోట్లు,సున్నా వడ్డీ పంట రుణాల కోసం రూ.1442.66 కోట్లు,ఉచిత పంటల భీమా కోసం రూ.6684.84 కోట్లు పంట నష్టపరిహారంగా రూ.1911.81 కోట్ల విలువగల యంత్ర పరికరాలతో వైఎస్సాఆర్ యంత్ర సేవా పథకంలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటుకు రూ.240,67 కోట్లు రాయితీ, ఉచిత వ్యవసాయ విద్యుత్తు రాయితీ,పగటి పూట 9గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపునకు,గత ప్రభుత్వ విద్యుత్తు బకాయిలతో సహా రూ.53,645 కోట్లు ఇప్పటి వరకు చెల్లించిందన్నారు వ్యవసాయానికి సంబంధించి అధికారులకు జారీ చేసిన ఆదేశాల్లో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏప్రిల్‌లో 4225 సిహెచ్‌సీలకుయంత్ర పరికరాలు, జూలైలో టార్పాలిన్లు,జూలై నుంచి డిసెంబరు వరకు మూడు విడుతలుగా స్ప్రేయర్లు పంపిణీ చేసా_్తమన్నారు..రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృకృథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సిఎం వైఎస్ జగన్ అన్నారు. వ్యవసాయశాఖా మంత్రి గోవర్ధన్‌రెడ్డి,అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి,వ్యవసాయశాఖ సలహాదారుడు శివప్రసాద్‌రెడ్డి,ఏపీ అగ్రోస్ చైర్మన్ బి.నవీన్ నిశ్చల్, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ దివ్వేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమీషనర్ పి,హరికిరణ్, ఉద్యానవన శాఖ కమీషనపర్ ఎస్ఎస్ శ్రీధర్, మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే,ఏపీఎస్ఎస్‌డీసీఎస్ వీసీ అండ్ ఎండీ డాక్టర్ గెడ్డెం శేఖర్‌బాబు,ఏపీ అగ్రోస్ వీసీ అండ్ ఎం.డీ డాక్టర్ ఎస్,కృష్ణమూర్తి పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎపిలో మళ్లీ అధికారంలోకి వస్తాం

• విభజనకంటె సైకో సిఎం జగన్ వల్లే ఎక్కువ నష్టం • తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం తెస్తాం • హైదరాబాద్‌లో జరిగిన పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ సభలో చంద్రబాబు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి27:** సంక్షేమానికి నాంది పలికింది తెలుగుదేశం అని, అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. బుధవారం సాయంత్రం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ సభ జరిగింది. వేదికపై ఉన్న ఎన్టీఆరన విగ్రహానికి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాను విష్కరించారు. వేదికపై కేక్ కట్ చేశారు. అనంతరం భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. రాజకీయ చరిత్రను తిరగరాసిన రోజు మార్చి 29 అని వెల్లడించారు. తనకు ఎంతో గుర్తింపునిచ్చిన తెలుగుజాతి కోసం ఎన్టీఆర్ పార్టీ పెట్టారని వివరించారు. టిడిపికి ఎప్పుడూ స్పష్టమైన విజన్ ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలో అన్ని చోట్లా తెలుగువారు ఉన్నారని, తెలుగవారంతా వసుదైక కుటుంబంగా ఉండటం మన అదృష్టమని పేర్కొన్నారు. తెలుగుజాతి మొత్తం గ్లోబల్ సిటిజెన్స్‌గా మారారని, నాడు హైదరాబాద్‌ను మానవ వనరుల అభివృద్ధి కేంద్రంగా అభివృద్ధి చెశామని వెల్లడించారు. తన తర్వాత వచ్చిన సిఎం కేసిఆర్ సహా అందరూ హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడ్డారని,వారికి అభినందలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా రాష్ట్రాభివృద్ధి కొనసాగించారని,వైఎసన హైదరాబాద్ మెట్రోను పక్కన పెడితే రోశయ్య గాడిలో పెట్టారని వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు తానే కట్టానని తన మనస్సాక్షికి తెలుసునని స్పష్టం చేశారు. పేరు,ఓటు కోసం కాదు తెలుగుజాతి కోసం నేను పనిచేశానని ఉద్ఘాటించారు. ఏపీ రాజధాని కోసం 33వేల ఎకరాలు రైతులు ఇచ్చారని,హైదరాబాద్ దీటుగా అమరావతి నిర్మాణం చేపట్టామని తెలిపారు. కృష్ణా-గోదావరి అనుసంధానం చేపట్టామని చంద్రబాబు వివరించారు. ఏపీలో విధ్వంసం చేయడానికి జగన్ పుట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రే రాజధానిని సర్వనాశనం చేయడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర విభజన కంటే సైకో సిఎం జగన్ వల్లే ఏపికి ఎక్కువ నష్టం జరుగుతోందని విచారం వ్యక్తం చేశారు. ఆయన్ను సైకో అనలా? దద్దమ్మ అనాలా? చేతకాని వ్యక్తి అనాలా? రాష్ట్రాన్ని నాశనం చేయడానికి పుట్టాడు అనాలో అర్థం కావడం లేదు, పులివెందులలో తుపాకీ సంస్కృతిపై జగన్ సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఏపీలో గంజాయి,గొడ్డలి కల్చర్‌కు జగనే కారణమని తెలిపారు. ఏపీలో జగన్ మూడు ముక్కలాట ఆడుతున్నారని,జగన్ పాలనతో అభివృద్ధి 30 ఏళ్ల వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ సర్కార్‌పై తిరుగుబాటు ప్రారంభమైందని,ఏపీ పునర్ నిర్మాణం కోసం టిడిపి అధికారంలోకి రాబోతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్స్‌లో తిరుగుబాటుకు మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం, ఏపీలో అధికారంలోకి వస్తాం, రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తెస్తామన్నారు. తెలుగుజాతిని గ్లోబల్ లీడర్స్‌గా తయారు చేయాలన్న సంకల్పం తీసుకుంటున్నానని, 2047 నాటికి ప్రపంచంలోనే పవర్‌ఫుల్ కమ్యూనిటీగా తెలుగువారు ఉండాలని,అందుకోసం కృషి చేస్తానని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించాలని, పేదలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. 12శాతం జనాభా రోజుకు రూ.150 అర్జిస్తుండటం బాధగా ఉందని, ఒక శాతం జనాభా 62శాతం సంపదను అనుభవించే పరిస్థితి వచ్చిందని,అందరూ కలిసి నిరుపేదలకు అండగా ఉండాలని తెలిపారు. మీరు బాగుండటమే కాదు, మీతో సమానంగా కొంతమందిని పైకి తీసుకువచ్చే బాధ్యత మీది... మిమ్మల్ని గౌరవించే బాధ్యత మాది అని పేర్కొన్నారు. కుటుంబాలను దత్తత తీసుకోవాలని,అన్ని కులాలు,మతాలు,ప్రాంతాలు,వృత్తులకు న్యాయం చేయాలని, పేదవాడిని కోటీశ్వరుడిని చేసే బాధ్యత సమాజానిది,అందుకోసం ప్రణాళిక తయారు చేస్తా, ఇదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని వివరించారు. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, 93లో ఇంటర్నెట్ విప్లవం వచ్చిందని తెలిపారు. ఈ రెండింటిని అందిపుచ్చుకుంటే ప్రపంచంలో తెలుగుజాతికి తిరుగుండదని ఆ రోజు నుంచే భావించామని, అందుకే విజన్ 2020 రూపొందించామన్నారు. అప్పుడు 25-35 ఇంజనీరింగ్ కాలేజీలు ఉంటే వాటి సంఖ్యను 300 చేశామని, నన్ను ఆ రోజు ఎవరూ అర్థం చేసుకోలేదని, ఇంజనీరింగ్ కాలేజీలు ఎందుకు అని అడిగారని పేర్కొన్నారు. కానీ ఇవాళ ఆ కాలేజీల వల్ల ఎందరి జీవితాలు మారాయో, ఎందరు కోటీశ్వరులు అయ్యారో అందరికీ తెలుసునన్నారు. పాతికేళ్ల కిందటి హైదరాబాద్ ఎలా ఉంది, ఇప్పుడు హైదరాబాద్ ఎలా ఉంది? హైటెక్ సిటీ తీసుకువచ్చారు.డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాను.ఆర్టీసీలో కండక్టర్లుగా ఆడబిడ్డలు పనిచేస్తున్నారు. అదీ తెలుగుదేశం గొప్పదనం అని చెప్పారు. ఈ సందర్భంగా సంస్కరణలకు ఆద్యుడు పీవీ నరసింహారావుకు ఘన నివాళి అర్పిస్తున్నానని, దేశాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించారు. నాడు ఆయన తీసుకువచ్చిన సంస్కరణలను నేను ధైర్యంగా అనుసరించి రెండో తర సంస్కరణలు రూపొందించాను, వాటికి టెక్నాలజీ జోడించానని తెలిపారు. విజన్ 2020ని రూపొందించింది అప్పుడే,చాలా మంది దాన్ని 420 విజన్ అన్నారు, ఇప్పుడా 420లు అడ్రస్ లేకుండా పోయారు. నాడు సెల్‌ఫోన్ తిండి పెడుతుందా అన్నారు. ఇవాళ అందరి వద్ద సెల్‌ఫోన్లు ఉన్నాయి. భర్త లేకుండా భార్య ఉంటుంది. భార్య లేకుండా భర్త ఉంటారు. కానీ సెల్‌ఫోన్ లేకుండా ఎవరూ ఉండరు,నేను సెల్‌ఫోన్ తీసుకువచ్చినట్లు చెప్పుకుంటున్నానని చాలా మంది ఎగతాళి చేస్తున్నారు. సెల్‌ఫోన్ తీసుకువచ్చింది నేను కాదు. నేను ఇచ్చిన రిపోర్ట్ వల్లే భారత్‌లో సెల్‌ఫోన్లు వచ్చాయి. ఇదే కాదు అనేక సంస్కరణలకు టిడిపి పాటుపడింది అని చంద్రబాబు వివరించారు,. దేశ విదేశాల్లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు జరపాలని నిర్ణయించామని తెలిపారు. ఇవాళ మొదటి సమావేశం నిర్వహించామని, మళ్లీ రాజమండ్రిలో మహానాడు నిర్వహిస్తామన్నారు. ఈ మధ్యలో 98 ఎన్టీఆర్ శతజయంతి సభలు జరుపుతామని తెలిపారు. హైదరాబాద్‌లో మొదటి మీటింగ్ అయితే, రాజమండ్రిలో 100వ మీటింగ్ జరుగుతుందని వివరించారు. తెలుగు జాతి గర్వపడే విధంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు తెలంగాణలో అన్ని ప్రాంతాల్లో అన్ని గ్రామాల్లో చేస్తామని, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని గ్రామాల్లో, అన్ని ప్రాంతాల్లో చేస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కూడా చేస్తామని,ఆస్ట్రేలియాలో చేస్తామని, అమెరికాలో కూడా చేస్తామని తెలిపారు.

ఎన్టీఆర్ వంటి మహానీయుడ్ని అందరూ గౌరవించుకోవాలని చెప్పారు. అలాంటి మహానీయుడ్ని గౌరవిస్తూ ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రూ.100 ప్రత్యేక నాణెం తీసుకువచ్చిందని, అందుకు ప్రధాని మోడీకి మరోక్కసారి సభా ముఖంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

# అధికారంలోకి వస్తే అన్నివిధాల ఆదుకుంటాం

## - ఆత్మీయ సమావేశంలో నారాలోకేష్

**పెనుకొండ మార్చి 29 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ వ్యాపారస్తులకు ఎప్పుడు అండగా ఉంటుందని అధికారంలోకి వస్తే మీకు అన్ని విధాలుగా ఆదుకుంటామని నారాలోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని ఎన్ గ్రాండ్ కన్వెన్షన్‌లో వ్యాపారస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న నారాలోకేష్

వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను నారాలోకేష్‌తో చర్చించారు. జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. పన్నుల భారంతో వ్యాపారాలు చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. చెత్త పన్ను, బోర్డు పన్ను పెరిగిన కరెంట్ చార్జీలు బాత్‌రూపంపై పన్ను ఇలా అనేక భారాలతో వ్యాపారాలు నిర్వహించలేని దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులకు జే ట్యాక్స్‌లు కట్టలేక వ్యాపారాలు మూసుకున్నామని వారు వాపోయారు. వైసీపీ ప్రభుత్వం ప్రాపర్టీ ట్యాక్స్ విపరీతంగా పెంచడంతో అద్దెలు పెరిగి వ్యాపారాల్లో ఏమి మిగలడం లేదని విమర్శించారు. కరోనా సమయంలో చిరు వ్యాపారులను ఆదుకుంటామని జగన్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఈ రోజు వరకు రీస్టార్ట్ ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. చిన్న పరిశ్రమలు నిర్వహించే వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందించడం లేదని వారు ఆరోపించారు. వ్యాపారాలు నిర్వహించడానికి ప్రభుత్వ రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఇసుక లేక నిర్మాణ రంగం రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అయ్యిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పెట్రోల్ బంకుల యజమానులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గతంలో నెలకి రూ. 5 లక్షలు లీటర్ల డీజల్ అమ్మేవాళ్ళమని ఇప్పుడు పక్క రాష్ట్రాల కంటే ఏపిలో డీజల్ 12 రూపాయిలు పెట్రోల్ రూ. 120 రూపాయిలు ఎక్కువ ఉందన్నారు. దీంతో మా పెట్రోల్ బంకులు మూసుకుని రోడ్డు పడ్డామని లోకేష్ వద్ద గోడును వెల్లగక్కారు. లోకేష్ మాటాడుతూ జగన ఏపి బ్రాండ్ ఇమేజ్‌ని డ్యామేజ్ చేశారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి రాష్ట్ర ఇమేజ్‌ను దెబ్బతియ్యలేదన్నారు. జగన్ పాలనలో వ్యాపారస్తులను వేధించారు. చెత్త పన్ను బోర్డు పన్ను బాత్ రూం పన్ను, ఏఎల్ డి ఏసిడి పేరుతో విద్యుత్ ఛార్జీల బాదుడు ఇలా వ్యాపారస్తుల పై పన్న విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ అడ్డగోలుగా పెంచి వ్యాపారస్తులపై పెను భారం మోపారన్నారు. జే ట్యాక్స్ కట్టలేక వ్యాపారులు మూసుకున్న వారు ఎంతో మంది ఉన్నారన్నారు. కరోనా తరువాత ఇస్తామన్న రీస్టార్ట్ ప్యాకేజ్ వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదని ఆయన విమర్శించారు. జగన్ పాలనలో పెట్రోల్, డిజిల్ ధరల్లో ఏపి దేశంలో నెంబర్: 1 గా నిలిచిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్ డీజల్ పై పన్నులు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. ఆక్వా రంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసాడన్నారు. జగనల్ ఆక్వా రంగానికి ఇచ్చే సబ్సిడీలు అన్ని రద్దు చేశాడని అన్నారు. ఒక్క కియా వలన ఉమ్మడిఅనంతపురం జిల్లాలో తలసరి ఆదాయం 30 వేలు పెరిగిందన్నారు. వైపీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అనుబంద సంస్థలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని ఆయన ధ్వజమెత్తారు. అనుబంధ సంస్థలు కూడా వచ్చి ఉంటే ఇంకో లక్ష ప్రత్యక్ష పరోక్ష ఉద్యోగాలు జిల్లాలో వచ్చేవని వివరించారు. జగన్ పాలనలో జే ట్యాక్స్ కట్టని వాళ్లపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తుందని వ్యాపారస్తుల ఇళ్లలో గంజాయి పెట్టి అరెస్ట్ చేయించి ఇబ్బందులకు గురి చేస్తున్న వైపీపీ ప్రభుత్వం అన్నారు. జగన్ పాలనలో ఇసుక, సిమెంట్ ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. దీంతో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతింది. ఒక్క అక్రమ ఇసుక రవాణా ద్వారానే జగన్‌కి రోజుకు 3 కోట్లు అక్రమ సంపాదన వస్తోందని లోకేష్ ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇసుకు తక్కువ ధరకు అందిస్తామని వ్యాపారస్తులకు ఆయన హామి ఇచ్చారు.

# ప్రతిభకు ఆర్థిక ప్రోత్సాహం - విద్యార్థులకు నగదు

## బహుమతి అందజేసిన విసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి29, ప్రభాతవార్త:** ప్రతిభను ప్రోత్సహించేవారు చాలా అరుదు. అటువంటి వారిలో ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ ముందువరుసలో ఉంటారు. ప్రతిభ ఎక్కడున్నా దానిని ప్రోత్సహించేందుకు శక్తివంచనలేకుండా తనవంతు బాధ్యతగా తనదైనశైలిలో ఆయన సహకారం అందిస్తారు. ఆచార్య కె.మధుబాబు కన్వీనర్‌గా ఈనెల 15వ తేదీనుంచి 17వ తేదీ వరకు జరిగిన అకడమిక్ ఎగ్జిబిషన్‌లో ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆలోచనలతో వినూత్న ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. వారు చేసిన ప్రాజెక్టులకు పలు ప్రశంసలు అందాయి. వాటికి కార్యరూపం జతచేస్తే కొత్త ఆవిష్కరణలకు దారితీస్తాయని భావించి వర్సిటీ వారిని ఆర్థిక సహకారంతో అభినందించింది. ఒక్కొక్క ప్రాజెక్టుకు రూ.20 వేలు నగదు బహుమతిని అభినందన కార్యక్రమంలో విద్యార్థులకు వీసి అందజేశారు. ఇటువంటి ప్రాజెక్టులు భవిష్యత్‌లో మరిన్ని ఆవిష్కరణలు చేసి వర్సిటీ ఖ్యాతితో పాటు మీ ఎదుగుదలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య కరుణ మాట్లాడుతూ విద్యార్థుల శ్రమ అభినందనీయమన్నారు. ఆచార్య మధుబాబు మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలకు వర్సిటీ వేధికగా నిలవాలని అన్నారు. అకడమిక్ ఎగ్జిబిషన్ విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. నగదు బహుమతి అందుకున్న ప్రాజెక్టుల్లో 1. ప్రాజెక్ట్ అంతరిక్ష పేరుతో పి.సుజిత్, పి.పృద్విరాజ్, పి.షారోన్, కె.నవభారవి, కె.హరిప్రసాద్‌లు కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. 2. హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ ప్రాజెక్ట్‌ను జెస్విద్ క్రియో టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ క్లీన్ ఎనర్జీ - క్లీస్ డిజైన్ పేరుతో జి.సంతోష్‌కుమార్, పి.ఉదయ్‌కిరణ్‌లు రూపొందించారు. 3. గ్రెయిన్ కలెక్టింగ్ మెషీన్ పేరుతో రూపొందించిన బ్యాగ్ ఈజీ కలెక్షన్‌ను టి. సాయికుమార్,



పి.షణ్ముఖ్, జి.మణికంఠ, జి.మధు, కె.నాగేంద్రలు తయారుచేశారు. 4. యాంటీ స్లీప్ అలారం ప్రాజెక్ట్‌ను డ్రైవర్స్ అలారంను జె.వసంతకుమార్, సిహెచ్.మాధురి, టి.దినేష్, జి.వి.మహేశ్వరరెడ్డిలు రూపకల్పన చేశారు. 5. త్రి-డి హాబ్స్ , ఏఎన్‌యులో సంయుక్తంగా డ్రోన్ టెక్నాలజీ ఇంకుబేషన్ సెంటర్ లిథోపేన్ త్రీడి ప్రింటింగ్ అండ్ డ్రోన్ టెక్ పేరుతో ప్రాజెక్ట్‌ను రూపొందించారు. ఇందులో వి.జి.ఎస్ మణికంఠ, ఆర్.రూపేష్ రెడ్డి. కె.ప్రిషి, వి.హరికృష్ణలు భాగస్వాములుగా ఉన్నారు. 6. సోలార్ ట్రాకింగ్ ప్యానల్‌ను ఆర్.గౌతమ్,పి.వైభవ్, ఎం.గంగా శివగణేష్, షేక్ నాగూర్‌బిబి, ఆర్.వెంకట్ రెడ్డి, పి.ఎ.ఎన్.ఎస్.రాకేష్‌లు రూపొందించారు. వీరిని అబినందించిన వీసి నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# బిసిల ఓట్లతో గెలిచి కులగణన ఎందుకు చేయరు?

● కులగణన చేయకుంటే బిజెపికి ఇవే చివరి ఎన్నికలు ● ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'బిసి జనగణన దీక్ష' ●మద్దతు తెలిపిన కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్

**హైదరాబాద్, మార్చి 29,ప్రభాతవార్త:** ఇటుదేశవ్యాప్తంగా అటుఅన్ని రాష్ట్రాల్లో మేము ప్రధానిగా బిసి వర్గానికి చెందిన వ్యక్తినే నియమించామని , బిసిలంతా తమ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని గ్లోబల్ ప్రచారం చేస్తున్న బిజెపి, ఆపార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా బిసి లకు చేసిన ఒక్కమంచి పని చేయకుండా బిసివ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని బిసిల కులగణన చేయకుంటే బిజెపికి ఇవే చివరి ఎన్నికలు అవుతాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. ఈమేరకు బుధవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జాతీయ జనగణనలో బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో " బిసి జనగణ దీక్ష " ను నిర్వహించారు. దీనికి టిడిపి పార్లమెంట్ సభ్యులు కనకమెడల రవీంద్రకుమార్, టిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ తదితరులు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రాతినిథ్యం ఉన్న రాజకీయ పార్టీల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్, వైఎస్ఆర్‌సిపి టిడిపి తోసహా 25పార్టీలు కులగణనకు మద్దతు తెలిపాయని ఒక్కబిజెపి మాత్రమే బిసికులగణనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుం దన్నారు. బిఆర్ఎస్ ఎంపి బిబిపాటిల్ మాట్లా డుతూ బిసి కులాలను దేశ వ్యాప్తంగా చేపట్టాలని మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తమ ప్రభుత్వం తీర్మానం చేసిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా బిసిలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్ల కాలంలో బిసిలకు ఏం చేయకుండా పోదున్న లేస్తే తాను బిసినని ప్రధాన నరేంద్రమోదీ ఎలా చెప్పుకుంటున్నారని ప్రశ్నించారు. టిడిపి ఎంపి కనకమెడల మాట్లాడుతూ బిసికులగణనపై కేంద్ర ప్రభుత్వానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు లేఖవ్రాశారని పార్లమెంట్ లోపల,బయట టిడిపి పోరాడుతుందన్నారు. బిసిల సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తాము గట్టిగా నమ్ముతున్నామని ఆయన అన్నారు. ఈదీక్షలో బిసి నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్, కుమ్మర క్రాంతి కుమార్, తాంటికొండ విక్రంగౌడ్,కనకాల శ్యాం కురుమ, మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.




బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ ధర్నాలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎంపి బిబిపాటిల్

# జనగణన మరచిన బిజెపి

## జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మెండు జ్యోతి

**విజయవాడ, మార్చి 29, ప్రభాతవార్త :** జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మెండు జ్యోతి ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్‌క్లబ్‌లో బిసి సంక్షేమ సంఘ సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి హాజరైన పలువురు బిసి సంక్షేమ సంఘలో చేరారు. ఆ క్రమంలో రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గానరేష్ యాదవ్‌కు కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే జనగణన చేస్తామన్న బిజెపి హామీని విస్మరించిందన్నారు. మోడీని ఎదిరించిన 7రాష్ట్రాలు జనగణన చేస్తున్నారని చెప్పారు. బిసిల కులగణనకు వైకాపా ప్రభుత్వం మద్దతిస్తుందన్నారు. ఏప్రిల్ 3,4 తేదీల్లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మెండు జ్యోతి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులుగా పోతిన వరప్రకాష్, మహిళా అధ్యక్షురాలిగా కామరూపి నాగశ్రీ, విజయవాడ మహిళా అధ్యక్షురాలిగా ఎస్‌కె నాగూర్‌బి'లను నియమించారు. సంఘం ద్వారా గుర్తింపు పొంది కొంతమంది తల్లిపాలు తాగి రొమ్ము మీద గుద్దే విధంగా వ్యవహరిస్తున్నారని, బిసి సమస్యలపై అనేక పోరాటాలు చేసిన తమ జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.

బోను దుర్గానరేష్ అధ్యక్షతన రాజమండ్రిలో 5000 మందితో సభ నిర్వహించామని, అలాంటి సభను నిర్వహిస్తే తాను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజీనామా చేస్తానని సవాల్ చేశారు.

# హోల్వీలో వ్యక్తిపై హత్యాయత్నం

## - రక్తపు మడుగులో హుసేన్‌బాషా

## - ఆస్పత్రికి తరలిస్తుండగా హుసేన్‌బాషా మృతి

**కౌతాళం, మార్చి29, ప్రభాతవార్త ;** మండలంలోని హోల్వి గ్రామంలో వైఎస్సార్సీపీ కార్యకర్త హుసేన్‌బాషా(45)పై హత్యాయత్నం జరిగింది. వాకింగ్ చేస్తూ తిరిగి వస్తుండగా వల్లూరు గ్రామ క్రాస్ దగ్గర ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వేటకొడవళ్లతో దాడి చేశారు. ఈ ప్రమాదంలో హుసేన్‌బాషా తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు, బంధువుల ఆయనను 108 అంబులెన్స్‌లో ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## వ్యాఖ్యాతగా స్టీవ్‌స్మిత్ ఎంట్రీ

**ముంబయి:** ఐపిఎల్ 2023లో సీజన్ కామెంట్రీ బాక్స్‌లో ఈసారి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ కనిపించనున్నాడు. సుదీర్ఘకాలం ఐపిఎల్‌లో ఆడిన స్టీవ్‌స్మిత్ రాజస్థాన్ రాయల్స్, రైజింగ్ పూణె సూపర్‌జెయింట్స్ జట్లకి కెప్టెన్‌గా కొనసాగాడు.
2016, 2017ల్లో చెన్నై సూపర్‌కింగ్స్ నిషేధానికి గురికాగా రెండేళ్లు పూణె జట్టుకి ధోనీ ఆడాడు. ఈ క్రమంలో ఒక ఏడాది స్టీవ్‌స్మిత్ కెప్టెన్సీలోనే ధోనీ మ్యాచ్‌లు ఆడాడు. 16 ఏళ్ల ఐపిఎల్‌చరిత్రలో ధోనీకి కెప్టెన్సీ వహించిన తొలిప్లేయర్‌గా స్మిత్‌నిలిచాడు.



తర్వాత గత ఏడాది రవీంద్రజడేజా ఈ ఘనత సాధించాడు. ఐపిఎల్‌లో కనీస వేలానికి రెండుకోట్ల ధరతో స్మిత్ వచ్చాడు. కానీ ఈ మాజీ కెప్టెన్‌ని ఎవ్వరూ కొనుగోలుచేయలేదుర. భారత్‌పై ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలునమోదుచేసిన బ్యాటర్‌గా ఉన్న స్టీవ్‌స్మిత్ రెండుసార్లు ఆసీస్ టీమ్‌ని వరల్డ్‌ఛాంపియన్‌గా నిలిపాడు.
ఆతని కెప్టెన్సీలో 2017లో రైజింగ్‌పూణె సూపర్‌జెయింట్స్ టీమ్‌ఫైనల్‌కి చేరింది కానీ వేలంలో ఈరికార్డులు ఏ జట్టు యాజమాన్యం పట్టించుకోలేదు. ఇక బ్యాటర్‌గా తానునిరూపించుకున్న స్టీవ్‌స్మిత్ ఇపుడు వ్యాఖ్యాతగా ఐపిఎల్‌లో దర్శనమిస్తున్నాడు. తన వ్యాఖ్యానంతో ఏమేరకు ఫ్యాన్స్‌ను ఆకట్టుకోగలడో వేచి చూడాలి.




## ముంబయి తుదిజట్టులోకి అర్జున్ టెండూల్కర్

**ముంబయి:** ముంబయి ఇండియన్స్ టీమ్‌లో ప్రస్తుతం దూరం అయిన బుమ్రా స్థానంలో టీమ్‌మేనేజ్‌మెంట్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఇంగ్లండ్ ఫాస్ట్‌బౌలర్ జోఫ్రా ఆర్చర్‌ను జట్టులోకి ఎంట్రీ ఇవ్వడం ఇపుడు ముంబయికి గొప్ప ఊరటగా నిలిచింది. బుమ్రా తరహాలో జోఫ్రా ఆర్చర్‌కూడా డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్‌చేస్తాడు. కానీ ఆతడికి జోడీగా ముంబయి టీమ్‌లో బౌలింగ్ ఎవరుచేస్తారన్న అంశంపై ఇపుడు అర్జున్‌టెండూల్కర్‌పేరు వినిపించింది. గడచిన కొన్ని సీజన్లుగా ముంబయి ఇండియన్స్ జట్టుతోనే ఉన్నాడు. కానీ ఒక్కమ్యాచ్‌లోకూడా ముంబయి ఇండియన్స్ ఆడించలేదు. ఒకవేళ్ల అర్జున్ మ్యాచ్‌లో ఆడి ఫెయిలయితే బంధుప్రీతి వ్యాఖ్యలు ఎదుర్కొనాల్సి ఉంటుందని ఆభయం ఫ్రాంచైజీని వెంటాడింది. కానీ ఇపుడు పరిస్థితి భిన్నంగా ఉంది. ముంబయి జట్టు రంజీల్లో అర్జున్‌కి అదే భయంతో అవకాశం ఇవ్వలేదు. దీనితో ముంబయిని వీడి గోవా టీమ్‌కి మారిన టెండూల్కర్ ఆల్‌రౌండర్‌గా చెలరేగిపోయాడు. ఎటమచేతివాటం పేసర్ అయిన అర్జున్ గంటకు 130నుంచి 140 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులు వేయడమేకాకుండా వికెట్లుతీసాడు. మిడిలార్డర్‌లో హిట్టింగ్‌తో గోవాజట్టుకు విజయాలు తెచ్చాడు. దాంతో ముంబయి ఇండియన్స్ టీమ్ ఇపుడు పునరాలోచనలోపడింది. ఈక్రమంలోనే ఈ ఐపిఎల్‌లో అర్జున్‌ను ఆడించాలని నిర్ణయించింది. అర్జున్ నెట్స్‌లో మంచి బౌలర్‌గా ఉన్నాడని, ఈ ఏడాది ఆతడిని ముంబయి తుదిజట్టులో ఆడిచే దిశగా ఆలోచిస్తున్నట్లు కోచ్ మార్క్ బౌచర్ వెల్లడించాడు. పవర్‌ప్లేలో కొత్త బంతితో కలిసి బౌలింగ్‌చేస్తే లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ ముంబయికి కలిసి వస్తుందని తెలుస్తోంది. అలాగే మంచి బ్యాటర్‌గా కూడా టీమ్‌కు అర్జున్ ఉపకరిస్తాడని అంచనా.

## సీనియర్లతో డాడీస్‌టీమ్ టైటిల్‌కు కసరత్తు!



**చెన్నై:** పదమూడు సీజన్లలో నాలుగుసార్లు విజేతగాను, ఐదుసార్లు రన్నరప్‌గాను, ఓసారి సెమీస్ మరోసారి ప్లేఆఫ్స్‌తో ఐపిఎల్‌లో సీఎస్కే ట్రాక్‌రికార్డు పటిష్టంగా ఉంది. మిగిలిన ఫ్రాంచైజీలమాదిరిగా ప్రపంచస్థాయి సూపర్‌స్టార్లు లేకపోయినా స్కిల్డ్ క్రికెటర్లు రాకపోయినా యంగ్‌గన్స్ అండలేకపోయినా ఇద్దరుముగ్గురుప్లేయర్ల అనుభవంతోనే టైటిల్స్‌ను సిఎస్కే కొల్లగొడుతోంది. దీనికితోడు కెప్టెన్ మహీంద్రసింగ్ ధోనీ మాయాజాలం చెన్నైకి అనింటికంటే పెద్ద ప్లస్‌పాయింట్ ఆ మహిమతోనే ఇపుడు మరో టైటిల్‌కోసం డాడీస్ ఆర్మీ సిద్ధం అవుతోంది. గడచిన రెండుసీజన్లలో విఫలం అయిన సిఎస్కే ఈసారైనా మంచి ప్రదర్శనతో టైటిల్ సాధిస్తుందా అన్న అంచనాలు కూడా నెట్టింట జోరందుకున్నాయి. ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ రావడం, రవీంద్ర జడేజా మెయిన్ ఆలీ వంటి వారు కీలకం కావడం, డేవాన్‌కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, అంబటిరాయుడు, ఎంఎస్‌ధోనీ, జడేజాలతో సాలిడ్ బ్యాటింగ్ లైనప్ ఉంది. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడేందుకు అజింకా రహానే కూడా అందుబాటులోకి వచ్చాడు. ఇక ముఖేష్‌చౌదరి గాయంతోజట్టుకు దూరం అయ్యాడు. ఆతనితోపాటు దీపక్‌చాహర్‌కూడా గాయంతో ఇబ్బందిపడ్డాడు. కెరీర్‌చివరిదశలో ఉన్న ధోనీ ఫామ్‌పైనా విశ్లేషనలు ఊపందుకున్నాయి. అంబటిరాయుడు రాణింపుపైనా చర్చలున్నాయి. వీటన్నింటి నేపథ్యంలో చెన్నై సూపర్‌కింగ్స్ తుదిజట్టులో ఎంఎస్ ధోనీ, డెవాన్‌కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, అంబటి రాయుడు, సుబ్రాన్షు సేనాపతి, మొయిన్ ఆలీ, శివమ్‌దూబే, రాజవర్థన్ హంగార్గేకర్, డ్వేన్‌ప్రిటోరియస్, మిచెల్‌శాంట్నర్, రవీంద్ర జడేజా, తుషార్‌దేశ్‌పాండే, ముఖేష్‌ఛౌదరి, మతీషా పతీరణ, సిమర్జీత్‌సింగ్, దీపక్ చాహర్, ప్రశాంత్ సోలంకి, మహీశ్ తీక్షణ, అజింక్యారహానె, బెన్‌స్టోక్స్, షేక్‌రషీద్; నిశాంత్ సింధు, కైల్‌జెమీసన్, అయజ్‌మండల్, భగత్‌వర్మలను తీసుకున్న జట్టులోఇపుడు ముఖేష్, దీపక్‌లు జట్టుకు దూరం అవుతారని అంచనా.



## ఐసిసి టి20 ర్యాంకుల్లో రషీద్ నంబర్‌వన్!

**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘన్ బౌలర్ రషీద్‌ఖాన్ సత్తా చాటాడు. పాకిస్థాన్‌తో టి20 సిరీస్‌లో అదరగొట్టిన ఈ లెగ్ స్పిన్నర్ మరోసారి అగ్రస్థానానికి చేరాడు. శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగను వెనక్కినెట్టి మొదటిర్యాంకుసాధించాడు. టి20 ఫార్మాట్‌లో 2018లో తొలిసారి అగ్రపీఠంఎక్కిన రషీద్‌ఖాన్ మరోసారి వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. షార్జా వేదికగా పాక్‌తోజరిగిన టి20 సిరీస్‌లో రషీద్‌ఖాన్ పొదుపుగా బౌలింగ్‌చేసాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగాతొలతి టి20లో ఒక వికెట్‌తీసిన ఆఫ్ఘన్‌సారథి రెండోమ్యాచ్‌లోకూడా ఒక వికెట్‌తీసాడు. చివరి మూడో టి20లోను మరో వికెట్‌తీసి ఆకర్షించాడు. ఈక్రమంలో 710 రేటింగ్‌తో హసరంగను అధిగమించి నంబర్‌వన్‌స్థానంలోకి వచ్చాడు. పాక్‌తో సిరీస్‌లో ఐదు వికెట్లతో చెలరేగిన ఆతడు టాప్5లో ప్రవేశించాడు. దీనితో ఐపిఎల్ 2023కి ముందు మంచి బూస్టప్ లభించిందంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈసీజన్‌లో ఫారూకీ ఎస్సార్‌హెచ్‌కు ఆడుతున్నాడు. మిస్టరీ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్‌ఎనిమిదోర్యాంకుకు వచ్చాడు. పాక్ టి20 సిరీస్‌ను 2:1తో ఆఫ్ఘన్ బృందం రషీద్ టీమ్ గెలిచి రికార్డునమోదుచేసింది. ఇక టి20 ఐసిసి ర్యాంకింగ్స్ బౌలింగ్‌లో ఆఫ్ఘన్ రషీద్‌ఖాన్ 170 పాయింట్లు, శ్రీలంక వనిందు హసరంగ 695 పాయింట్లు, ఫజల్‌హక్ ఫారూకీ ఆఫ్ఘన్ జట్టునుంచి 692 పాయింట్లతోను, ఆస్ట్రేలియాకు చెందిన జోష్ హేజిల్‌వుడ్ 690 పాయింట్లు, ఇంగ్లండ్‌జట్టులోని ఆదిల్‌రషీద్ 684 పాయింట్లతో మొదటి ఐదుస్థానాల్లో నిలిచారు.

## ఐపిఎల్ ఆరంభ వేడుకల్లో తమన్నా తళుకులు

**అహ్మదాబాద్:** స్వదేశంలోనే అన్ని స్టేడియంలలో అట్టహాసరంగా ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023ప్రారంభ వేడుకలు కూడా రెట్టింపుస్థాయం




లో ఘనంగా నిర్వహించాలని బిసిసిఐ నిర్వహించింది. పదిజట్లు రెండున్నరనెలలపాటు టైటిల్‌కోసం పోటీపడతాయి. మెగా టోర్నీ ప్రారంభ వేడుకలు కూడా అట్టహాసంగా ఉంటాయి. ఈక్రమంలో టాలివుడ్‌నటి తమన్నా భాటియా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మార్చి 31 సాయంత్రం ఆరుగంటలకు ప్రారంభం అయ్యే ఐపిఎల్ వేడుకల్లో తమన్నా ప్రదర్శన ఇస్తుంది. ఈమేరకు ఐపిఎల్ నిర్వాహకులు ట్విట్టర్ వేదికగా స్పష్టంచేసారు. మరికొందరు టాలివుడ్, బాలివుడ్‌నటులు కూడావస్తారని అంచనా. మోతేరాస్టేడియంలో రామ్‌చరణ్, జూ. ఎన్టీఆర్‌లు నాటునాటు పాటకు డ్యాన్స్‌చేస్తారన్న ప్రచారం కూడా జరుగుతోంది. అయితే అధికారికంగా మాత్రం సమాచారం వెల్లడికాలేదు.

## పంత్‌స్థానంలో కీపర్‌గా అభిషేక్‌పోరెల్!




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ముంగిట రిషబ్‌పంత్ స్థానంలోయంగ్ వికెట్‌కీపర్‌ను ఢిల్లీకేపిటల్స్ రాబడుతోంది. గత ఏడాదిచివరిలో పంత్‌కి ప్రమాదం కావడంతోప్రస్తుతం సర్జరీచేయించుకుని చికిత్సల్లో ఉన్న పంత్ స్థానంలో అభిషేక్‌పోరెల్‌ను తీసుకున్నారు. బెంగాల్‌కి చెందిన యంగ్ వికెట్‌కీపర్ అభిషేక్‌పోరెల్‌ని ఢిల్లీ కేపిటల్స్ తీసుకోవాలని నిర్ణయించింది. దేశవాళీ క్రికెట్‌లో పోరెల్ కొంతకాలంగా వికెట్‌కీపర్‌కమ్ బ్యాటర్‌గా చెలరేగుతున్నాడు. ఇటీవల ముగిసిన రంజీట్రోఫీలో బెంగాల్ తరపున ఆడిన అభిషేక్ హర్యానాపై 49పరుగులు, మధ్యప్రదేశ్‌పై 51పరుగులు ఫైనల్‌లో సౌరాష్ట్రపై50 పరుగులుచేసాడు. వికెట్‌కాపాడుకుంటూ భాగస్వామ్యాలు తీసుకురావడంతో సిద్ధహస్తుడైన అభిషేక్ ఇప్పటివరకూ 16 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి 695 పరుగులచేసాడు. వీటిలో ఆరు అర్థశతకాలున్నాయి. వికెట్‌కీపర్‌గా కూడా అభిషేక్ వికెట్ల వెనక చాలా ఉత్సాహంగా ఉంటాడు. 58 క్యాచ్‌లుపట్టిన ఈ యంగ్ కీపర్ ఎనిమిది స్టంపింగ్స్‌కూడా వేసాడు. దాంతో తొలుత స్పెషలిస్టు బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్‌ని తీసుకోవాలనిభావించిన ఢిల్లీ కేపిటల్స్ ఈ అభిషేక్‌పై కన్నేసింది. తన మొదటి మ్యాచ్‌ని లక్నోసూపర్‌జెయింట్స్‌తో ఏప్రిల్ ఒకటవ తేదీ ఆడుతుంది. రిషబ్‌పంత్‌స్థానంలో ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ కెప్టెన్‌గా ఢిల్లీ జట్టును నడిపిస్తున్నాడు.

# వాణిజ్యం

## ముక్కలవుతున్న అలీబాబా సామ్రాజ్యం

**చైనా, మార్చి 29:** చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ చాలా పెద్దది. జాక్‌మా సృష్టించిన ఈ వ్యాపార సామ్రాజ్యం విలువ దాదాపు 220 బిలియన్ డాలర్లు, చైనా ప్రభుత్వంపై కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాత ఈ సంస్థకు బ్యాడ్‌టైం మొదలైంది. కంపెనీకి సంబంధించిన యాంట్ కార్పొరేషన్ ఐపిఒను కూడా అర్థాంతంగా నిలిచిపోయింది. అలా జాక్‌మా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రపంచ మార్కెట్‌లో అలీబాబాకు చెందిన ఇ-కామర్స్ సంస్థ అతిపెద్ద మార్కెట్ కలిగి ఉంది. దీనిఇక 200 దేశాల నుంచి కోటి మంది యాక్టివ్ కస్టమర్లు కూడా ఉన్నారు. అలీబాబా మొత్తం వ్యాపారాల్లో ఈ రంగం విలువ దాదాపు 102 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చి 31, 2022తో ముగిసిన సంవత్సరంలో అలీబాబా డాట్‌కామ్ ద్వారా 190కిపైగా దేశాల నుంచి 4 కోట్లకుపైగా కొనుగోలుదారులు వ్యాపార అవకాశాలను లేదా లావాదేవీలను పూర్తి చేశారని కంపెనీ తెలిపింది. ఇదే క్రమంలో కంపెనీ కామర్స్, క్లౌడ్ కైనియావో లాజిస్టిక్స్,




కన్స్యూమర్ సర్వీసెస్, డిజిటల్ మీడియా, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో వ్యాపారాలను కలిగి ఉంది. అయితే ఇప్పటి వరకు ఇవన్నీ ఒకటే గొడుగు కింద కలిసి ఉన్నాయి. ఈ క్రమంలో అలీబాబా సంస్థ తన మొత్తం వ్యాపారాలను 6 విభాగాలుగా విభజించి ముక్కలుగా చేయాలని నిర్ణయించింది. వీటిని ఎంటిటీలుగా మార్చడం ద్వారా వాల్యూ అన్ లాకింగ్ జరుగుతుందని కంపెనీ భావిస్తోంది. చైనా ఆన్‌లైన్ కామర్స్ లీడర్ తన 220 బిలియన్ డాలర్ల వ్యాపార సామ్రాజ్యాన్ని ఆరు యూనిట్లుగా విభజించే ప్రణాళికలను ప్రకటించి మార్కెట్లను ఆశ్చర్యపరిచింది. కొత్తగా ఏర్పడనున్న కంపెనీలు ఐపిఒలుగా మార్కెట్లోకి వచ్చి తమ అవసరాలకు నిధులను సమీకరించుకోనున్నాయని గ్రూప్ వెల్లడించింది. ఈప్రకటనతో ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. దీంతో అలీబాబా షేర్లు హాంగ్‌కాంగ్‌లో ఏకంగా 16 శాతానికిపైగా పెరిగాయి. ఈ నిర్ణయం తో కంపెనీ మార్కెట్ విలువ దాదాపు30 బిలియన్ డాలర్ల మేర పెరిగింది.

## పెరగనున్న ఔషధ ధరలు

**న్యూఢిల్లీ, మార్చి 29:** సామాన్యులకు బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగి సామాన్యులకు చుక్కలు కనిపిస్తుంటే, అనారోగ్యంతో మెడికల్ షాపుకు వెళ్లి ట్యాబ్‌లెట్ తెచ్చుకోవాలంటే భయపడే పరిస్థితి దాపురించింది. ఎందుకంటే మెడిసిన్ ధరలు కూడా పెరగనున్నాయని, ఏకంగా 800ల రకాల మెడిసన్స్‌పై 12.12 శాతం ధరలు పెరగనున్నట్లు ఎన్‌పిపిఎ తెలిపింది. ఈ పెరిగిన ధరలు ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి రానున్నాయి.
దీంతో నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో మందుల ధరలు కూడా పెరుగుతాయి అన్న వార్త సామాన్యుడి కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ఏప్రిల్ 1 నుంచి ఫీవర్, బిపి, డయాబెటీస్, గుండె జబ్బులు, చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్లు, అనీమియా తదితర చికిత్సలకు వినియోగించే మందులతో పాటు పెయిన్



కిల్లర్, యాంటీ ఇన్ఫెక్టివ్స్, యాంటీ బయాటిక్స్‌తో పాటు కార్డియాక్ మందుల ధరలు కూడా పెరగనున్నాయి. అయితే మందుల ధరలు పెరగడం ఇది వరుసగా రెండోసారి అంటున్నారు. కరోనా సమయంలో 10 శాతం మందుల ధరలు పెరగ్గా, ప్రస్తుతం మందుల్లో వినియోగించే ముడి పదార్థాలు, ఎపిఐ ధరలు పెరగడం, ప్యాకింగ్, రవాణా ధరల పెరుగుదలతో ఔషధాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

## రూ.2వేలకు పైబడిన యుపిఐ లావాదేవీలపై ఇక ఛార్జీలు షురూ

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశంలో ప్రజలు ఇప్పటి వరకు యుపిఐ సేవలను ఉచితంగా వినియోగించుకున్నారు. యుపిఐ చెల్లింపులపై అదనపు ఛార్జీలు ఉంటాయంటూ గతంలో కూడా పలుమార్లు తెలియవచ్చింది. అయితే అవన్నీ అవాస్తవమని, తమకు అలాంటి ఉద్దేశం లేదంటూ కేంద్రం క్లారిటీ ఇచ్చింది. అయితే ఇప్పుడు మాత్రం నిజంగానే ఛార్జీల మోత మొదలుకానుంది. ఈ ఛార్జీలు ఎవరి నుంచి వసూలు చేస్తారు? ఎంత వసూలు చేస్తారు? ఇప్పుడు తెలుసుకుందాం. ఏప్రిల్ 1 యుపిఐ వ్యాపార లావాదేవీలపై ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల (పిపిఐ) రుసుము వర్తించబడుతుందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)తెలిపింది. రూ.2వేల కంటే ఎక్కువ మర్చంట్ లావాదేవీలపై కొత్తగా ఛార్జీల భారం ఉండనుంది. అయితే రూ.2వేల




కంటే పెద్ద మొత్తం లావాదేవీల విలువలో 1.1 శాతాన్ని రుసుముగా వసూలు చేయనున్నట్లు ఇటీవలి సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ఇంటర్‌చేంజ్ ధర ఏప్రిల్ 1, 2023న ప్రవేశపెట్టబడుతున్నప్పటికీ, దీనిని మళ్లీ సెప్టెంబరు 30, 2023 నాటికి సమీక్షించనున్నారు. ఇంటర్‌చేంజ్ ఫీజులను ప్రవేశపెట్టడం దేశంలోని డిజిటల్ చెల్లింపులను అందిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సర్వీస్ ప్రొవైడర్‌లకు ఆదాయాన్ని పెంచ లక్ష్యంతో తీసుకురాబడిందని తెలుస్తోంది. ఇంటర్‌చేంజ్ రుసుము కార్డ్ చెల్లింపులతో అనుబంధించబడుతుంది. లావాదేవీలను ఆమోదించడం, ప్రాసెస్ చేయడం, ఆథరైజ్ చేయడం వంటి ఖర్చులను కవర్ చేయడానికి విధించబడుతోంది. దేశంలోని ప్రముఖ డిజిటల్ అగ్రిగేటర్లైన భారత్‌పే, గూగుల్ పే, రాజర్‌పే, పేటీఎం, పేయు, ఫైన్ ల్యాబ్స్ వంటి సంస్థలు యుపిఐ ద్వారా క్రెడిట్ కార్డు చెల్లింపుల లావాదేవీలను అందించేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో జతకట్టాయి. రూపే క్రెడిట్ కార్డులను యుపిఐకి లింక్ చేయడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల చర్యలు చేపట్టింది.

## రూ.1,338 కోట్లు గూగుల్ చెల్లించాల్సిందే: ఎన్సీఎల్‌ఎటి

**వాషింగ్టన్, మార్చి 29:** మార్కెట్లో గూగుల్ ఆండ్రాయిడ్ ఆధిపత్యం విషయంలో కాంపిటీషన్ కమిషన్ రూ.1,338 కోట్ల జరిమానా విధించింది. అయితే దీనిని నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ పాక్షికంగా సమర్థించింది. దీంతో గూగుల్‌కు మళ్లీ ఎదురుదెబ్బ తగిలింది. ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులను 11 అప్లికేషన్‌ల మొత్తం గూగుల్ సూట్‌ను ముందే ఇన్‌స్టాల్ చేయమని గూగుల్ కోరడం అన్యాయమైన షరతుని ఎన్‌సిఎల్‌ఎటి పేర్కొంది. ఆండ్రాయిడ్ ఫోర్క్‌లను అభివృద్ధి చేయడం, పంపిణీ చేయడం నుంచి ఒఇఎంలను నిషేధించే యాంటీ ఫ్రాగ్మెంటేషన్ అగ్రిమెంట్ షరతులను గూగుల్ విధించడాన్ని తప్పుపట్టింది. ఇది స్వంత ఆండ్రాయిడ్ సంస్కరణను అభివృద్ధి చేయడానికి ఒఇఎంల ప్రోత్సాహాన్ని తగ్గించిందని ఎన్‌సిఎల్‌ఎటి పేర్కొంది. సిసిఐ ద్వారా గూగుల్‌కి జారీ చేయబడిన నాలుగు కీలక ఆదేశాలను ఎన్సీఎల్‌ఎటి పక్కన పెట్టింది. వినియోగదారులు వెబ్‌సైట్ నుంచి లేదా తెలియని మూలం నుంచి నేరుగా అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేసినప్పుడు వారికి హెచ్చరికలు పంపడంలో గూగుల్ న్యాంగా ఉంది. గూగుల్ తన ఎపిఐని థర్డ్ పార్టీలతో పంచుకోవాల్సిన అవసరం లేదు. మాల్‌వేర్‌ను నివారిం చడానికి గూగుల్ తన ప్లే స్టోర్‌లలో థర్డ్‌పార్టీ అప్లికేషన్ స్టోర్‌లను అనుమతించకపోవడం సరైనదే. ఆండ్రాయిడ్ ఫోన్‌లలో గూగుల్ సూట్




యాప్‌ల అన్‌ఇన్‌స్టాలేషన్‌ను గూగుల్ పరిమితం చేయగలదని గూగుల్‌కి అనుకూలంగా డైరెక్షన్స్ వచ్చాయి. ఈ క్రమం లో పెనాల్టీ మొత్తాన్ని చెల్లించేందుకు ట్రిబ్యునల్ గూగుల్ సంస్థకు 30 రోజుల పాటు గడువును అందించింది. అయితే ఈ తీర్పును వ్యతిరేకిస్తూ ఇప్పుడు అమెరికా టెక్ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని తెలుస్తోంది. మార్చి 31లోగా కేసును పరిష్కరించాలని సుప్రీం కోర్టు ఆదేశించిన తర్వాత ఫిబ్రవరి 15న ధర్మాసనం విచారణను ప్రారంభించింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు చివరి అరగంట వరకు పరిమిత శ్రేణిలోనే కదలాడాయి. ఆఖర్లో వచ్చిన కొనుగోళ్ల మద్దతతో భారీగా లాభపడి ఇంట్రాడే గరిష్టాల వద్ద ట్రేడింగ్‌ను ముగించాయి. సెన్సెక్స్ 346.37 పాయింట్లు పుంజుకొని 57,960.09 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 129 పాయింట్లు లాభపడి 17,080.70 వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ 2.72శాతం, హిందుస్థాన్ యూనిలీవర్ 1.98శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 1.93శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.93శాతం, టాటా మోటార్స్ 1.85శాతం చొప్పున లాభపడ్డాయి. భారతీఎయిర్‌టెల్ 0.63శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.56శాతం, ఏసియన్ పెయింట్స్ 0.53శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 0.49శాతం చొప్పున నష్టాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్ షేరు గత రెండు రోజుల్లో 3శాతం నష్టపోయి దాదాపు ఆరు నెలల కనిష్టానికి చేరువైంది. రిలయన్స్ జియోకు పోటీగా ఇటీవల ఎయిర్‌టెల్ తక్కువ ధరకే అపరిమిత 5జి డేటా ప్లాన్లను తీసుకొచ్చిన విషయం విదితమే. దీంతో కంపెనీ లాభదాయకతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేశారు. చివరికి 0.46 శాతం నష్టంతో 745 రూపాయల వద్ద ముగిసింది. ఎస్‌ఎంఎల్ ఇసుజు లిమిటెడ్ తమ వాహన ధరల్ని ఏప్రిల్ ఒకటి నుంచి పెంచనున్నట్లు ప్రకటించింది. దీంతో కంపెనీ షేరు బుధవారం 2.38 శాతం పెరిగి 705.50 రూపాయల వద్ద నిలిచింది.

## జీ-సోనీ డీల్‌కి లైన్ క్లియర్..

**ముంబై, మార్చి 29:** ఇండస్ ఇండ్ బ్యాంకుతో ఉన్న సమస్యను జీ ఎంటర్‌టైన్‌మెంట్ పరిష్కరించుకున్నట్లు నేషనల్ లా ట్రిబ్యునల్‌కు వెల్లడించింది. ఇప్పటికే ఒప్పందం ప్రకారం కొంత మొత్తాన్ని చెల్లించినట్లు తెలుస్తోంది. రెండవ విడతను జూన్ 30 నాటికి తిరిగి చెల్లింపు చేయనున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు అధికారికంగా వెల్లడించాయి. దీంతో కొంతకాలంగా కొనసాగుతున్న సమస్యను పరిష్కరించుకునేందుకు ఇద్దరూ ముందుకొచ్చాయి. దీంతో ఇండస్ ఇండ్ ఇప్పుడు సోనీతో జీ విలీన పథకంపై తన అభ్యంతరాలను ఉపసంహరించుకుంటుంది. దీంతో ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు. ఇకపై జీ స్టాక్ మార్కెట్లో దూకుడుగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఎస్సెల్ గ్రూప్‌కు చెందిన సిటి నెట్‌వర్క్స్‌కు ఇండస్ ఇండ్ బ్యాంకు ఇచ్చిన రూ.150 కోట్ల రుణానికి జీ సంస్థ గ్యారెంటర్‌గా ఉంది. అయితే డెట్ సర్వీస్ రిజర్వ్ అకౌంట్ గ్యారంటీ అగ్రిమెంట్‌ను గౌరవించడంలో విఫలమైంది. సిటి నెట్‌వర్క్స్ తీసుకున్న టర్మ్ లోన్ చెల్లింపులు చేయకపోవడంతో ఆ బాధ్యత జీ సంస్థపై పడింది. ఈ క్రమంలో జీకి వ్యతిరేకంగా దివాలా చర్యలు తీసుకోవాలంటూ ఎన్‌సిఎల్‌టిఐ ముంబైలో ఫిబ్రవరి 22న వ్యాజ్యం దాఖలు చేసింది. దీనికి ముందు జనవరిలో యాక్సిస్ బ్యాంకు అనుబంధ సంస్థ యాక్సిస్ ఫైనాన్స్ సుభాష్ చంద్ర, పునీత్ గోయెంకా జీ ఎంటర్‌టైన్‌మెంట్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించింది. జీ, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా మధ్య విలీనాన్ని వ్యతిరేకించింది. దీంతో జీ షేర్లు మార్కెట్లో 4శాతం మేర లాభపడి రూ.216.50 వద్ద ట్రేడవుతున్నాయి.




## అదానీ కంపెనీలకు ఫిట్చ్ రేటింగ్స్ వార్నింగ్..

**ముంబై, మార్చి 29:** ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిట్చ్ తాజాగా అదానీ గ్రూప్‌కు చెందిన రెండు కంపెనీలపై ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పోర్ట్స్ కంపెనీలు అంటువ్యాధి ప్రమాదాలకు అత్యధికంగా గురవుతాయని హెచ్చరించింది. అయితే వాటిని సరిగ్గా పరిష్కరించకపోతే ఆర్థిక సౌలభ్యం ప్రభావితం కావచ్చని నివేదికలో హెచ్చరించింది. ఫిచ్ దిగువ గవర్నెన్స్ అంచనా ప్రకారం కంపెనీల రేటింగ్‌లను 'బిబిబి' వద్ద పరిమితం చేస్తున్నట్లు నివేదికలో వెల్లడించింది. గవర్నెన్స్ బలహీనత స్పాన్సర్ స్థాయిలో ఉందని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. ఇది గ్రూప్ స్థిరమైన నగదు ఉత్పాదకత అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పోర్ట్స్ కంపెనీలను ఆర్థిక అంటువ్యాధి ప్రమాదాలకు గురిచేస్తుందని పేర్కొంది. 2022 డిసెంబర్ చివరి నాటికి అదానీ గ్రూప్ రేటింగ్ పొందిన భారతీయ సంస్థల వద్ద ఉన్న చాలా సీనియర్ రుణాలు అఫ్‌షోర్‌వి అని చాలా వరకు సురక్షితమైనవని ఫిచ్ రేటింగ్స్ పేర్కొంది. పరిమితం చేయబడిన గ్రూపులకు అంటువ్యాధి ప్రమాదం తక్కువగా ఉందని ఫిట్చ్ అభిప్రాయపడింది. నియంత్రిత గ్రూప్ కంపెనీల క్రెడిట్ ప్రొఫైల్‌కు నిర్వహించబడిన నగదు ఫ్లో, అదనపు అప్పుపై పరిమితులు వంటి నిర్మాణాత్మక మెరుగుదలలు మద్దతునిస్తాయని ఫిట్చ్ నివేదించింది. అందువల్ల ఇతర అంశాలను పరిశీలించినట్లయితే ఈ దశలో నిరోధిత సమూహాల రేటింగ్‌లు 'బిబిబి' వద్ద రిస్ట్రిక్ట్ చేయబడవని తెలిపింది. సదరు గ్రూప్ కంపెనీల క్రెడిట్ నాణ్యత మెరుగుపడుతుందని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. ఈ నివేదిక వెలువడిన తర్వాత అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీ షేర్ ధర ఎన్‌ఎస్ఇలో స్వల్పంగా నష్టపోయి రూ.1,008.20 వద్ద ఉంది. ఇదే క్రమంలో అదానీ పోర్ట్స్ షేర్ ధర దాదాపు 5శాతానికిపైగా పుంజుకొని రూ.623.05 వద్ద ట్రేడవుతోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.